జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 02 సెప్టెంబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 179 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: తృతీయ - 08:53:17 వరకు నక్షత్రంరేవతి - 27:24:42 వరకు కరణంవిష్టి - 08:53:17 వరకు, బవ - 20:21:24 వరకు పక్షంకృష్ణ యోగంగణ్డ - 25:50:48 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ప్రభుత్వానికి ఊరట

**యధావిధిగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్**

**సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధించిన హైకోర్టు**

హైదరాబాద్,సెప్టెంబర్1(ప్రజాజ్యోతి): కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది. పథకాల అమలుపై సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను సీజే ధర్మాసనం రద్దు చేసింది. పథకాలపై స్టే విధించడాన్ని సవాల్‌చేస్తూ

మిగతా 2లో..

## హైడ్రా రంగనాథ్‌కు హైకోర్టులో ఊరట

**సింగిల్ జడ్జ్ ఉత్తర్వులను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు**

హైదరాబాద్,సెప్టెంబర్1(ప్రజాజ్యోతి): హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హై కోర్టులో ఊరట లభించింది. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసులో ఆయనపై సింగిల్ బెంచ్ ఇచ్చిన ఆర్డర్‌ను డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది. తదుపరి విచారణ నవంబర్ 3వ తేదీకి న్యాయస్థానం వాయిదా వేసింది. అప్పటి వరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ని మార్చాలనే సింగిల్ బెంచ్ ఆర్డర్‌ను తాత్కాలికంగా డివిజన్ బెంచ్

మిగతా 2లో..



# స్వదేశీ నినాదంతో ముందుకు సాగండి

## బంగారాన్ని అనవసరంగా కొనకండి

- డెస్టినేషన్ పేరుతో విదేశాల్లో పెళ్లిళ్లకు దూరం కండి
- దేశప్రజల సమిష్టి కృషితోనే జిడిపి వృద్ధిరేటు
- దేశ జీడీపీ 7.8 శాతం మేర వృద్ధి సాధించడం గర్వకారణం
- ఇన్‌స్టా వేదికగా ప్రధాని మోడీ దేశ ప్రజలకు అభినందనలు

న్యూఢిల్లీ,సెప్టెంబర్1(ప్రజాజ్యోతి): భారత్ సాధించిన వృద్ధి రేటు దేశ సమష్టి శక్తికి నిదర్శనమని భారత ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. నిరాశావాదులు మాత్రం తమ అసత్యాలను వ్యాప్తి చేస్తూనే ఉన్నారని విమర్శించారు. యుద్ధాలు, సరఫరా వ్యవస్థల్లో అడ్డంకుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నప్పటికీ భారత్ మెరుగైన వృద్ధి రేటు సాధించిందని చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారత దేశ జీడీపీ ఏకంగా 7.8 శాతం మేర వృద్ధి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు అభినందనలు చెప్పారు. 7.8 శాతం వృద్ధి రేటు నమోదవడంతో దేశవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోందని అన్నారు. దేశ

మిగతా 2లో..

# వేటు పడేనా?

- ఢిల్లీకి చేరిన కొండా పంచాయితీ
- కెసి వేణుగోపాల్‌తో సిఎం రేవంత్ భేటీ
- గంటకుపైగా రేవంత్‌రెడ్డి సమావేశం
- కొండా సురేఖ అంశంపై చర్చ!
- వెయ్యి రోజుల పాలనపైనా చర్చ
- తప్పించే అవకాశాలే ఎక్కువ..!?


అధిష్టానం నిర్ణయంపై తీవ్ర ఉత్కంట

రాజ్‌నాథ్‌సింగ్‌తోనూ భేటీ చాన్స్!

మనోహర్‌లాల్ ఖట్టర్‌తోనూ భేటీ!

హైకమాండ్ నుంచి సురేఖకు పిలుపు..!

కేసీ వేణుగోపాల్‌తో సురేఖ భేటీ చాన్స్!



### రాజకీయ ప్రకంపనలు రేపుతున్న పరిణామాలు

న్యూఢిల్లీ,సెప్టెంబర్1(ప్రజాజ్యోతి): ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం ముగిసింది. కేసీ వేణుగోపాల్‌తో గంటకుపైగా రేవంత్‌రెడ్డి సమావేశం జరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై చర్చించినట్లు సమాచారం. అలాగే రాష్ట్రంలో ఇటీవల జరిగిన పరిణామాలపై ఇరువురి మధ్య కీలక చర్చ జరుగినట్లు తెలుస్తోంది. తాజా రాజకీయ పరిణామాలపై కేసీ వేణుగోపాల్‌తో సీఎం చర్చించినట్లు సమాచారం. కొండా సురేఖ, చిన్నారెడ్డి అంశంపై, మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీపై చర్చిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ పర్యటన రాష్ట్ర కాంగ్రెస్ వర్గాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ రేపుతోంది. గత కొన్ని రోజులుగా హాట్ టాపిక్‌గా మారిన మంత్రి కొండా సురేఖ వ్యవహారం ఒక కొలిక్కి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. సీఎం రేవంత్ మంగళవారం మధ్యాహ్నం ఢిల్లీకి చేరుకుని పలువురు కేంద్ర మంత్రులతో రాష్ట్రానికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులపై చర్చలు జరపనున్నారు. మంత్రి కొండా సురేఖ సైతం ఆగమేఘాల మీద ఢిల్లీకి వెళ్లడంతో ఆసక్తికర పరిణామాలు

మిగతా 2లో..

## గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా హైదరాబాద్

**అంతర్జాతీయ వర్సిటీల రాకతో ప్రపంచస్థాయి విద్య**

**ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ రెడ్డి పోస్ట్**

హైదరాబాద్,సెప్టెంబర్1(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వం లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి విద్య అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి పోస్టు పెట్టారు. హార్వర్డ్ యూనివర్సిటీ కూడా తెలంగాణలో కోర్సులు, ప్రోగ్రామ్‌లకు

మిగతా 2లో..

## మరోసారి తెరపైకి సింధు జలాల వివాదం

**రాజకీయాలకు నీటి ప్రయోజనాలు వాడరాదు**

**షాంఘై సహకార సంస్థ సదస్సులో పాక్ ప్రధాని**

న్యూఢిల్లీ,సెప్టెంబర్1(ప్రజాజ్యోతి): భారత్-పాకిస్థాన్ మధ్య సింధు జలాల వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. సింధు జలాల ఒప్పందంపై హేగ్‌లోని కోర్టు ఆఫ్ ఆర్బిట్రేషన్ ఇచ్చిన తీర్పును భారత్

మిగతా 2లో..

## క్రిటికల్ మినరల్స్ రంగంలో కీలక అడుగు

**మోనాష్-ఐఐటీ హైదరాబాద్-సింగరేణిల ఉమ్మడి పరిశోధనలు**

హైదరాబాద్,సెప్టెంబర్1(ప్రజాజ్యోతి): తెలంగాణలో క్రిటికల్ మినరల్స్ పరిశోధనలో కీలక అడుగులు పడుతున్నాయి. ఆస్ట్రేలియాకు చెందిన

మిగతా 2లో..



## రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం ఉందా?

- ప్రజా సమస్యలపై పోరాడుతుంటే అరెస్టులా!?
- బీజేపీ నాయకులపై దాడులు హేయమైన చర్య
- పరామర్శించడానికి వెళుతుంటే అక్రమ అరెస్టులు
- బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు ఆగ్రహం
- టీబీజేపీ చీఫ్ రాంచందర్ రావు హౌస్ అరెస్ట్
- తార్నాకలోని ఆయన నివాసం వద్ద అదుపులోకి
- పోలీసులను అడ్డం పెట్టుకుని విధ్వంసకర రాజకీయాలు
- దాడులు చేసేవారిని కాపాడటమేనా ఇందిరమ్మ రాజ్యం?
- టీబీజేపీ నేతల అరెస్ట్‌పై బండి సంజయ్ ఆగ్రహం
- రాంచందర్ రావు అరెస్ట్‌పై సంజయ్ మండిపాటు

హైదరాబాద్,సెప్టెంబర్1(ప్రజాజ్యోతి): నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై నిన్న జరిగిన దాడితో తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీల మధ్య రాజకీయ ఉద్రిక్తతలు పరాకాష్ఠకు చేరాయి. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు ఈరోజు నల్గొండ బయల్దేరిన తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు తార్నాకలోని ఆయన నివాసం వద్ద అడ్డుకుని హౌస్ అరెస్ట్ చేశారు. పోలీసుల ఆంక్షలను ధిక్కరించి ముందుకు వెళ్లేందుకు యత్నించిన ఆయనను అదుపులోకి తీసుకుని పోలీస్ వాహనంలోకి తరలించారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ప్రభుత్వం, పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

మిగతా 12లో..



**విద్యార్థులపై ఎఫ్ఐఆర్‌లు**

# ఉపసంహరణ

- సీజేపీ నిరసనలపై కేంద్రం కీలక ప్రకటన
- నిరసనల కేసులపై సానుకూల స్పందన
- కఠిన చర్యలు ఉండవని కేంద్రం వెల్లడి
- కేసులను వెనక్కి తీసుకుంటామన్న నడ్డా

న్యూఢిల్లీ,సెప్టెంబర్1(ప్రజాజ్యోతి): విద్యార్థుల నిరసనలకు సంబంధించి నమోదైన కేసుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఇటీవల దిల్లీలో కాక్రోజ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో జరిగిన నిరసనల్లో పాల్గొన్న వారిపై నమోదైన అన్ని ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించుకుంటామని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా తెలిపారు. ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోబోమని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు విద్యార్థి నిరసనలకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లపై కీలక నిర్ణయం తీసుకున్న కొద్దిసేపటికే నడ్డా ఈ ప్రకటన చేశారు. సీజేపీ సెప్టెంబర్ 5న తలపెట్టిన నిరసనను విరమించుకోవడాన్ని కేంద్ర మంత్రి నడ్డా స్వాగతించారు. ఈ నేపథ్యంలో బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలతో కేంద్రం సంప్రదింపులు జరిపిందని నడ్డా వెల్లడించారు. ఆయా రాష్ట్రాల పరిధిలో సీజేపీ నిరసనల్లో పాల్గొన్న వారిపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించుకుంటామని రాష్ట్రాలు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం యువత సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ ఏడాది నీట్ పరీక్షలో అవకతవకలు, పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా, జూన్ 20న జంతర్ మంతర్ వద్ద సీజేపీ ఆందోళన చేపట్టింది.

మిగతా 2లో..

## తుమ్మడిహట్టి ఎత్తు పెంపుపై తెలంగాణ ప్రతిపాదనలు

**పరిశీలించి తదుపరి చెబుతామన్న మహారాష్ట్ర**

**కేంద్ర జలసంఘం ఆధ్వర్యంలో ఇరు రాష్ట్రాల అధికారుల చర్చలు**



న్యూఢిల్లీ,సెప్టెంబర్1(ప్రజాజ్యోతి): తుమ్మిడిహట్టి బ్యారేజీపై ఢిల్లీలో కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఆధ్వర్యంలో తెలంగాణ, మహారాష్ట్ర ఉన్నతాధికారుల మధ్య సమావేశం ముగిసింది. సీడబ్ల్యూసీ ఛైర్మన్ అనుపమ్ ప్రసాద్ అధ్యక్షతన సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. ఈ సమావేశంలో ప్రాణహిత నదిపై తెలంగాణ ప్రతిపాదించిన తుమ్మిడిహట్టి బ్యారేజీ నిర్మాణానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా బ్యారేజీ ఎత్తు, సాంకేతిక అంశాలు, అంతర్రాష్ట్ర సమస్యలపై ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు సమీక్షించారు. తుమ్మిడిహట్టి బ్యారేజీ ఎత్తును గతంలో మహారాష్ట్ర అంగీకరించిన 148 మీటర్లకు బదులుగా 152 మీటర్లకు పెంచేలా

మిగతా 12లో..

## అదనపు సంచాలకులుగా డిఎస్ జగన్

**అభినందనలు తెలిపిన మంత్రి పొంగులేటి**

హైదరాబాద్,సెప్టెంబర్1(ప్రజాజ్యోతి): సమాచార, పౌర సంబంధాల శాఖలో డి.ఎస్. జగన్ అదనపు సంచాలకుడిగా పదోన్నతి పొందారు. పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన సచివాలయంలో సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

మిగతా 2లో..

## కొత్తగూడెం విమానాశ్రయ ప్రతిపాదనపై సానుకూలత

**7న కేంద్ర సాంకేతిక బృందం పర్యటన**

**నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ స్థలాల పరిశీలన**

**సాంకేతిక నివేదిక అనంతరం తదుపరి చర్యలు**

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రామ్మోహన్ నాయుడి హామీ**



న్యూఢిల్లీ,సెప్టెంబర్1(ప్రజాజ్యోతి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు ప్రతిపాదనకు సంబంధించి నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ స్థలాలను పరిశీలించేందుకు కేంద్ర సాంకేతిక బృందం సెప్టెంబర్ 7న తెలంగాణలో పర్యటించనుంది. న్యూఢిల్లీలో మంగళవారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడితో సమావేశమైన అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మిగతా 12లో..

# సంపాదకీయం

## మరోమారు సిజెపి ఆందోళన!

కాక్రోచ్ జనతా పార్టీ మరో ఆందోళనకు సిద్ధమవుతోంది. కేంద్రం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సీజేపీ సెప్టెంబర్ 5న ఈ మార్చ్ చేపడుతోంది. గతంలో ఢిల్లీలో జరిగిన ఆందోళన సందర్భంగా కేసుల ఎత్తివేత, విద్యార్థులకు పరిహారం వంటి హామీలను కేంద్రం ప్రకటించింది. ఇదే సందర్భంలో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. అయితే హామీలు అమలు చేయాలని గతకొంత కాలంగా సిజెపి డిమాండ్ చేస్తూనే ఉంది. సెప్టెంబర్ 5న ఢిల్లీలో నిర్వహించనున్న నిరసన మార్చ్‌ను అడ్డుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఇండియా గేట్ నుంచి ఢిల్లీ పోలీస్ ప్రధాన కార్యాలయం వరకు ఈ మార్చ్ నిర్వహించనున్నట్లు సీజేపీ ప్రకటించింది. ప్రస్తుతం ఈ అంశంలో న్యాయపరంగా జోక్యం చేసుకోవాల్సి నంత అత్యవసర పరిస్థితి లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే నిరసన సందర్భంగా ప్రతి ఒక్కరూ శాంతియుతంగా వ్యవహరిస్తారని ఆశిస్తున్నట్లు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఈ క్రమంలో మరోమారు ఆందోళన చేస్తే ఢిల్లీలో ఉద్రిక్తతలు నెలకొంటాయని, మార్చ్‌కు అనుమతి నిరాకరించాలని రిటైర్డ్ పోలీస్ అధికారి సుప్రీంను ఆశ్రయించారు. సెప్టెంబర్ 5న జరగనున్న నిరసన మార్చ్ శాంతిభద్రతలు, విధానపరమైన అంశాలతో ముడిపడి ఉందని సీజేఐ సూర్యకాంత్ తెలిపారు. వీటిని సంబంధిత శాంతిభద్రతల సంస్థలు, ఇతర భాగస్వాములు పరిష్కరించాల్సి ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం కోర్టు జోక్యం చేసుకోవాల్సిన బలమైన కారణాలు కనిపించడం లేదని స్పష్టం చేశారు. రిటైర్డ్ ఢిల్లీ పోలీస్ అధికారి రాజేంద్ర సింగ్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. జూలై 20న జంతర్ మంతర్ దగ్గర జరిగిన సీజేపీ నిరసన సందర్భంగా గాయపడిన పోలీసు సిబ్బందికి పరిహారం చెల్లించాలని, ప్రభుత్వ ఆస్తులకు జరిగిన నష్టాన్ని బాధ్యుల నుంచి వసూలు చేయాలని పిటిషన్‌లో కోరారు. పార్లమెంట్, ఇతర కీలక ప్రభుత్వ సంస్థలకు సమీపంలో నిర్వహించే నిరసనలకు సంబంధించి ప్రత్యేక మార్గదర్శకాలను రూపొందించాలని పిటిషనర్ కోరారు. నిరసనలు నిర్వహించకూడని ప్రాంతాలు లేదా రక్షిత ప్రాంతాలను సహేతుకమైన పరిధిలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. విచారణ సందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాది ఈ అంశానికి సంబంధించిన అనేక విషయాలను ఇంకా పరిశీలించాల్సి ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే ప్రతి అంశాన్ని సుప్రీంకోర్టు పరిశీలించలేదని సీజేఐ స్పష్టం చేశారు. ముందుగానే దీనిపై ఎలాంటి నిర్ణయాలు ప్రకటించ లేమని సుప్రీం స్పష్టం చేసింది. అలాగే నిరసనలకు సంబంధించిన అంశాలను పరిశీలించేందుకు సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన హై పవర్డ్ కమిటీని ఆశ్రయించాలని సీజేఐ సూచించారు. అన్ని అంశాలను మేము పరిశీలించలేం. ప్రతి విషయంపైనా వ్యాఖ్యానించం. మేము ఏర్పాటు చేసిన హై పవర్డ్ కమిటీని ఆశ్రయిం చండని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఒక్కో అంశాన్ని కమిటీ పరిశీలించి తమ అభిప్రాయాలను కోర్టుకు సమర్పిస్తుందని తెలిపారు. ఈ కమిటీని సీజేఐ 'తటస్థ అంపైర్'గా అభివర్ణించారు. నిరసనలకు సంబంధిం చిన విస్తృత విధానపరమైన, శాంతిభద్రతల అంశాలపై సంబంధిత వర్గాలు చర్చించు కోవాలని సూచించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 5న ఇండియా గేట్ నుంచి ఢిల్లీ పోలీస్ ప్రధాన కార్యాలయం వరకు సీజేపీ తాజా నిరసన మార్చ్ నిర్వహించనున్నట్లు కోర్టుకు తెలియజేశారు. సెప్టెంబర్ 12, 13 తేదీల్లో ఢిల్లీలో బ్రిక్స్ సదస్సు జరగనున్న విషయాన్ని పిటిషనర్ సుప్రీం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. విదేశీ ప్రముఖులు ఢిల్లీకి రానున్న నేపథ్యంలో భద్రతా పరమైన ఆందోళనలు ఉన్నాయని, అందువల్ల నిరసన మార్చ్‌ను బ్రిక్స్ సదస్సు పూర్తయ్యే వరకు వాయిదా వేయాలని ఆయన వాదించారు. అయితే సీజేఐ స్పందిస్తూ.. 'ఇవి శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలు. నిర్ణయం శాంతిభద్రతల సంస్థలే తీసుకోవాలి. ప్రతి ఒక్కరూ శాంతియుతంగా వ్యవహరిస్తారని మేము విశ్వసిస్తున్నాం, ఆశిస్తున్నాం. ప్రస్తుతానికి మేము జోక్యం చేసుకోవడానికి బలమైన కారణాలు కనిపించడం లేదని పేర్కొన్నారు. ఒకవేళ నిరసన సందర్భంగా ఏదైనా అవాంఛనీయ లేదా ఆందోళనకర ఘటన చోటుచేసుకుంటే.. పిటిషనర్ కొత్తగా దరఖాస్తు చేసుకుని కోర్టును ఆశ్రయించవచ్చని సీజేఐ తెలిపారు. ఈ కేసును నిరసనలు, వాటికి సంబంధించిన ఇతర అంశాలపై ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న పిటిషన్లతో కలిపి తదుపరి విచారణకు తీసుకోవాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. మొత్తంగా ఇప్పుడు సెప్టెంబర్ 5 మరోమారు చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీలో ర్యాలీతో నిజంగానే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందా అన్నదే ప్రశ్న. ఎందుకంటే గత ఆందోళనలో అసాంఘిక శక్తులు చేరాయి. ఖలిస్తాన్, ఇస్లామిక్ ఉగ్రవాదులు చేరారన్న సమాచారం ఇంటిలిజెన్స్ వద్ద ఉంది. ఈ క్రమంలో ఢిల్లీ పోలీసులు తీసుకునే నిర్ణయం కీలకం కానుంది.

### విద్యార్థులపై ఎఫ్ఐఆర్‌లు

# ఉపసంహరణ

మొదటిపేజీ తరువాయి..

అప్పటి విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో ఈ ఉద్యమం పలు నగరాలకు విస్తరించింది. జులై 20న సీజేపీ చేపట్టిన చలో పార్లమెంటు ఆందోళనలో నిరసనకారులు, భద్రతా బలగాలకు మధ్య ఘర్షణలు జరిగాయి. చివరకు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం, ఇతర డిమాండ్లకు ప్రభుత్వం అంగీకరించడంతో జులై 25న సీజేపీ ఈ ఆందోళనను విరమించింది. అయితే ఆ హామీలను కేంద్రం అమలు చేయడం లేదంటూ సెప్టెంబర్ 5న మరోసారి మార్చ్‌కు సీజేపీ పిలుపునిచ్చింది. కాగా, ఆందోళనల్లో పాల్గొన్న వారిపై పలు కేసులు నమోదయ్యాయి. ఈ కేసులపై సుప్రీంకోర్టులో విచారణ జరగగా, విద్యార్థుల నిరసనలకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లన్నింటినీ కొట్టివేస్తూ మంగళవారం ధర్మాసనం కీలక నిర్ణయం తీసుకుంది. అనంతరం కేంద్రం కూడా కేసుల ఉపసంహరణకు హామీ ఇచ్చింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, విద్యార్థుల ఆందోళనల అనంతరం సీజేపీ నాయకత్వానికి ఇచ్చిన మూడు హామీలను



ప్రభుత్వం నెరవేర్చేందుకు కట్టుబడి ఉందని సుప్రీంకోర్టుకు తెలిపారు. ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై జులై 20 నుంచి 25 వరకూ దేశవ్యాప్తంగా నమోదైన కేసులను కొట్టివేసేందుకు సుప్రీంకోర్టు తన అధికారాలను ఉపయోగించాలని కోరారు. ఈ వాదనలను పరిగణనలోకి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ కేసులో కీలక ఆదేశాలు జారీ చేసింది. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంతో మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు మూడు నెలల్లోగా పరిహారం చెల్లించాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఇందుకు సంబంధించి దేశవ్యాప్తంగా ఒక విధానాన్ని రూపొందించాలని స్పష్టం చేసింది. యువ నిరసనకారుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారికి పూర్తి న్యాయం చేయడానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద ఉన్న అసాధారణ అధికారాల్ని వినియోగిస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది. అయితే కేంద్రం అభ్యర్థన మేరకు జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనల్లో పాల్గొన్న తీవ్రమైన నేరచరిత్ర కలిగిన 2,873 మందిపై మాత్రం ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసేందుకు దిల్లీ పోలీసులకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. ప్రాణనష్టం లేదా ఆస్తి విధ్వంసంలో వారి పాత్రపై దర్యాప్తు చేయాలని సూచించింది. సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు, కేంద్ర ప్రభుత్వ హామీల నేపథ్యంలో సెప్టెంబర్ 5న తలపెట్టిన నిరసన మార్చ్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు సీజేపీ కో-కన్వీనర్ సౌరవ్ దాస్ సుప్రీంకోర్టు ధర్మాసనానికి తెలిపారు. సెప్టెంబర్ 5న దిల్లీలోని ఇండియా గేట్ నుంచి దిల్లీ పోలీస్ ప్రధాన కార్యాలయం వరకు శాంతియుత మార్చ్ నిర్వహించాలని గతంలో పార్టీ ప్రకటించింది. అయితే కేంద్రం ఇచ్చిన హామీ, ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణకు సంబంధించిన చర్యల నేపథ్యంలో ఆ మార్చ్‌ను రద్దు చేస్తున్నట్లు సీజేపీ నాయకుడు సౌరవ్ దాస్ ప్రకటించారు. విద్యార్థులపై నమోదైన కేసుల విషయంలో సీజేపీ మొదటి నుంచీ వారి తరఫున నిలిచిందని ఆయన తెలిపారు. దిల్లీ పోలీసులు ఇప్పటికే ఎఫ్ఐఆర్‌లను కొనసాగించేందుకు ఆసక్తి చూపడం లేదని సుప్రీంకోర్టులో దరఖాస్తు చేసినట్లు వెల్లడించారు.

# స్వదేశీ నినాదంతో ముందుకు సాగండి



మొదటిపేజీ తరువాయి..

ప్రజల పట్టుదల, శక్తిసామర్థ్యాలు గొప్పవని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నా భారత్ వృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. భారత దేశ ప్రగతిని ఇలాగే కొనసాగించాల్సిన అవసరం ఉందని కూడా ప్రధాని చెప్పారు. ఆత్మనిర్భరత సాధించడం అవసరమని మరోసారి చెప్పారు. స్వదేశీ వస్తువులకు దేశ ప్రజలు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనవసర విదేశీ పర్యటనలు, బంగారం కొనుగోళ్లు వద్దని అన్నారు. విదేశీ మారకనిల్వల పొదుపు కోసం భారత్‌లోనే వివాహాది శుభకార్యాలు జరుపుకోవాలని సూచరించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు అభినందనలు తెలిపిన ఆయన.. గతంలో చేసిన విజ్ఞప్తినే మరోసారి గుర్తుచేశారు. స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయాలని, విదేశీ ప్రయాణాలు వద్దని, అవసరం లేకుండా బంగారం కొనొద్దని మరోసారి కోరారు. ప్రస్తుతం కిర్గిస్థాన్ పర్యటనలో ఉన్న ఆయన ఈ మేరకు ఇన్‌స్టా వీడియో విడుదల చేశారు. దేశ ప్రజలకు అభినందనలు. 7.8? వృద్ధి గొప్ప విషయం. ప్రజల సంకల్ప బలం, కృషికి ఇది నిదర్శనం. ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో భారత్ ఈ అసాధారణ ఘనతను దక్కించుకుంది. ప్రపంచం యుద్ధంలో మునిగిపోయింది. ఎటుచూసినా యుద్ధ వార్తలే.. సంక్షోభాలే. సరఫరా గొలుసు పూర్తిగా దెబ్బతింది. 2020లో కొవిడ్ తర్వాత నుంచి నేటి వరకు ఎక్కడా స్థిరత్వం కనిపించడం లేదు. అయినా భారత్ పురోగమిస్తోందని మోదీ తన వీడియోలో పేర్కొన్నారు. పర్యటనల కోసం విదేశాలకు వెళ్లొద్దు. విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు దూరంగా ఉండండి. 'భారత్‌లోనే వివాహం చేసుకోండి' అనే మంత్రాన్నే మనం పాటిద్దాం. అవసరం లేకపోతే బంగారాన్ని కొనడం మానుకోండి. స్థానికంగా తయారైన వస్తువులు, సేవలు ఎంత ఎక్కువగా ఎంచుకుంటే.. దేశం అంత ఎక్కువగా అభివృద్ధి చెందుతుంది. మనం స్వావలంబనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉంటే.. స్వాతంత్య్రం వచ్చి 100 ఏళ్లు పూర్తయ్యేనాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదుగుతామనే విశ్వాసం నాకు ఉందని మోదీ పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనా వేసిన 7 శాతం కంటే ప్రస్తుత వృద్ధి రేటు ఎక్కువ. అమెరికా- ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయంగా అనిశ్చితులు, ఇంధన సరఫరాకు అవరోధాలు వంటి పరిస్థితులను తట్టుకొని భారత ఆర్థిక వ్యవస్థ రాణించడం విశేషం. ఈ వృద్ధిని దేశ ప్రజలు వేడుకలా నిర్వహించుకోవాలి. అదే సమయంలో వికసిత్ భారత్ దిశగా కృషి చేయాలి. 140 కోట్ల మంది ప్రజల ఐక్యత.. దేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్తుందని ప్రధాని అన్నారు.

# వేటు పడేనా?

మొదటిపేజీ తరువాయి..

చోటుచేసుకోనున్నాయి. ఈ భేటీలో మంత్రి కొండా సురేఖ వ్యవహారంతో పాటు తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిల వైఖరిపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ సమర్పించిన నివేదికను పరిశీలించి అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. పార్టీ నిబంధనలను అతిక్రమించడం, పార్టీకి భంగం కలిగించేలా ప్రవర్తించిన వీరిని పదవుల నుంచి తప్పించే అవకాశాలే ఎక్కువగా ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత ఇటీవల చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. కుమార్తె అనుచిత వ్యాఖ్యలు, విమర్శలను కొండా సురేఖ దంపతులు ఖండించలేదు. కుమార్తెకు నచ్చజెప్పే ప్రయత్నానికి బదులుగా తాము సుస్మితను ఎలా నియంత్రిస్తామంటూ కొండా మురళీ చేసిన చేసిన వ్యాఖ్యలు హీట్ పెంచాయి. సుస్మిత ప్లాన్ ఏలో భాగంగా ఇలా కామెంట్ చేసి ఉండొచ్చునని, ప్లాన్ బీ ఏంటో తమకు తెలియదన్నారు. ఇంత జరిగినా పార్టీ నుంచి తీవ్ర విరమ్మలు వచ్చినా కొండా దంపతులు సుస్మిత వ్యాఖ్యలను తప్పుపట్టలేదు, కనీసం ఖండించకపోవడం సీఎం రేవంత్ రెడ్డితో పాటు పార్టీ అగ్రనేతలకు కోపాన్ని తెప్పించి ఉండొచ్చు. దాంతో మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగించాలని, క్రమశిక్షణా కమిటీ ఇచ్చిన నివేదికను సైతం ఆయన అధిష్ఠానం వద్ద ప్రస్తావించవచ్చు. కొత్తవారికి అవకాశం కల్పించడం లేదా మంత్రివర్గ విస్తరణ ప్రక్రియకు కొంత సమయం పట్టినా, సురేఖ విషయంలో మాత్రం రాజీ పడే ప్రసక్తి లేదని పార్టీ నుంచి వినిపిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో కూడా సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే చర్చించారని.. అందుకే నోరు మెదపకుండా సైలెంట్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. కొందరు నేతలు సురేఖపై తీవ్రమైన చర్యలు తీసుకోకుండా సడలింపు నిమిత్తం ప్రయత్నాలు చేసినప్పటికీ, ఇన్‌ఛార్జి నుండి ఎలాంటి హామీ లభించలేదని తెలుస్తోంది. కాంగ్రెస్ అధిష్ఠానం సీఎం రేవంత్‌రెడ్డికి నచ్చజెప్పే ప్రయత్నం చేస్తే తప్ప, కొండా సురేఖను మంత్రివర్గం నుండి వేటు వేయడం దాదాపు ఖాయంగా మారనుంది. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన కీలక ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లనున్నారు. విజయవాడ, హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుల విస్తరణపై కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో భేటీ అయి చర్చించనున్నారు. దీనితో పాటు వరంగల్ మామునూరు విమానాశ్రయం పనుల అభివృద్ధి పురోగతిపై కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడిని కలవనున్నారు. రక్షణ రంగానికి సంబంధించిన పెట్టుబడులపై చర్చించేందుకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తోనూ సీఎం సమావేశం కానున్నారు. డిసెంబరు 7 నుండి 9 తేదీల్లో ఫ్యూచర్‌సిటీ వేదికగా నిర్వహించనున్నఇన్వెస్ట్ తెలంగాణ సదస్సులో పలు డిఫెన్స్ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉంది. మరోవైపు మంత్రి కొండా సురేఖకు.. ఢిల్లీ హైకమాండ్ నుంచి పిలుపు రావడం, ఆమె హస్తినకు బయల్దేరడం ఇప్పుడు పార్టీ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి వచ్చిన పిలుపు నేపథ్యంలోనే ఆమె హస్తినకు వెళ్లినట్లు సమాచారం. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో కొండా సురేఖ భేటీ కానున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అపాయింట్‌మెంట్ కోసం కూడా కొండా సురేఖ ప్రయత్నించినట్లు సమాచారం. దీంతో కొండా సురేఖ విషయంలో హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకోబోతోందనే చర్చ జోరందుకుంది. గత కొంతకాలంగా మంత్రి కొండా సురేఖ, ఆమె కుమార్తె కొండా సుస్మితలకు సంబంధించిన వ్యవహారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో తీవ్ర రాజకీయ ప్రకంపనలు సృష్టించిన విషయం తెలిసిందే. ఇటీవలే గీసుకొండలో సీఎం రేవంత్‌రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిపై కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి దారితీశాయి. ఈ వ్యాఖ్యలపై పార్టీ నేతల్లో అసంతృప్తి వ్యక్తం కావడంతో పాటు.. పార్టీ క్రమశిక్షణ కమిటీ కూడా స్పందించింది. కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలంటూ కొండా సురేఖకు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అయితే తన కుమార్తె వ్యాఖ్యలకు, తనకు ఎలాంటి సంబంధం లేదని.. అవి ఆమె వ్యక్తిగత వ్యాఖ్యలు అంటూ.. మంత్రి కొండా సురేఖ.. క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవికి తన వివరణ అందించారు. ఆ తర్వాత కొండా సురేఖతో పాటు వనపర్తి వ్యవహారానికి సంబంధించి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిపై రూపొందించిన నివేదికను టీపీసీసీ అధిష్ఠానానికి పంపినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల మధ్య ప్రస్తుతం కొండా సురేఖ ఢిల్లీ పర్యటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. హైకమాండ్ పెద్దలతో జరిగే సమావేశంలో తనపై వచ్చిన ఆరోపణలు, కుమార్తె వ్యాఖ్యల వ్యవహారం, పార్టీ అంతర్గత పరిణామాలపై కొండా సురేఖ వివరణ ఇచ్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. అయితే ఆమెపై ఎలాంటి చర్య తీసుకుంటారనే అంశంపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. కొండా సురేఖ ఢిల్లీ పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ వర్గాల్లో ప్రధానంగా రెండు రకాల చర్చలు వినిపిస్తున్నాయి. పార్టీ అధిష్ఠానం ఆమెకు కేవలం వివరణ కోరడంతో వ్యవహారాన్ని ముగిస్తుందా లేకపోతే.. పార్టీ క్రమశిక్షణకు సంబంధించిన అంశంగా పరిగణించి ఏదైనా చర్య తీసుకుంటుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకవేళ హైకమాండ్ నుంచి కఠిన నిర్ణయం వచ్చే పరిస్థితి ఉంటే మంత్రి పదవికి సురేఖ రాజీనామా చేసే అవకాశముందనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. మరోవైపు.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యత సంతరించుకుంది. సీఎం రేవంత్ ఢిల్లీకి వెళ్లిన కొద్దిసేపటికే మంత్రి కొండా సురేఖ కూడా హస్తినకు చేరుకోవడంతో కాంగ్రెస్ అంతర్గత వ్యవహారాలపై చర్చలు జరుగుతున్నాయనే ప్రచారం ఊపందుకుంది. అయితే కేబినెట్‌లో ఖాళీగా ఉన్న స్థానాల భర్తీ అంశం కూడా ఈ ఢిల్లీ పర్యటనలతో మరోసారి తెరపైకి వచ్చింది. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో పార్టీ పెద్దలను కలుస్తుండటంతో కేబినెట్ విస్తరణపై కూడా నిర్ణయం తీసుకునే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. కొత్త మంత్రుల ఎంపిక, ఖాళీ స్థానాల భర్తీ, పార్టీకి సంబంధించిన ఇతర అంశాలపై హైకమాండ్‌తో చర్చలు జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే సమయంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కూడా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో భేటీ కావడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.

## గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి..

ఆసక్తి చూపిస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను యూనివర్సిటీ ఆఫ్ లండన్, నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీ ఏర్పాటు చేయనుందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. హార్వర్డ్ యూనివర్సిటీ కూడా తెలంగాణలో కోర్సులు, ప్రోగ్రామ్‌లను ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపిస్తోందని చెప్పుకొచ్చారు. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, ఇంపీరియల్ కాలేజ్‌తో చర్చలు సానుకూలంగా జరిగాయని వివరించారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌తోనూ సానుకూల ఫలితాలు వచ్చాయని తెలిపారు. ఎంఐటి, అమెరికాలోని ఇతర ప్రముఖ విశ్వవిద్యాలయాల తోనూ చర్చలు ఫలప్రదమయ్యాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. సంయుక్త పరిశోధనలు, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ఓ ప్రణాళిక రచిస్తున్నామని అన్నారు. ప్రొఫెషనల్స్ కోసం ప్రత్యేక కోర్సులు, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచ విద్యా శక్తికేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



## అదనపు సంచాలకులుగా డిఎస్ జగన్

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి జగన్‌కు అభినందనలు తెలియజేశారు. సమాచార, పౌర సంబంధాల శాఖ ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి, సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేయడంతో పాటు ప్రభుత్వం, ప్రజలు, మీడియా మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని మంత్రి ఆకాంక్షించారు. అనంతరం సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ డా. జి. ముకుంద రెడ్డిని కూడా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్పెషల్ కమిషనర్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అదనపు సంచాలకుడిగా బాధ్యతలు స్వీకరించిన డి.ఎస్. జగన్ మాట్లాడుతూ, తనపై ప్రభుత్వం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా విధులను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు విస్తృతంగా చేరవేయడంలో శాఖ అధికారులతో సమన్వయంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులు, సిబ్బంది జగన్‌కు శుభాకాంక్షలు తెలిపార్.



## ప్రభుత్వానికి ఊరట

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం దాఖలుచేసిన అప్పీలుపై హైకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. ఈ పథకాల నిమిత్తం ప్రభుత్వం 2014 నుంచి జారీ చేసిన 8 జీవోలను సవాల్‌చేస్తూ న్యాయవాది విజయ్‌గోపాల్ వ్యక్తిగత హోదాలో దాఖలు చేసిన పిటిషన్‌లో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడంతో పథకాల అమలును నిలిపివేస్తూ సింగిల్ జడ్జి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ 2014 నుంచి అమలవుతున్న సంక్షేమ పథకాలపై పిటిషన్ దాఖలైందన్నారు. ఈ పథకాల అమలు.. పిటిషనర్‌పై ఎలాంటి ప్రభావం చూపడంలేదని, అతని హక్కులకూ భంగం వాటిల్లలేదని, అంతేకాకుండా పథకం లబ్ధిదారు కూడా కాదన్నారు. ఇది ప్రజాప్రయోజన వ్యాజ్యం కాదని పేర్కొన్నారు. షాదీ ముబారక్ లాంటి పథకాన్ని సుప్రీంకోర్టు అనుమతించిందని, అలాంటిదే కల్యాణలక్ష్మి పథకమన్నారు. ఈ పిటిషన్ సింగిల్ జడ్జి వద్ద విచారణార్హం కాదని, ప్రభుత్వ విధాన నిర్ణయాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించే పరిధి ఈ డివిజన్ బెంచ్‌కు ఉందన్నారు. పథకం అమలుపై ఉన్న మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేయాలని కోరారు. ఏజీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. స్టేను ఎత్తివేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## హైడ్రా రంగనాథ్‌కు హైకోర్టులో ఊరట

మొదటిపేజీ తరువాయి..

సస్పెండ్ చేసింది. తదుపరి ఆదేశాల వరకు లోతుకుంటా భూముల జోలికి వెళ్లవద్దని హై కోర్టు స్పష్టం చేసింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ తరఫున హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు మాజీ సీజే జస్టిస్ రాజీవ్ శక్దర్ వాదనలు వినిపించారు. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసుపై అప్పీల్‌కు హైడ్రా కమిషనర్ వెళ్లిన విషయం తెలిసిందే. ఇదే కేసులో రంగనాథ్‌ని తప్పించి మరో అధికారిని నియమించాలని సింగిల్ జడ్జి గతంలో తీర్పునిచ్చారు. ఈ క్రమంలోనే సింగిల్ జడ్జి తీర్పుని హైడ్రా కమిషనర్ రంగనాథ్ డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు.

## క్రిటికల్ మినరల్స్ రంగంలో కీలక అడుగు

మొదటిపేజీ తరువాయి..

మోనాష్ యూనివర్సిటీ ఇందుకోసం ముందుకొచ్చింది. మోనాష్-ఐఐటీ హైదరాబాద్- సింగరేణి మూడు సంస్థలూ కలిసి త్రిముఖ భాగస్వాములుగా ఏర్పడి క్రిటికల్ మినరల్స్ రంగంలో పరిశోధనలు చేస్తాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. ఇకపై ఖనిజ అన్వేషణ, వెలికితీత, శుద్ధి సాంకేతికతలపై ప్రత్యేక దృష్టి పెడతామని ఆయన వివరించారు. వ్యర్థాల నుంచి క్రిటికల్ మినరల్స్ రికవరీ చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. ఈ పరిశోధనలు సఫలమైతే ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీలు, ఎలక్ట్రానిక్స్‌ల ముడి పదార్థాల కొరతను అధిగమించగలమని పేర్కొన్నారు. క్రిటికల్ మినరల్స్ పరిశోధన, ఆవిష్కరణలకు తెలంగాణను కేంద్రంగా తీర్చిదిద్దుతామని భట్టి విక్రమార్క అన్నారు. అలాగే ఐఐటీ హైదరాబాద్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ బలోపేతానికి ప్రణాళిక రూపొందిస్తు న్నామని తెలిపారు. వాణిజ్య స్థాయిలో విస్తరించే సాంకేతికతల అభివృద్ధిపై దృష్టి పెడుతున్నామన్నారు.

## మరోసారి తెరపైకి సింధు జలాల వివాదం

మొదటిపేజీ తరువాయి..

తిరస్కరించిన సంగతి తెలిసిందే. తాజాగా పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఈ అంశాన్ని షాంఘై సహకార సంస్థ సదస్సులో ప్రస్తావించారు. నీటిని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించ కూడదని ఆయన అన్నారు. ఎస్‌సీఓ కౌన్సిల్ ఆఫ్ హెడ్స్ ఆఫ్ స్టేట్ సమావేశంలో మాట్లాడిన షెహబాజ్ షరీఫ్.. నీరు లక్షలాది మంది జీవితాలకు ఆధారమని, వ్యవసాయానికి కీలకమని, భవిష్యత్ తరాల అవసరాలను తీర్చే వనరని అన్నారు. నీటిని ఆయుధంగా ఉపయోగించడానికి అనుమతించకూడదని షరీఫ్ వ్యాఖ్యానించారు. ఉమ్మడి జల వనరులను ఒక దేశంపై ఒత్తిడి తీసుకురావడానికి లేదా రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదని పేర్కొన్నారు. షెహబాజ్ షరీఫ్ జల వివాదాన్ని ప్రస్తావించడానికి కొద్దిసేపటి ముందు ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఎస్‌సీఓ సదస్సులో ప్రసంగించారు. ఆయన ప్రసంగంలో ఉగ్రవాదంపై ప్రధానంగా దృష్టి పెట్టారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే విషయంలో డబుల్ స్టాండర్డ్స్ ఉండకూడదని మోదీ స్పష్టం చేశారు. ఉగ్రవాదానికి నిధులు అందించడం, ఉగ్రవాదుల నియామకం, ఉగ్ర స్థావరాలు వంటి మొత్తం వ్యవస్థను నిర్మూలించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉగ్రవాదాన్ని తమ సాధనంగా ఉపయోగించే దేశాలకు గట్టి సందేశం ఇవ్వాలని కూడా ప్రధాని పేర్కొన్నారు.



# నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ సెక్షన్--30 అమలు

**– ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు, బహిరంగ సభలు నిర్వహించరాదు**

**– జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 1, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా ప్రశాంతతను దృష్టిలో ఉంచుకుని ఈనెల 1 నుండి 30 వరకు నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ సెక్షన్--30 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిల, ఒక ప్రకటనలో తెలిపారు.

సెక్షన్--30 అమలులో ఉన్న కాలంలో సంబంధిత పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, బహిరంగ సభలు, సమావేశాలు లేదా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనే కార్యక్రమాలు నిర్వహించరాదని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించి ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరించిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా, సోషల్ మీడియా వేదికల ద్వారా తప్పుడు ప్రచారం, వదంతులు, మత విద్వేషాలు లేదా సామాజిక ఉద్రిక్తతలకు దారితీసే పోస్టులు, వీడియోలు, సందేశాలు ప్రసారం చేసిన వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ప్రజలు చట్టాన్ని గౌరవించి పోలీసు శాఖకు సహకరించాలని, సభలు, సమావేశాలు లేదా ఇతర బహిరంగ కార్యక్రమాలు నిర్వహించాలనుకుంటే సంబంధిత పోలీసు అధికారుల నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలని జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లా శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

# ప్రజలకు సేవ చేయాల్సిన చోట నిర్లక్ష్యం.. మీడియాపై అవహేళన వ్యాఖ్యలు!

**– పత్రికల్లో రేపు వస్తుంది.. నా మొబైల్‌లో ఈరోజే వస్తుంది వార్త" అంటూ సిబ్బంది వ్యాఖ్యలు?**

**– ఇక్కడే ఎన్నో సంవత్సరాలుగా ఉన్నాను" అంటూ అహంకార ధోరణి ప్రదర్శించారంటూ ఆరోపణలు**



**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్01 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ కార్యాలయం అంటే ప్రజలకు సేవలు అందించే వేదిక. సమస్యలతో వచ్చే ప్రజలకు సమాధానం చెప్పడం, వారి దరఖాస్తులను పరిశీలించడం, ప్రభుత్వ పథకాలపై సమాచారం అందించడం అక్కడ పనిచేసే సిబ్బంది బాధ్యత. అయితే ఆసిఫాబాద్ జిల్లా మండలంలోని ఓ ప్రభుత్వ కార్యాలయంలో సిబ్బంది వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. విధుల నిర్వహణలో నిర్లక్ష్యంతో పాటు, సమస్యలను ప్రశ్నించే మీడియా ప్రతినిధులతో కొందరు సిబ్బంది అవహేళనగా, అహంకార ధోరణిలో మాట్లాడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రజా సమస్యలపై సమాచారం తెలుసుకునేందుకు మీడియా ప్రతినిధులు కార్యాలయానికి వెళ్లిన సందర్భంలో ఓ సిబ్బంది చేసినట్లు చెబుతున్న వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. పత్రికల్లో రేపు వస్తుంది వార్త.. నా మొబైల్‌లో ఈరోజే వస్తుంది వార్త అంటూ వ్యాఖ్యానించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యాఖ్యల వెనుక ఉద్దేశం ఏమిటన్నది పక్కన పెడితే, మీడియా ప్రతినిధులతో ఒక ప్రభుత్వ ఉద్యోగి ఈ విధంగా మాట్లాడటం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**ఏళ్లుగా ఉన్నానంటే బాధ్యత కూడా ఉండాలి :** మరో ఉద్యోగి ఇక్కడే ఎన్నో సంవత్సరాలుగా ఉన్నాను అంటూ తన సుదీర్ఘ అనుభవాన్ని ప్రస్తావించినట్లు సమాచారం. అయితే సంవత్సరాల తరబడి ఒకే కార్యాలయంలో పనిచేయడం గర్వించాల్సిన విషయం అయినప్పటికీ, ఆ అనుభవం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఉపయోగపడాలే తప్ప, ప్రశ్నించే వారిని తక్కువ చేసి మాట్లాడేందుకు కారణం కాకూడదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది పనితీరు, ప్రజలతో వ్యవహరించే విధానం, సమయపాలన వంటి అంశాలపై ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉంది. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాలకు వస్తారు. వారిని తిప్పలు పెట్టడం, సమాచారం కోసం పలుమార్లు తిరిగే పరిస్థితి కల్పించడం, ప్రశ్నించినప్పుడు అసహనంగా స్పందించడం వల్ల ప్రభుత్వ వ్యవస్థపై ప్రజల్లో ప్రతికూల అభిప్రాయం ఏర్పడే అవకాశం ఉంది.

**మీడియాను ప్రశ్నిస్తే ఎందుకు అసహనం? :** ప్రజలకు సంబంధించిన సమస్యలను వెలుగులోకి తీసుకురావడం మీడియా బాధ్యత. కార్యాలయంలో సిబ్బంది పనితీరుపై సందేహాలు తలెత్తినప్పుడు వాటిపై ప్రశ్నించడం కూడా ప్రజాస్వామ్య వ్యవస్థలో సాధారణ ప్రక్రియ. ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, మీడియా ప్రతినిధులపై వ్యంగ్యంగా లేదా అవహేళనగా మాట్లాడటం సరైన పద్ధతి కాదని పలువురు పేర్కొంటున్నారు. వార్త వస్తే వస్తుంది.. అధికారులు పరిశీలిస్తారు. అనే ధోరణితో కాకుండా, ప్రజలకు ఇబ్బంది కలిగించే అంశాలు ఉంటే వాటిని సరిదిద్దుకోవడం ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యత అని స్థానికులు అంటున్నారు.

**అధికారుల పర్యవేక్షణ ఏదీ? :** ఒకే కార్యాలయంలో సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో సంబంధిత ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. కార్యాలయానికి వచ్చే ప్రతి వ్యక్తితో మర్యాదగా మాట్లాడుతున్నారా? దరఖాస్తులు, ఫిర్యాదులు సకాలంలో పరిష్కరిస్తున్నారా? విధి నిర్వహణలో నిర్లక్ష్యం ఏమైనా ఉందా? అనే అంశాలపై అధికారులు పరిశీలన చేయాలని కోరుతున్నారు. ప్రభుత్వ కార్యాలయంలో కుర్చీ, హోదా, సీనియారిటీ కంటే ప్రజాసేవే ముఖ్యమనే విషయాన్ని సిబ్బంది గుర్తుంచుకోవాలని ప్రజలు సూచిస్తున్నారు. అలాగే మీడియా ప్రతినిధులు కూడా తమ బాధ్యతలను నిష్పక్షపాతంగా నిర్వర్తిస్తూ, ఆరోపణలకు సంబంధించిన వాస్తవాలను నిర్ధారించుకుని వార్తలు ప్రచురించాల్సిన అవసరం ఉంది. ఈ వ్యవహారంపై సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి వాస్తవాలను పరిశీలిస్తారా? కార్యాలయంలో సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహిస్తారా? లేక ఫిర్యాదులు, ఆరోపణలు ఇలాగే కొనసాగుతాయా? అన్నది వేచి చూడాల్సిందే.



# సిపియస్ రద్దుపై సిఎం రేవంత్ రెడ్డి హామి నిలబెట్టుకోవాలి

**ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్**



**ఖానాపూర్ సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి) :** ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సిపియస్ రద్దుపై ముఖ్యమంత్రి హామీ నిలబెట్టుకోవాలని, మేనిఫెస్టో హామీ అమలు చేయాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్ అన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో మంగళవారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి పెన్షన్ విద్రోహ దినం నిర్వహిస్తూ పెన్షన్ విద్రోహ దినం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ ఒకటి నుంచి అమలవుతున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం వల్ల లక్షలాదిమంది ఉద్యోగుల జీవిత భద్రత ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. పిఆర్‌సిడిఎ,లు, పెండింగ్ బిల్లులు, సిపిఎస్ రద్దు తదితర సమస్యలపై ఈ నెల 10వ తేన ఎల్బి స్టేడియంలో ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో భారీ బహిరంగసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాదవ్ వెంకట్ రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పెన్షన్ ఉద్యోగుల హక్కు అని, దాన్ని ప్రభుత్వం అమలు చేయాలన్నారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూమన్న యాదవ్ , జె. లక్ష్మణ్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు రాజేష్ నాయక్, ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గోవింద్ నాయక్, పెన్షనర్స్ సంఘం ఖానాపూర్ యూనిట్ బాధ్యులు అశోక్ రెడ్డి, ఎస్టియు జిల్లా ఆర్థిక కార్యదర్శి బి. వెంకటేశ్వరరావు, హెడ్ క్వార్టర్ సెక్రెటరీ ఎం.శ్రీనివాస్ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గంగాధర్, బాలాజీ, లక్ష్మీనారాయణ, మఠం పరమేశ్వర్, టీఎన్జీవో నాయకులు సురేందర్, విక్రం నాయకులు రాజేశ్వర్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆచరణాత్మక విద్యతోనే సృజనాత్మకత







**– విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరు వంద శాతం ఉండాలి**

**– పది పరీక్షలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలి**

**– పీఏసీఎల్ భూ బాధితుల వివరాలు సమగ్రంగా సేకరించాలి**

**– జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 1, (ప్రజాజ్యోతి) :**

పుస్తక పరిజ్ఞానంతో పాటు ఆచరణాత్మక విద్యను అందించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. మంగళవారం తానూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, వసతిగృహం, పరిసరాలను పరిశీలించిన కలెక్టర్, పాఠశాల ఆవరణలో పారిశుద్ధ్య నిర్వహణపై ఆరా తీశారు. పిచ్చిమొక్కలను ఎప్పటికప్పుడు తొలగించి పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వంద శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటివరకు పూర్తయిన సిలబస్, మిగిలిన పాఠ్యాంశాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత గడువులోగా సిలబస్ పూర్తి చేసి, పదో తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులను ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన అల్పాహారం, భోజనం అందించాలని ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే గుర్తించి పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు.

పదో తరగతి విద్యార్థినులతో కలెక్టర్ ముఖాముఖిగా మాట్లాడారు. పాఠశాలలో అందుతున్న వసతులు, భోజనం నాణ్యత, చదువులో ఎదురవుతున్న ఇబ్బందులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బోర్డు మీద గణిత లెక్కలు రాయించి విద్యార్థినుల సామర్థ్యాన్ని పరిశీలించారు. సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థినులను అభినందించి పెన్నులను బహుమతిగా అందించారు.

పరీక్షల గురించి ఆందోళన చెందకుండా రోజువారీ చదువుకు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. పాఠ్యాంశాల్లో సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి వెంటనే నివృత్తి చేసుకోవాలని, అర్థం చేసుకుని చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని విద్యార్థినులకు సూచించారు.

అంతకుముందు తానూరు మండలం మొగిలి గ్రామంలోని విఠలేశ్వర ఆలయ ప్రాంగణంలో పీఏసీఎల్ (పెరల్స్ అగ్రోటెక్ కార్పొరేషన్ లిమిటెడ్) భూ బాధిత రైతులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రైతులు తమ భూ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

బాధిత రైతుల నుంచి పూర్తి వివరాలను సేకరించి, గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, జీపీవోల ద్వారా సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే సంబంధిత భూములకు సమగ్ర సర్వే నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమస్యలు ఉన్న గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి బాధితుల నుంచి వివరాలు తెలుసుకుని, సాధ్యమైనంత త్వరగా పరిష్కార మార్గాలను అన్వేషిస్తామని కలెక్టర్ చెప్పారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

మొగిలి గ్రామంలో రోడ్ల మరమ్మతులకు సంబంధించి గ్రామస్థులు అందించిన వినతిని కలెక్టర్ స్వీకరించారు. సమస్యను పరిశీలించి త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం విఠలేశ్వర ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసీల్దార్ మహేందర్‌నాథ్, ఎంపీడీవో శ్రీధర్, ఏఎంసీ ఛైర్మన్ షిండే ఆనంద్‌రావు పటేల్, మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, సర్పంచ్ ఉష, ఉపసర్పంచ్ నితిన్, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 3న మస్కాపూర్ హైస్కూల్లో ఎస్‌జిఎఫ్ జిల్లాస్థాయి టేబుల్ టెన్నిస్ అండర్ 17 పోటీలు

**జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్న**

**ఖానాపూర్ సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఈనెల 3న జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య (ఎసీఎఫ్) ఆధ్వర్యంలో అండర్-17 బాలబాలికల టేబుల్ టెన్నిస్ జిల్లాస్థాయి ఎంపిక పోటీలు నిర్వహించనున్నామని డీఈవో దర్శనం భోజన్న, ఎస్ జీఎఫ్ జిల్లా కార్యదర్శి రాఠోడ్ లక్ష్మణ్ తెలిపారు. క్రీడాకారులు ఆయా పాఠశాల నుంచి బోనఫైడ్, జనన ధ్రువపత్రం, గతేడాది ప్రోగ్రెస్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో గురువారం ఉదయం 9గంటలకు హాజరుకావాలన్నారు. ప్రతి పాఠశాల నుంచి ఉత్తమ క్రీడాకారులు బాలబాలికలు ముగ్గురు చొప్పున పాల్గొనవచ్చని క్రీడా కన్వీనర్, మస్కాపూర్ ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ ఇమ్రాన్ తెలిపారు.

ఇతర వివరాలకు 9963168632 నంబరును సంప్రదించాలని సూచించారు.

# సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలి

**నేరడిగొండలో ఉపాధ్యాయుల నిరసన**



**నేరడిగొండ సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి) :** కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్)ను వెంటనే రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని (ఓపిఎస్) అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మంగళవారం నేరడిగొండ మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ఎంప్లాయిస్, గెజిటెడ్ ఆఫీసర్స్ (టిజి జేఏసీ) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈ ధర్నా చేపట్టారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రస్తుత సిపిఎస్ విధానం ఉద్యోగుల భవిష్యత్తుకు ఎలాంటి భద్రత లేకుండా చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నామమాత్రపు పెన్షన్‌తో ఉద్యోగుల జీవితాలు అంధకారమవుతున్నాయని, కాబట్టి సిపిఎస్‌ను పూర్తిగా రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్టీయూటీజీ బాధ్యులు ఆడే నూర్‌సింగ్, అంబారావు విఠల్, టీఎస్‌యూటీఎఫ్ బాధ్యులు రాజ్‌కుమార్, ఉదయకిరణ్, టీయూటీఎఫ్ బాధ్యులు కిరణ్‌కుమార్, టీపీయూఎస్ బాధ్యులు రాజు జాదవ్, బాబుసింగ్, ప్రసాద్, జ్యోతిరామ్, ప్రకాశ్, లెక్చరర్ జేపీసీ బాధ్యులు సుభాష్, పంచాయతీ కార్యదర్శుల జిల్లా బాధ్యులు సుభాష్‌తో పాటు ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టాలి

**– భూ భారతి చట్టంపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలి – చట్టం వచ్చి ఏడాది దాటినా రైతులకు నిబంధనలపై స్పష్టత లేదు – రాజపత్రాన్ని తెలుగులోకి తీసుకురావాలి – ప్రతి రెవెన్యూ కార్యాలయంలో సెక్షన్‌వైజ్ ఫ్లోచార్ట్ ఏర్పాటు చేయాలి**

**– ఆర్టీఐ కార్యకర్త, సామాజిక సేవకుడు దుర్గం శ్రీనివాస్**



**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి) :** భూ భారతి చట్టం-2025 అమల్లోకి వచ్చి ఏడాది దాటుతున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లోని అనేక మంది రైతులకు చట్టంపై పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడం ఆందోళన కలిగించే విషయమని ఆర్టీఐ కార్యకర్త, సామాజిక సేవకుడు దుర్గం శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. భూమికి సంబంధించిన సమస్యలు వచ్చినప్పుడు రైతులు ఏ అధికారిని సంప్రదించాలి, ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలి, ఏ సెక్షన్ కింద దరఖాస్తు చేయాలి, అప్పీల్ ఎవరికి చేసుకోవాలి అనే అంశాలపై స్పష్టమైన సమాచారం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతులకు ఉపయోగపడే చట్టం గురించి రైతులకే పూర్తిస్థాయిలో సమాచారం లేకపోతే దాని ప్రయోజనం ఎలా అందుతుందని ఆయన ప్రశ్నించారు. భూ భారతి చట్టం ఉద్దేశం భూ సమస్యలను సులభతరం చేయడం, పారదర్శకంగా పరిష్కరించడం అయితే, ఆ చట్టంలోని విధివిధానాలను రైతులకు అర్థమయ్యే భాషలో వివరించాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందన్నారు.

**ఇంగ్లీష్‌లో ఉన్న రాజపత్రం రైతులకు ఎలా అర్థమవుతుంది? :** భూ భారతి చట్టానికి సంబంధించిన రాజపత్రం ఇంగ్లీష్‌లో ఉండటంతో గ్రామీణ ప్రాంతాల్లోని సాధారణ రైతులు నిబంధనలను పూర్తిగా అర్థం చేసుకోలేకపోతున్నారని శ్రీనివాస్ అన్నారు. రైతులకు అర్థమయ్యే సరళమైన తెలుగులో చట్టంలోని ముఖ్యమైన అంశాలను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. చట్టంలోని ప్రతి సెక్షన్ ఏమి చెబుతోంది, ఏ సందర్భంలో ఏ సెక్షన్ వర్తిస్తుంది, దరఖాస్తు ఎక్కడ చేయాలి, ఏ పత్రాలు సమర్పించాలి, దరఖాస్తు పరిష్కారానికి ఎంతకాలం పడుతుంది, సమస్య పరిష్కారం కాకపోతే ఎవరిని ఆశ్రయించాలి వంటి వివరాలను రైతులకు సులభంగా అర్థమయ్యేలా ప్రచురించాలని కోరారు. రైతు తన భూమికి సంబంధించిన సమస్యతో రెవెన్యూ కార్యాలయానికి వచ్చినప్పుడు ముందుగా ఏం చేయాలో తెలియని పరిస్థితి ఉండకూడదు. కార్యాలయంలోకి అడుగుపెట్టిన వెంటనే తన సమస్యకు సంబంధించిన సమాచారం ఎక్కడ లభిస్తుందో రైతుకు తెలిసేలా వ్యవస్థ ఉండాలి" అని ఆయన అన్నారు.

**రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పకూడదు :** భూ సమస్యల పరిష్కారం కోసం రైతులు ఒక కార్యాలయం నుంచి మరో కార్యాలయానికి తిరగాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని దుర్గం శ్రీనివాస్ అన్నారు. ఒకసారి దరఖాస్తు చేసుకున్న తర్వాత తదుపరి ప్రక్రియ ఏమిటో రైతుకు స్పష్టంగా తెలియజేయాలని కోరారు. రైతు తన పొలంలో వ్యవసాయం చేసుకోవాల్సిన సమయంలో భూ సమస్య పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తే అతనికి సమయం, డబ్బు రెండూ నష్టమవుతాయి. అందుకే రెవెన్యూ అధికారులు రైతులకు సరైన మార్గదర్శనం ఇవ్వాలి అని అన్నారు. భూ సమస్యల పరిష్కారంలో అనవసర జాప్యాలకు తావులేకుండా అధికారులు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ప్రతి దశలో దరఖాస్తు స్థితిగతులపై సమాచారం అందించాలని కోరారు.

**ప్రతి తహసీల్దార్ కార్యాలయంలో ఫ్లోచార్ట్ ఏర్పాటు చేయాలి :** ప్రతి ఎమ్మార్వో, తహసీల్దార్ కార్యాలయంలో ప్రజలకు స్పష్టంగా కనిపించే ప్రదేశంలో భూ భారతి చట్టానికి సంబంధించిన సెక్షన్‌వైజ్ ఫ్లోచార్ట్‌ను ఏర్పాటు చేయాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రైతు తన సమస్య చెప్పగానే ఏ సెక్షన్ కింద దరఖాస్తు చేయాలో తెలుసుకునే విధంగా ఫ్లోచార్ట్ ఉండాలి. భూ సమస్య సంబంధిత సెక్షన్ దరఖాస్తు విధానం అవసరమైన పత్రాలు సంబంధిత అధికారి అప్పీల్ అధికారి అనే క్రమంలో పూర్తి వివరాలు అందులో ఉండాలి అని తెలిపారు. ఇలాంటి ఫ్లోచార్ట్ ప్రతి రెవెన్యూ కార్యాలయంలో అందుబాటులో ఉంటే రైతులు, వృద్ధులు, నిరక్షరాస్యులు కూడా తమ సమస్యకు సంబంధించిన ప్రక్రియను సులభంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.

**ప్రత్యేక సహాయకుడిని నియమించాలి :** ప్రతి రెవెన్యూ కార్యాలయంలో భూ భారతి చట్టంపై రైతులకు మార్గదర్శనం చేసేందుకు ప్రత్యేకంగా ఒక సహాయక అధికారిని నియమించాలని ఆయన కోరారు. భూమికి సంబంధించిన సమస్యతో వచ్చే రైతుకు దరఖాస్తు ఎలా చేయాలి, ఏ పత్రాలు అవసరం, ఎవరికి దరఖాస్తు సమర్పించాలి, తదుపరి దశ ఏమిటి అనే విషయాలను ఆ అధికారి వివరించాలని అన్నారు. రైతు తన సమస్యను చెప్పుకోవడానికి సరైన వ్యక్తి ఎవరో తెలియక ఇబ్బంది పడకూడదు. కార్యాలయంలోకి వచ్చిన రైతుకు ముందుగా మార్గదర్శనం చేసే వ్యవస్థ ఉండాలి అని పేర్కొన్నారు.

**గ్రామాల్లోనే అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి :** భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమాలను మండల కేంద్రాలకే పరిమితం చేయకుండా గ్రామస్థాయిలో నిర్వహించాలని దుర్గం శ్రీనివాస్ అన్నారు. అధికారులు గ్రామాలకు వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడి వారి భూ సమస్యలు, సందేహాలను తెలుసుకోవాలని సూచించారు. రైతు సదస్సులు, రెవెన్యూ సదస్సులు, ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను ప్రతి మండలంలో తరచుగా నిర్వహించాలని కోరారు. ఒకసారి కార్యక్రమం నిర్వహించి ముగించకుండా, నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని అన్నారు. ప్రతి గ్రామంలో రైతులకు భూ భారతి చట్టంపై అవగాహన వచ్చే వరకు కార్యక్రమాలు నిర్వహించాలి. ముఖ్యంగా భూమి రికార్డులు, హక్కులు, దరఖాస్తులు, అప్పీళ్లు వంటి అంశాలపై ప్రత్యేకంగా వివరించాలి" అని తెలిపారు.

**కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టాలి :** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో భూ భారతి చట్టం అమలు తీరుపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని దుర్గం శ్రీనివాస్ కోరారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రత్యేక రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల నుంచి నేరుగా సమస్యలు స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు. రైతుల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించగలిగిన వాటిని వెంటనే పరిష్కరించాలని, ఇతర సమస్యలను సంబంధిత అధికారులకు పంపించి వాటి పరిష్కారంపై పర్యవేక్షణ చేయాలని కోరారు.

**అవగాహన లేకపోవడం వల్లే అనేక సమస్యలు :** భూ చట్టాలపై అవగాహన లేకపోవడం వల్ల కొంతమంది రైతులు మధ్యవర్తులను ఆశ్రయించాల్సి వస్తోందని శ్రీనివాస్ అన్నారు. రైతులు నేరుగా ప్రభుత్వ కార్యాలయాల్లో తమ సమస్యలను పరిష్కరించుకునే విధంగా సమాచారం అందుబాటులో ఉండాలని సూచించారు. చట్టంలోని ప్రతి అంశాన్ని రైతులకు అర్థమయ్యే భాషలో వివరించడం ద్వారా మధ్యవర్తులపై ఆధారపడే పరిస్థితిని తగ్గించవచ్చని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన సమాచారాన్ని బోర్డులు, కరపత్రాలు, అవగాహన సమావేశాల ద్వారా అందించాలని కోరారు.

**పారదర్శకంగా భూ సమస్యలను పరిష్కరించాలి :** భూ సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని దుర్గం శ్రీనివాస్ అన్నారు. రైతులు సమర్పించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యలను స్పష్టంగా తెలియజేయాలని కోరారు. రైతులకు అనవసర ఇబ్బందులు కలగకుండా, నిబంధనల ప్రకారం వారి దరఖాస్తులను పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అన్నారు. భూ సమస్యల పరిష్కారంలో ఎక్కడైనా అక్రమాలు లేదా అవినీతి ఆరోపణలు వస్తే వాటిపై సంబంధిత అధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

**రైతు ప్రయోజనాలే లక్ష్యంగా చర్యలు ఉండాలి :** భూ భారతి చట్టం ద్వారా రైతులకు భూ సంబంధిత సమస్యల పరిష్కారం సులభతరం కావాలంటే ముందుగా చట్టంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని దుర్గం శ్రీనివాస్ అన్నారు. రాజపత్రాన్ని తెలుగులో అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, ప్రతి రెవెన్యూ కార్యాలయంలో సెక్షన్‌వైజ్ ఫ్లోచార్ట్ ఏర్పాటు చేయాలని, ప్రత్యేక సహాయకుడిని నియమించాలని, గ్రామస్థాయిలో నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ ఈ అంశంపై ప్రత్యేక చొరవ తీసుకుని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రైతులందరికీ భూ భారతి చట్టంపై పూర్తి అవగాహన కల్పించి, వారి భూ సమస్యలను సులభంగా పరిష్కరించేలా రెవెన్యూ వ్యవస్థను మరింత ప్రజలకు చేరువ చేయాలని దుర్గం శ్రీనివాస్ కోరారు.

# వనపర్తి జిల్లాలో సెక్షన్ 30 అమలు.. ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- అనుమతి లేని సభలు, ర్యాలీలపై కఠిన చర్యలు
- శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించం
- జిల్లా ఎస్పీ సునితారెడ్డి

వనపర్తి, సెప్టెంబరు 1 (ప్రజాజ్యోతి): జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, అవాంఛనీయ సంఘటనల నివారణ లక్ష్యంగా సెప్టెంబర్ 1 నుంచి 30వ తేదీ వరకు పోలీస్ యాక్ట్–1861లోని సెక్షన్ 30 అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ సునితారెడ్డి, ఐపీఎస్ తెలిపారు. ఈ కాలంలో సంబంధిత




పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా బహిరంగ సభలు, ర్యాలీలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, ఊరేగింపులు, భారీ సమావేశాలు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు. జిల్లాలో ప్రజల సాధారణ జీవనానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చూడడంతో పాటు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఘటనలను ముందస్తుగా నివారించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించి అనుమతి లేకుండా కార్యక్రమాలు నిర్వహించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏ సంస్థ, సంఘం లేదా వ్యక్తి బహిరంగ కార్యక్రమాలు నిర్వహించదలచినా సంబంధిత పోలీసు అధికారులను ముందుగానే సంప్రదించి అనుమతి పొందాలని సూచించారు. చట్టాలను గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రజల సహకారంతోనే జిల్లాలో ప్రశాంత వాతావరణాన్ని మరింత బలోపేతం చేయగలమని పేర్కొన్నారు. ప్రశాంతమైన వనపర్తి కోసం ప్రజలందరూ పోలీసుశాఖకు సహకరించి, శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ సునితారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఒంటరి మహిళ పిల్లలకు విద్య సామగ్రి పంపిణీ

కృష్ణా సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి) బి.టి.యం సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డా. బి. తిమ్మయ్య తల్లి కీ॥శే॥ శ్రీమతి భీషంబ్లీ బీరమ్మ మూడవ వర్ధంతి సందర్భంగా, తల్లి పవిత్ర స్మృతికి నివాళిగా ఉమ్మడి కృష్ణా, మాగనూరు, మక్తల్ నియోజకవర్గాల పరిధిలోని వద్వాట్, నేడగం, గూడెబల్లూర్,



హిందూపూర్, కుస్నీ, మాధ్వార్, మల్లేపల్లి, అమ్మపల్లి, మాగనూర్ మక్తల్ తదితర గ్రామాలకు చెందిన భర్తను కోల్పోయిన ఒంటరి మహిళల పిల్లలకు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు మరియు ఇతర విద్యా సామగ్రిని అందజేయడం జరిగింది. పిల్లల విద్యకు తోడ్పాటును అందించాలనే ఉద్దేశంతో చేపట్టిన ఈ సేవా కార్యక్రమం వారి భవిష్యత్తుకు ఉపయోగపడాలని బి టి యం సేవ ఫౌండేషన్ నిర్వహించారు.

# గద్వాల ఎల్ఐసీ బ్రాంచ్‌లో ఘనంగా 70వ సంస్థాపక దినోత్సవం

గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 01: ఎల్ఐసీ 70వ,సంస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం గద్వాల ఎల్ఐసీ బ్రాంచ్ ఆవరణలో వేడుకలు ఘనంగానిర్వహించారు.బ్రాంచ్ ఎస్బీఎం శ్రీ కులశేఖర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా బ్రాంచ్





ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు మాట్లాడుతూ,ప్రజల సొమ్ము ప్రజల శ్రేయస్సుకే అనే లక్ష్యంతో 1956 సెప్టెంబర్ 1న ఎల్ఐసీ జాతీయం చేయబడిందన్నారు.గత 70 ఏళ్లుగా దేశ ఆర్థిక అభివృద్ధిలో ఎల్ఐసీ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.ప్రైవేట్ బీమా సంస్థలతో పోటీ పడుతూ నేటికీ దేశంలో మార్కెట్ లీడర్‌గా కొనసాగుతోందన్నారు.కార్యక్రమంలో అధికారులు, డెవలప్‌మెంట్ ఆఫీసర్లు,ఎల్ఐసీ ఉద్యోగులు,ఏజెంట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆనంద్,మురళి,బసవేశ్వర్,మల్లికార్జున్ గౌడ్,రజాక్ తదితరులు మాట్లాడారు.

# పౌష్టికాహారమే తల్లీబిడ్డల ఆరోగ్యానికి శ్రీరామరక్ష!

## గర్భిణీలు, చిన్నారులకు బాలామృతం-గుడ్ల పంపిణీ

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్:విలేజ్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ డే సందర్భంగా మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు బాలామృతం, గుడ్లు పంపిణీ చేశారు.ఈ



సందర్భంగా అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ గర్భిణీలు ప్రతిరోజూ పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.తల్లులు ఆరోగ్యంగా ఉంటేనే పుట్టబోయే శిశువులు ఆరోగ్యంగా ఎదుగుతారని, చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకుని తల్లులు,చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయాలు,చిన్నారులు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూములపై ఎమ్మెల్యే అక్రమాలకు పాల్పడ్డారంటూ ఫిర్యాదు

- ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్
- ఎస్పీకి ఫిర్యాదు... కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన బిఆర్ఎస్ నాయకులు

వనపర్తి, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి): దళితులకు కేటాయించిన లావణి/అసైన్డ్ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని, రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేయించుకున్నా ఆరోపణలు చేసి గెలిచారని, అయితే ఆ ఆరోపణలకు ఇప్పటివరకు ఆధారాలు చూపలేకపోయారని విమర్శించారు. నిరాధార ఆరోపణలు చేసినట్లయితే నిరంజన్‌రెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వెలుటూరు శివారులో జాతీయ రహదారికి సమీపంలోని సర్వే నంబర్ 517/A2లో 0.39 గుంటల భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్, రెవెన్యూ రికార్డుల మార్పిడి వ్యవహారంపై నాయకులు ప్రశ్నలు సంధించారు. దళితులకు కేటాయించిన దోడగుంటపల్లి–అంకూరు గ్రామాల మధ్య సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన భూ లావాదేవీలపైనా నాయకులు పలు ఆరోపణలు చేశారు. ప్రథమేష్ సోలార్ ఫార్మ్‌కు చెందిన భూముల విషయంలో దళితుల లావణి పట్టా భూములు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించారంటూ వారు ఆరోపించారు. సర్వే నంబర్లు 548/A2, 548/E1, 548/E2, 548/E3, 548/E4, 548/E5లకు సంబంధించిన సుమారు 5 ఎకరాల 10 గుంటల భూమి లావాదేవీలపై అధికారులు చెప్పారు. విచారణలో ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుదారి పట్టించే సమాచారం ఇచ్చినట్లు తేలితే ఎమ్మెల్యే తన పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేపై తాము చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు ఉన్నాయని నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే స్వయంగా ఈ అంశాలపై స్పందించి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీ పేరుతో ఈ ఆరోపణలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. ఎమ్మెల్యేకు సంబంధించిన అవినీతి, అక్రమాలపై





రంటూ వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిపై బిఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలు నిర్ధారణైతే ఎస్సీ, ఎస్టీ చట్టంతోపాటు సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాజీ ఎంపీపీ కృష్ణానాయక్, ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, నాయకులు ఎం. రాజశేఖర్, దొడ్డ రాములు, జాత్రు నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గత ఎన్నికల్లో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డిపై పలు లావణి/అసైన్డ్ భూముల క్రయవిక్రయాలపై నిబంధనలు ఉన్నాయని పేర్కొంటూ, ఈ భూమి స్వభావం, రిజిస్ట్రేషన్ ప్రక్రియపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే తన అధికారాన్ని ఉపయోగించి అధికారులపై ఒత్తిడి తెచ్చారంటూ నాయకులు ఆరోపించారు. ఈ వ్యవహారంలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు విచారణలో తేలితే సంబంధిత సబ్‌రిజిస్ట్రార్, తహసీల్దార్ తదితర అధికారుల బాధ్యతను కూడా నిర్ధారించాలని కోరారు. సోలార్ ప్లాంట్ భూములపై బిఆర్ఎస్ నాయకుల ఆరోపణలు సమగ్ర సర్వే నిర్వహిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని నాయకులు పేర్కొన్నారు.

ఎస్పీకి ఫిర్యాదు...

కలెక్టర్‌కు వినతి దళితుల భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారంటూ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు నాయకులు తెలిపారు. అదే సమయంలో ఎన్నికల అఫిడవిట్‌లో భూమి వివరాలకు సంబంధించి తప్పుడు సమాచారం ఇచ్చారనే ఆరోపణలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు కూడా వినతిపత్రం అందజేసినట్లు తమ వద్ద ఉన్న అంశాలను దశలవారీగా ప్రజల ముందుకు తీసుకువస్తామని కృష్ణానాయక్, రాజశేఖర్, దొడ్డ రాములు, గంధం పరంజ్యోతి, జాత్రు నాయక్ హెచ్చరించారు. ఈ సమావేశంలో చంద్రశేఖర్ నాయక్, ఎద్దుల సాయికుమార్, వసంత్, జూదం వెంకటేష్, పీన్యా నాయక్, నారాయణ నాయక్, కవితా నాయక్, సర్పంచులు శోభ, రాజమ్మ, గోవిందు నాయక్, శాంతయ్య, శాంతన్న, దేవకుమార్, చైతన్య నాయక్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల నిర్వాహకులు,ఉత్సవ కమిటీలు నిబంధనలు పాటించాలి:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

- గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి
- అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలి

గద్వాల సెప్టెంబర్ 01(ప్రజా జ్యోతి ప్రతినిధి):" గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి వివిధ శాఖల అధికారులతో వినాయక చవితి ఉత్సవాల నిర్వహణ,నిమజ్జన ఏర్పాట్లపై కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,డివిజన్,మండల స్థాయిలో ఉత్సవ కమిటీ సభ్యులు,మండపాల నిర్వాహకులతో సంబంధిత అధికారులు సమావేశాలు నిర్వహించి అవసరమైన సూచనలు, దిశానిర్దేశం చేయాలన్నారు.మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని,విద్యుత్ శాఖ అధికారుల నుంచి నిర్వాహకులు సేఫ్టీ సర్టిఫికేషన్ పొందేలా చూడాలని ఆదేశించారు. విగ్రహాలను నిమజ్జనానికి తరలించే సమయంలో కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగల వల్ల ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.ముఖ్యంగా జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌరస్తా నుంచి నది అగ్రహారం వెళ్లే మార్గంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.జిల్లాలోని బీచుపల్లి, నది అగ్రహారం గంటల తర్వాత మైక్‌ల వినియోగం ఉండరాదన్నారు.ముఖ్యంగా ఆసుపత్రులు,విద్యాసంస్థల సమీపంలో డీజే సౌండ్‌లకు అనుమతి లేకుండా చూడాలని స్పష్టం చేశారు.శానిటేషన్,తాగునీరు,అత్యవసర వైద్య వద్ద నిమజ్జనం చేసేందుకు జిల్లా నుంచే కాకుండా వనపర్తి,కర్నూలు,మహబూబ్‌నగర్ తదితర దూర ప్రాంతాల నుంచి కూడా విగ్రహాలు తరలివస్తాయని తెలిపారు.నిమజ్జన ప్రాంతంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు.జిల్లా పరిధిలోని





వద్ద కృష్ణానదిలో పెద్ద సంఖ్యలో విగ్రహాల నిమజ్జనం జరగనున్నందున ముఖ్యమైన రోజుల్లో క్రేన్లు,గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.నిమజ్జన ప్రాంతాల్లో తగిన లైటింగ్,భారీ కేడ్లు ఏర్పాటు చేయాలని,ప్రధాన రహదారుల్లో గుంతలు లేకుండా మరమ్మతులు చేపట్టాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు.నిమజ్జనం రోజుల్లో నిర్దేశిత సమయాల్లో మద్యం దుకాణాలను మూసివేయాలని,ఎలాంటి గొడవలకు ఆస్కారం లేకుండా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.వినాయక మండపాల వద్ద రాత్రి 10 సదుపాయాలు తదితర అన్ని ఏర్పాట్లను సంబంధిత శాఖలు సమన్వయంతో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించుకునేలా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

అన్ని శాఖల సమన్వయంతో భద్రతా ఏర్పాట్లు

ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ,గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరఫున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ భద్రతా ఏర్పాట్లు చేపడతామన్నారు.బీచుపల్లిలోని కృష్ణానది జాతీయ రహదారిపై పలుచోట్ల రోడ్డు పనులు జరుగుతున్నందున ప్రమాదాలు జరగకుండా సూచికలు,హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరారు.వాట్సాప్ గ్రూపుల ద్వారా వివిధ ప్రాంతాల్లో గణేష్ ఉత్సవాల పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించేలా చర్యలు చేపడతామన్నారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు,హెల్ప్‌లైన్‌లు ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్,నర్సింగరావు,ఆర్డీవో శ్రీనివాసరావుతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ అభివృద్ధి నిధులను సకాలంలో సద్వినియోగం చేయాలి:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

- ఎస్సీల సంక్షేమం,అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి
- ఎస్సీలకు అందుతున్న పథకాలపై శాఖలవారీగా నివేదిక సమర్పించాలి

గద్వాల సెప్టెంబర్ 01(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లాలో షెడ్యూల్డ్ కులాల సమగ్ర అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు.మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో అలంపూర్ శాసనసభ్యులు విజయుడుతో కలిసి షెడ్యూల్డ్ కులాల స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్ వినియోగంపై జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎస్సీల సామాజిక,ఆర్థిక,విద్యా అభివృద్ధితో పాటు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఎస్సీ సబ్‌ప్లాన్ కింద మంజూరైన నిధులను అర్హులైన ఎస్సీ కుటుంబాలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరేలా సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన ఎస్సీ లబ్ధిదారుల వివరాలను శాఖల వారీగా సేకరించి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను



ఆదేశించారు.ప్రతి శాఖ పరిధిలో ఎస్సీల అభివృద్ధికి కేటాయించిన నిధులను నిబంధనల మేరకు సద్వినియోగం చేసేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఎస్సీ వర్గాలకు అవసరమైన సదుపాయాలను గుర్తించి,అందుబాటులో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు.జిల్లాకు మంజూరైన నిధులను సకాలంలో ఖర్చు చేసేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పథకాల ప్రయోజనం అలంపూర్ శాసనసభ్యులు విజయుడు మాట్లాడుతూ,అలంపూర్ ఎస్సీ రిజర్వుడ్ నియోజక



వర్గం కావడంతో అర్హులైన ప్రతి ఎస్సీ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను కోరారు.ఎస్సీ అభివృద్ధి నిధులతో గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్,నర్సింగరావు,ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి నాగరాజు,డీఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి,ఉద్యాన శాఖ అధికారి రాజ్‌కుమార్,జిల్లా సంక్షేమ శాఖ అధికారి సునంద,సీపీఓ పాపయ్య,పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర్ గౌడ్,వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప,డీఆర్‌డీఓ ముషాయిదా బేగం,మిషన్ భగీరథ ఇంట్రా అధికారి పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన కేజీబీవీ నర్వ

- జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతుల ప్రదాన
- విద్యార్థినులను, పీఈటీ త్రివేణిని అభినందించిన జిల్లా కలెక్టర్.

నర్వ సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి నారాయణపేట జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ– జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా యువజన మరియు క్రీడల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో 'బేటీ బచావో – బేటీ పఢావో' (బి బి బి పి) పథకం కింద ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ కళాశాలల బాలికల కోసం నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా కబడ్డీ పోటీలలో కేజీబీవీ నర్వ విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరి ప్రథమ స్థానంలో గెలుపొంది జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందుకోవడం జరిగింది జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ పోటీలలో కబడ్డీ విభాగంలో కేజీబీవీ నర్వ విద్యార్థినులు అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించి జిల్లా స్థాయిలో ప్రథమ (మొదటి) స్థానం కైవసం చేసుకున్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నారాయణపేటలో నిర్వహించిన కార్యక్రమంలో విజేతలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ట్రోఫీ, మెడల్స్ మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థినులు రాణించడం అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో సత్తా చాటిన విద్యార్థినులను, వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పి ఈ టి త్రివేణి ని కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు.

పాఠశాల ప్రత్యేక అధికారి మరియు ఉపాధ్యాయుల హర్షం:




జిల్లా స్థాయిలో కబడ్డీ ఛాంపియన్‌గా నిలిచి పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చిన విద్యార్థినులను, వారి వెనుక ఉండి నడిపించిన పీఈటీ త్రివేణిని కేజీబీవీ నర్వ ప్రత్యేక అధికారి శిరీష మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థినులు రాష్ట్ర, జాతీయ స్థాయిలలో కూడా రాణించి పాఠశాలకు, జిల్లాకు మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని వారు కోరారు

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే రేవూరి జన్మదిన వేడుకలు








**పరకాల, సెప్టెంబరు 01, (ప్రజా జ్యోతి) :** పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పర కాల పట్టణ అధ్యక్షుడు ఒంటేరు శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో పాత మున్సిపా లిటీ కార్యాలయం ఎదుట కేక్ కట్ చేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా పలువురు యువకులు, పార్టీ నాయకులు రక్తదానం చేశారు. పలు ఆలయాల్లో ఎమ్మెల్యే పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ పాపుశెట్టి సునీల్‌కుమార్ కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవూరి ప్రకాశ్‌రెడ్డి పరకాల పట్టణంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటూ ఐదుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి నాయకత్వంలో పరకాల నియోజకవర్గం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్న ఎమ్మెల్యేకు ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ ఏకు దివ్య విద్యాసాగర్, కౌన్సిలర్లు కొయ్యడ శ్రీనివాస్, బండి శ్రీధర్, సుధమల్ల రమేష్, అల్లె దశరథం, గూడెల్లి సదన్న, నల్లెల కుమార్, పాలకుర్తి శ్రీనివాస్, బొచ్చు మాధవిలత, పసుల రమేష్, బొచ్చు సల్మాన్, గౌడుగు నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ జాఫర్ రిజ్వీ, పాడి కల్పనా దేవి, కొక్కిరాల స్వాతి, పసుల విజయ, సమన్వయ కమిటీ సభ్యులు ఎండీ రంజాన్, చందుపట్ల రాఘవరెడ్డి, మడికొండ సంపత్, వంచరిగ జయమ్మ, లక్కం వసంతతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేయాలి

- ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి
- పెండింగ్‌లో ఉన్న 6 డిఎ లను వెంటనే విడుదల చేయాలి
- టి.జి.ఇ.జె.ఎ.సి నాయకులు



**రాయపర్తి సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ ఆక్షన్ కమిటీ (టి.జి.ఇ.జె.ఎ.సి) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దశల వారీ పోరాట కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ మధ్యాహ్న భోజన విరామ సమయంలో మంగళవారం రాయపర్తి మండల తహసీల్దార్ కార్యాలయం మరియు మండల విద్యా వనరుల కేంద్రం ముందు మండల టి.జి.ఇ.జె.ఎ.సి నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా టి.జి.ఇ.జె.ఎ.సి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పి.ఆర్.సి గడువు ముగిసి మూడు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ప్రభుత్వం అమలు చేయకుండా తాత్సారం చేయడం తగదని, వెంటనే నివేదిక తెప్పించుకొని పి.ఆర్ సి ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిత్యావసర ధరల కనుగుణంగా ప్రతి 6 నెలలకోసారి పెంచాల్సిన కరువు భత్యాన్ని విడుదల చేయకుండా 6 డి.ఎ లు పెండింగ్ లో పెట్టడం సరికాదన్నారు. వెంటనే పెండింగ్ లో ఉన్న 6 డి.ఎ లను విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులు ప్రతి నెల 2,000 కోట్ల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. 2004 సెప్టెంబర్ 1 నుండి అమలవుతున్న సి.పి.ఎస్ విధానం ఉద్యోగుల ఆశనిపాతంగా మారిందని, మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా సి.పి.ఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత నాలుగు నెలలుగా ఉద్యోగుల మూల వేతనంలో 1.5 శాతం కోత విధిస్తున్నప్పటికీ ఇప్పటికీ ఆరోగ్య కార్డులు జారీ చేయకపోవడం, ఇచ్చిన హామీ మేరకు ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ.హెచ్.ఎస్ సరైన రీతిలో అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలన్ని పరిష్కరించే వరకు విరమించేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.టి.యు తెలంగాణ జిల్లా అధ్యక్షులు కాంజెర్ల శ్రీనివాస్ రెడ్డి, డి.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి రాంరెడ్డి, టి.ఎస్.యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి గుండు కరుణాకర్, మండల అధ్యక్షులు గొడిశాల మల్లేశం, టి.పి.టి.ఎఫ్ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మచ్చ శ్రీనివాసులు, సతీష్, డి.టి.ఎఫ్ మండల ప్రధానకార్యదర్శి శ్రీధర్, ఉపాధ్యాయులు కొంక మురళి, కుల్ల వివేక్, వల్లపాక రాజేంద్రప్రసాద్, శ్రీదేవి, స్వాతి సత్యనారాయణ, శ్రీదేవి, ఎం.ఆర్.ఒ, ఎం.పి.డి.ఒ కార్యాలయ సిబ్బంది, ఎం.ఆర్.సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇక ప్రజా పోరాటమే..

- వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న కాంగ్రెస్ పాలన..
- హామీల అమలులో ఘోర వైఫల్యం
- బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇక పోరాటాని దిగుతామని, వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన హామీల అమలులో ఘోర వైఫల్యం చెందిందని బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు ఆరోపించారు. ములుగు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ ములుగు అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు(లక్ష్మణ్ బాబు)కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ అధినేత కేసీఆర్ పిలుపుమేరకు కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై ప్రజల్లోకి వెళ్లి వాస్తవాలను వివరిస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి వెయ్యి రోజులు..అవుతుంది హామీలు ఎక్కడ పోయాయి?

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు అధికారాన్ని అప్పగించారని, కానీ వెయ్యి రోజుల పాలన పూర్తయినా అనేక కీలక హామీలు అమలుకు నోచు కోలేదని విమర్శించారు.

రైతులు,మహిళలు,వృద్ధులు,దివ్యాంగులు,నిరుద్యోగులు,విద్యార్థులు,పేదలు, గిరిజనులు ప్రతి వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో వైఫల్యం కనిపిస్తోందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు వెయిటింగ్ పీరియడ్ ఇక ముగిసింది.ఇక ప్రజలు సమాధానం కోరే సమయం వచ్చిందిని ఆయన స్పష్టం చేశారు.

**సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమం :** కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు సెప్టెంబర్ 2 నుండి 8 వరకు ములుగు జిల్లాలో వరుస కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు.

**సెప్టెంబర్ 2: ములుగులో భారీ నిరసన ర్యాలీ :**

సెప్టెంబర్ 3: రైతుల సమస్యలపై గోవిందరావు పేటలో ప్రత్యేక కార్యక్రమం. రైతుబంధు, రైతు భీమా,

ఎరువుల కొరత,యూరియా సరఫరా,వ్యవసాయ రంగంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

సెప్టెంబర్ 4: ఏటూరు నాగారంలో మహిళలు, దివ్యాంగులు,వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలపై వంటావార్పు, బహిరంగ ర్యాలీ. పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ తదితర హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు.

సెప్టెంబర్ 5: విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై ర్యాలీ.జాబ్ క్యాలెండర్, ఉద్యోగాల భర్తీ,యువతకు ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నిస్తామని చెప్పారు.

సెప్టెంబర్ 6: వెంకటాపూర్ మండలకేంద్రంలో పంచాయతీరాజ్,స్థానిక సంస్థలకు సంబంధించిన సమస్యలపై కార్యక్రమం. గ్రామాల్లో పారిశుధ్యం, అభివృద్ధి పనులు,నిధుల కొరత వంటి అంశాలను ప్రజల ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

సెప్టెంబర్ 7:ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.

సెప్టెంబర్ 8: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వినతిపత్రం సమర్పించి, సామాజిక న్యాయం,పేదలు, గిరిజనులు,దళితులు,బలహీన వర్గాల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని తెలిపారు.

**రైతు సంక్షోభానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం :** తెలంగాణ రైతాంగానికి గతంలో రైతుబంధు, రైతుబీమా,24 గంటల విద్యుత్ వంటి పథకాల ద్వారా భరోసాకల్పించామని లక్ష్మీనరసింహారావు(లక్ష్మణ్ బాబు)అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వ్యవసాయ రంగంపై తగిన శ్రద్ధ చూపక పోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.

యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని, పంటలకు పెట్టుబడి భారంగా మారిందని, వర్షాలు ఇతర కారణాలతో పంట నష్ట పోయిన రైతులకు తగిన పరిహారం అందడం లేదని ఆరోపించారు.ప్రత్యేకంగా ములుగు జిల్లా మండలంలో వ్యవసాయ పరిస్థితులపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

**గిరిజనుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలి :** ములుగు జిల్లా గిరిజన ప్రాంతం అని, ఆదివాసీ కోయలు, లంబాడీలు, ఎరుకలతో పాటు ఇతర ఎస్సి సామాజిక వర్గాలకు చెందిన పేదల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని లక్ష్మణ్ బాబు అన్నారు. గిరిజనులకు ఇళ్లు, రోడ్లు, తాగునీరు, సాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాలు అందించడంలో ప్రభుత్వం వెనుకబడిందని విమర్శించారు.గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంది. హామీలు ఇవ్వడం కాదు.. వాటిని అమలు చేసి చూపించాలని అన్నారు. కేసీఆర్‌పై విమర్శించే ముందు ములుగుకు ఏం చేశారో చెప్పాలని అన్నారు. ములుగు జిల్లాను ఏర్పాటు చేయడం,ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, మల్లంపల్లి మండలం ఏర్పాటు, వైద్యసేవల సదుపాయాల విస్తరణ వంటి అంశాలను ప్రస్తావిస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో ములుగు అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చామని లక్ష్మణ్ బాబు అన్నారు. కేసీఆర్‌ను విమర్శించే ముందు ప్రస్తుత ప్రజాప్రతి నిధులు తమ నియోజక వర్గానికి చేసిన అభివృద్ధిని ప్రజల ముందు ఉంచాలని సవాల్ చేశారు.మాటలతో రాజకీయాలు చేయడం సులభం. కానీ ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి చేసి చూపించడం ముఖ్యం అని అన్నారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉపన్యాసాలు ఇచ్చిన సీతక్క రామప్ప లక్నవరం అనుసంధానం ఏమైందని ప్రశ్నించారు?

రామప్ప నుండి లక్నవరం వరకు నీటి అనుసంధానం వంటి కీలక ప్రాజెక్టులు ఎక్కడ ఆగిపోయాయో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ములుగు జిల్లాలో సాగునీటి సామర్థ్యాన్ని పెంచే ప్రాజెక్టులు పూర్తయితే రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని,కానీ ప్రభుత్వం వాటిపై తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.పామాయిల్ ఫ్యాక్టరీపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి డిమాండ్ చేశారు.

ములుగు ప్రాంతంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. పామాయిల్ ఫ్యాక్టరీ విషయంలో రైతుల భూములకు సంబంధించిన సమస్యలు, పరిశ్రమ ఏర్పాటు,పెట్టుబడులు,ఉపాధి అవకాశాలపై ప్రభుత్వం స్పష్టమైన విధానం ప్రకటించాలని డిమాండ్ చేశారు.గతంలో కమలాపురం రేయాన్స్ పరిశ్రమపై మాట్లాడిన సీతక్క అదే స్థానంలో కొత్త పరిశ్రమ ఏర్పాటుకు ప్రయత్నాలు ఎందుకు చేయటంలేదు.సీతక్క ప్రయత్నం చేస్తే ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు పెరిగేవని అన్నారు. వెంకటాపూర్, కేశవాపూర్ నర్సాపూర్ ప్రాంతాల రైతులకు సాగునీరు ఎక్కడ అని ప్రశ్నించారు ?.వెంకటాపూర్ మండలంలోని రైతులకు సాగునీరు అందిస్తామని, ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని లక్ష్మణ్ బాబు డిమాండ్ చేశారు.నీటి వనరులు ఉన్నప్పటికీ వాటిని సమర్థవంతంగా వినియోగించుకోలేకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

**రోడ్లు, పారిశుధ్యం, గ్రామీణ అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యం :**

గిరిజన ప్రాంతాల్లో రహదారుల పరిస్థితి దారుణంగా ఉందని, అనేక గ్రామాలకు సరైన రహదారి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. గ్రామపంచా యతీలకు నిధులు విడుదల కాకపోవడంతో పారిశుధ్యం, డ్రైనేజీ, అంతర్గత రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయని ఆరోపించారు. ప్రజాపాలన అని చెప్పుకోవడం మాత్రమే కాదు.. ప్రజలు గ్రామాల్లో మార్పు కనిపించాలి.

గ్రామాల్లో అభివృద్ధి కనిపించకపోతే ప్రజాపాలన నినాదం కేవలం ప్రచారంగా మిగిలిపోతుందని అన్నారు.

**ఇది రాజకీయ లబ్ధి కోసం కాదు.. ప్రజల కోసం పోరాటం :**

బిఆర్ఎస్ పార్టీచేపడుతున్న కార్యక్రమాలు కేవలం రాజకీయ ప్రయోజనం కోసం కాదని లక్ష్మణ్ బాబు స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజల తరఫున ప్రశ్నిస్తున్నా మని అన్నారు.మంత్రి సీతక్క ములుగు జిల్లా ప్రజల ప్రజాప్రతినిధిగా, మంత్రిగా ఉన్నారు.ఈప్రాంత అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ఆమెపై ఉందని ఇప్పటి వరకు కోరాం.ఇక నుండి ప్రజల తరఫున డిమాండ్ చేస్తూ నిలదీస్తాం అని హెచ్చరించారు.

**మోసపూరిత హామీలపై ప్రజల్లో చైతన్యం తీసుకొస్తాం :** వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై ప్రతి గ్రామంలో ప్రజలతో చర్చలు నిర్వహించి, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ప్రస్తుతం వాటి అమలు పరిస్థితిని ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు బిఆర్ఎస్ పోరాటం ఆగదు.రైతు, మహిళ, యువత, విద్యార్థి, వృద్ధులు, దివ్యాంగులు,గిరిజనులు ప్రతి వర్గం గొంతుకగా బిఆర్ఎస్ నిలబడుతుందని లక్ష్మణ్ బాబు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి,మల్క రమేష్ తాటి కృష్ణ,పోరిక గోవింద్ నాయక్, భూక్య జంపన్న, సానికొమ్ము రమేష్ రెడ్డి, లింగాల రమణారెడ్డి,వినయ్ కుమార్ యాదవ్,విజయ రామ్ నాయక్,గై అశోక్, బుల్లెట్ ఓదేలు,వెంకన్న చెన్న విజయ్,చంటిభద్రయ్య తోపాటు జిల్లా,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వైఫల్యాలపై సమరభేరి..

- వారంపాటు నియోజవర్గ వ్యాప్తంగా నిరసనలు..
- మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి పిలుపు





**హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 ప్రజాజ్యోతి :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ఎన్నికల హామీల అమలులో ఘోరంగా విఫలమైందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్యాన్ని ఎండగట్టేందుకు బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా వారంపాటు నిరసన కార్యక్రమాలు చేపట్టనుందని తెలిపారు. మంగళవారం హన్మకొండలోని తన క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశమైన ధర్మారెడ్డి.. ప్రభుత్వ వైఫల్యాలపై 2న చార్జ్‌షీట్ విడుదల చేసి నియోజకవర్గాల్లో ధర్నాలు, 3న రైతు సదస్సులు, 5న యూత్ ర్యాలీలు, 6న సింగరేణి మైన్స్ వద్ద నిరసనలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 'కాంగ్రెస్ బాకీ కార్డులు'ను ఇంటింటికీ పంపిణీ చేసి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తుచేస్తామని పేర్కొన్నారు. రైతు, యువత, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ల పేరుతో కాంగ్రెస్ ప్రజలను మభ్యపెట్టిందని ఆరోపించారు. రైతులకు యూరియా కొరత, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు రూ.4 వేల పింఛన్ హామీ అమలు కాకపోవడం వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

కేసీఆర్ హయాంలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు సాగిందని, కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సంక్షోభంలోకి నెట్టబడిందని ధర్మారెడ్డి విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్ష నేతలపై కక్షసాధింపు ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజలకు సమాధానం చెప్పే వరకు బీఆర్ఎస్ ప్రజాపోరాటం కొనసాగుతుందని చల్లా ధర్మారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సీ.పీ.ఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి





**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 1 :** ఉద్యోగుల జే.ఏ.సీ చైర్మన్ లచ్చిరెడ్డి పిలుపు మేరకు సెప్టెంబర్ 1వ తేదీని "సీపీఎస్ విద్రోహ దినం"గా పాటిస్తూ, సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా మంగళవారం రోజున తహశీల్దార్,ఆర్.డి.ఓ కార్యాలయాల ముందు మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మరియు రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయాల ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా టిజిఆర్ఎస్ఏ జిల్లా మహిళా అధ్యక్షురాలు అంజలిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామస్వామి మాట్లాడుతూ, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని ప్రస్తుత ప్రభుత్వం తన మ్యానిఫెస్టోలో పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు.ఉద్యోగులందరిలో ఎలాంటి అసమానతలు లేకుండా సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని జిల్లా ఉద్యోగుల పక్షాన ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో జి.పి.ఓల అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బండి శ్రీనివాస్, జిల్లా జిపిఓల సంఘం అధ్యక్షుడు బందెల జితేందర్, ప్రధాన కార్యదర్శి ఇనిగాల కృష్ణమూర్తి, మండల జిపిఓల సంఘం అధ్యక్షుడు కుర్రె కుమార్, ఆర్.డి.ఓ మరియు తహశీల్దార్ కార్యాలయాల సిబ్బంది, జిపిఓలు, వి.ఆర్.ఏలు తదితరులు పాల్గొన్నారు.

## పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలి

హసన్‌పర్తిలో ఉద్యోగుల నిరసన




**హసన్‌పర్తి, సెప్టెంబరు 1 (ప్రజాజ్యోతి) :** పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించి, నూతన పింఛను విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హసన్‌పర్తి మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు నిరసన చేపట్టారు. కేంద్ర, రాష్ట్ర ఉద్యోగ సంఘాల పిలుపు మేరకు సెప్టెంబరు 1ని పింఛను విద్రోహ దినంగా పాటిస్తూ ధర్నా నిర్వహించారు.ఉద్యోగుల న్యాయపరమైన హక్కుగా ఉన్న పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని ఈ సంద ర్భంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుమనవాణి, ఏఈపీఆర్ వెంకటేశ్వర్లు, గ్రామీణ నీటిసరఫ రాల శాఖకు చెందిన అనిల్, సీనియర్ సహాయకుడు వెంక ట్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శుల జిల్లా అధ్యక్షుడు జనగాని అశోక్, గౌరవ అధ్యక్షుడు వెంకన్న, మండల అధ్యక్షుడు యాదగిరి, మండల కార్యదర్శులు హరిత, భార్గవి, హేమ లత, రవీందర్, సృజన, ప్రశాంతి, చైతన్య, అనూష, ఉపాధి హామీ పథకం సహాయ ప్రాజెక్టు అధికారి విజయలక్ష్మి, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటు బ్యాంకు రాజకీయాలతోనే విమోచన దినోత్సవాన్ని విస్మరిస్తున్నారు

- మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు
- రామచంద్రరావు ర్యాలీని విజయవంతం చేయాలి




**పరకాల, సెప్టెంబర్ 01, (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలతో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకుండా విస్మరిస్తున్నాయని బీజేపీ జాతీయ కౌన్సిల్ నెంబర్, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సెప్టెంబరు 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు.మంగళవారం పరకాలలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మార్తినేని ధర్మారావు మాట్లాడారు.

సెప్టెంబరు 2న బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు కాజీపేట నుంచి ర్యాలీగా పరకాలకు చేరుకుని, తెలంగాణ విమోచన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అమరవీరుల కుటుంబ సభ్యులు, ప్రజలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయాలని సాగిన పోరాటంలో పరకాల ప్రాంతానికి చెందిన పలువురు ప్రాణత్యాగం చేశారని ధర్మారావు పేర్కొన్నారు. 1947 సెప్టెంబరు 2న పరకాలలో జాతీయ జెండా ఎగురవేసేందుకు వివిధ గ్రామాల నుంచి ప్రజలు తరలిరాగా, రజాకార్లు జరిపిన కాల్పులు, లాఠీచార్జిలో పలువురు ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. అనంతరం 1948 సెప్టెంబరు 17న తెలంగాణ ప్రాంతం రజాకార్ల పాలన నుంచి విముక్తి పొందిందని తెలిపారు.


అమరవీరుల జ్ఞాపకార్థం పరకాల నడిబొడ్డున నిర్మించిన అమరధామం నాటి పోరాట చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తోంద న్నారు. రజాకార్ల దౌర్జన్యాలను ప్రతిబింబించే శిల్పాలు నాటి ఘటనలను నేటి తరానికి గుర్తుచేస్తున్నాయని తెలిపారు.

డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రావు పద్మ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సెప్టెంబరు 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహిస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో ఆర్‌పీ జయంత్‌లాల్ దేవునూరి మేఘనాథ్, పరకాల కౌన్సిలర్ కుక్కల విజయ్‌కుమార్, బెజ్జంకి పూర్ణచారి, కచం గురుప్రసాద్, గుజ్జ సత్యనారాయణ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్‌రెడ్డి, పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శులు సంగా పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నరేష్, దంచనాల కిరణ్, జిల్లా నాయకులు దగ్గు విజేందర్‌రావు, మార్తా రాజభద్రయ్య, కోలనుపాక భద్రయ్య, బాసాని సాంబరాజు, ఓబీసీ అధ్యక్షుడు పైండ్ల రంజిత్, మెంతుల సురేష్, చెందు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అయిత వీరస్వామి అనారోగ్యంతో మృతి

- కుటుంబ సభ్యులను పరామర్శించి 3500 ఆర్థిక సహాయం
- బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్
- చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి సెప్టెంబర్ 01, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పేరికేడు గ్రామంలో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఐత విరస్వామి ఇటీవల అనారోగ్యంతో మరణించంగా విషయం తెలిసికొని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వారి కుటుంబానిని పరామర్శించి ఫౌండేషన్ తరపున 3,500 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి..ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల నాయకులు లేతకుల రంగారెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, చందు రాము, సంకినేని ఎల్లస్వామి, పెద్దొటా శివ స్థానిక నాయకులు అయిన బండి రాజబాబు, నిమ్మల మధు, ఐత వెంకన్న, వెలుపుల కుమార్, తాటికయాల మహేందర్, గారే కిషన్, మంచాల రాకేష్, కొండా సాయి తదితరులు పాల్గొన్నారు.

# కేతేపల్లిలో బీజేపీ నాయకుల అరెస్ట్‌పై ఆ పార్టీ నేతల ఆగ్రహం



**కేతేపల్లి, సెప్టెంబర్ 1 ప్రజాజ్యోతి :** బీజేపీ నాయకు లను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయించిం దని ఆ పార్టీ నేతలు ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర కార్యాల యం, జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేశారని పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయకుండా బీజేపీ నాయకులను మాత్రమే అరెస్ట్ చేయడం పోలీసుల వైఖరిని ప్రశ్నించారు. కాంగ్రెస్ గూండాయిజాన్ని ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని పిట్టల వెంకట్, అయితగోని అనిత, తాడోజు నరసింహాచారి, ఇరగదిండ్ల పద్మ అన్నారు.

# దేవరకొండ పట్టణంలో నిరుపేద విద్యార్థికి యూపీఎస్సీ పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకుడు వడ్త్య రమేష్





**దేవరకొండ, సెప్టెంబర్ 01, (ప్రజా జ్యోతి) :** దేవరకొండ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు వడ్త్య రమేష్ గారు విద్యార్థుల ఉన్నత చదువులకు తమ వంతు అండగా నిలుస్తూ మరోసారి తమ ఉదారతను చాటుకున్నారు. దేవరకొండ పట్టణానికి చెందిన మహమ్మద్ అతిక్ కుమారుడు యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విషయం తెలుసుకున్న వడ్త్య రమేష్ అతనికి అవసరమైన ఖరీదైన పాఠ్యపుస్తకాలను అందించారు. దేవరకొండలోని వడ్త్య రమేష్ నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థికి పుస్తకాలను అందజేసి, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదన్నదే తమ సంకల్పమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు మరియు పట్టణ ప్రముఖులు పలువురు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తక్షణమే యూనిఫామ్స్ పంపిణీ చేయాలి

### బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్



**దేవరకొండ, సెప్టెంబర్ 01, (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు తక్షణమే యూనిఫామ్స్ అందించాలని బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం దేవరకొండ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బొడ్డుపల్లి కృష్ణ మాట్లాడుతూ.. విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ నేటికీ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్స్ అందించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే విద్యార్థులకు దుస్తులు అందించాల్సి ఉండగా, ఇంతకాలం ఆలస్యం చేయడం బాధాకరమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులే ఎక్కువగా చదువుకుంటున్నారని, వారికి అవసరమైన వస్తువులను సకాలంలో అందించాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. యూనిఫామ్స్ పంపిణీ చేయకపోవడం వల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి, విద్యార్థులందరికీ వెంటనే యూనిఫామ్స్ పంపిణీ చేయాలని, వారి సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు.

# మల్లయ్య యాదవ్ తక్షణమే క్షమాపణ చెప్పాలి

### - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర్ల కోటయ్య



**మునగాల సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** కోదాడ అభివృద్ధి ప్రదాత ఉత్తమ్ పద్మావతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ తక్షణమే క్షమాపణ చెప్పాలని మండల పార్టీ అధ్యక్షులు కాసర్ల కోటయ్య డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే సామెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కోదాడ లో జరిగిన కనకమ్మ డబ్బా కొట్టు వ్యవహారంలో మల్లయ్య వ్యవహరించిన తీరును ఆయన వ్యతిరేకించారు. కోదాడ మరియు హుజూర్నగర్ అభివృద్ధి ప్రదాతలు ఉత్తంకుమార్ రెడ్డి దంపతులను విమర్శించే స్థాయి మల్లయ్య యాదవ్ కు లేదని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అభివృద్ధి చూసి ఓర్వలేక డబ్బా కొట్టు వ్యవహారాన్ని అడ్డుపెట్టుకొని చిల్లర రాజకీయాలు చేస్తున్నటువంటి మల్లయ్య యాదవ్ కు గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారని, మరల ఇలాంటి విమర్శలకు పాల్పడితే కోదాడ నియోజకవర్గంలో ప్రజలు తిరుగుబాటు చేస్తారని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, బత్తిని లక్ష్మీనారాయణ మరియు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాయి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మండ శీను, భాష, నాగయ్య, వెంకన్న, చిన్న, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సామెల్



**తుంగతుర్తి, సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి) :** తుంగతుర్తి నియోజకవర్గంలోని నూతనకల్, మద్దిరాల మండలాలకు చెందిన సీలింగ్ భూముల రైతులకు భూమి పట్టాలు పంపిణీ చేయడంపై తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

గత శనివారం నూతనకల్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి రెవెన్యూ శాఖ మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అర్హులైన రైతులకు భూమి పట్టాలను పంపిణీ చేశారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సీలింగ్ భూముల సమస్యకు పరిష్కారం లభించడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమైంది.

ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో మంత్రి చాంబర్‌లో ఎమ్మెల్యే సామెల్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గ రైతుల దీర్ఘకాలిక భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

నూతనకల్, మద్దిరాల మండలాల్లో సీలింగ్ భూములపై ఆధారపడి జీవిస్తున్న అర్హులైన రైతులకు భూ హక్కులు కల్పించడం ద్వారా వారికి భరోసా కల్పించారని ఎమ్మెల్యే తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

# ప్రశ్నిస్తే దాడులా..? ఇది హేయమైన చర్య : కత్తుల నరేష్

### - బీజేపీ కార్యాలయాలు, నాయకుల ఇళ్లపై దాడులను సహించేది లేదు
### - ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పాలి.. దాడులు కాదు



**తుంగతుర్తి, సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి) :** ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష పార్టీలపై దాడులకు పాల్పడటం హేయమైన చర్య అని బీజేపీ పార్టీ సూర్యాపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంపై, నల్లగొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడాన్ని మంగళవారం ఆయన తీవ్రంగా ఖండించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, 22-ఎ భూముల వ్యవహారంలో చోటుచేసుకున్న అక్రమాలపై బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుండటంతో ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకే కాంగ్రెస్ నాయకులు విధ్వంసకర రాజకీయాలకు తెరలేపుతున్నారని నరేష్ ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం, దాడులతో గొంతు నొక్కే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు.

రాష్ట్రంలో ప్రజా సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. బీజేపీ కార్యాలయాలు, నాయకుల ఇళ్లపైకి వచ్చి దాడులకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కాంగ్రెస్ నాయకులను కత్తుల నరేష్ హెచ్చరించారు.

బీజేపీకి ప్రజల్లో రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ కార్యకర్తలు దాడులకు దిగుతున్నారని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో విమర్శలు, ప్రశ్నలు సహజమని, వాటికి రాజకీయంగా సమాధానం చెప్పాలే తప్ప భౌతిక దాడులకు పాల్పడటం సరికాదని అన్నారు. వెంటనే దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నరేష్ డిమాండ్ చేశారు.

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం.. నేడు బీఆర్ఎస్ ధర్నా

### బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలిరావాలి : తాటికొండ సీతయ్య



**తుంగతుర్తి, సెప్టెంబర్ 1, (ప్రజాజ్యోతి) :** తెలం గాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ సెప్టెంబర్ 2న తుంగతుర్తిలో నిర్వహించనున్న నియోజ కవర్గస్థాయి నిరసన ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. తుంగతుర్తి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహిం చిన సమావేశంలో సీతయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంద న్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దగా పాలన సాగిస్తోందని ఆరోపించారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతు బీమా వంటి పథకాల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరితో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా మహిళలు, రైతులు ప్రభుత్వ తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

సెప్టెంబర్ 2న తుంగతుర్తిలో జరిగే నిరసన ధర్నాకు మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్, శ్రీమతి గుజ్జ దీపిక యుగంధర్ రావు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీతయ్య కోరారు.

ఈ సమావేశంలో నాయకులు గుండగాని రాములు గౌడ్, సర్పంచులు మేడదుల రమేష్, మాతంగి వెంకటమ్మ, కరుణాకర్, గుడిపాటి వీరయ్య, గోపగాని రమేష్, మల్లెపాక రాములు, మాజీ సర్పంచ్ విరోజీ నాయక్, పూర్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర కార్యాలయం, జిల్లా అధ్యక్షుడి ఇంటిపై దాడులను ఖండిస్తున్నాం



**శాలిగౌరారం సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి :** నాంపల్లి: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంపై, నల్లగొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ జమ్ము రమేష్ అన్నారు.

నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడిని నిరసిస్తూ నల్లగొండలో మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసిన అనంతరం, కాంగ్రెస్ నాయకులు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై దాడి చేసి ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేయడంతో పాటు ఆయన తల్లిపై దాడికి పాల్పడటం అమానుషమని ఆరోపించారు. పోలీసుల సమక్షంలోనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితికి నిదర్శనమన్నారు.

అధికారంలో ఉన్నామనే అహంకారంతో ప్రతిపక్ష నాయకులు, పార్టీ కార్యాలయాలపై దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. దాడులకు పాల్పడిన వారిని గుర్తించి వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజలు ఈ ఘటనలను గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.



ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు బోడ రాజు, అయితగోని గణేష్, రెబ్బ ఉమేష్, చిప్పలపల్లి అంజయ్య, గంట యాదగిరి, ఆకుల రవి తదితరులు పాల్గొని బీజేపీ రాష్ట్ర కార్యాలయం, నల్లగొండ జిల్లా అధ్యక్షుడి ఇంటిపై జరిగిన దాడులను ఖండించారు.

# బీఆర్ఎస్ పదేళ్ల వైఫల్యాలు.. కాంగ్రెస్ వెయ్యి రోజుల ప్రజాపాలనకు సాక్ష్యాలు

### బీఆర్ఎస్ అబద్ధాల ప్రచారాన్ని ప్రజలు నమ్మరు : రేగటి రవి గౌడ్



**తుంగతుర్తి, సెప్టెంబర్ 1, (ప్రజాజ్యోతి) :** పదేళ్ల బిఆర్ఎస్ పార్టీ పాలన కంటే వెయ్యి రోజుల ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ పాలన నయమనీ కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ అధ్యక్షుడు రేగటి రవి గౌడ్ అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ... బిఆర్ఎస్ పదేళ్ల వైఫల్యాలే కాంగ్రెస్ వెయ్యి రోజుల ప్రజాపాలనకు సాక్ష్యాలన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో అధికారం ఒకే వ్యక్తి, ఒక కుటుంబం చేతుల్లో కేంద్రీకృతమై ప్రజాస్వామ్య వ్యవస్థలు బలహీనపడ్డాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజాపాలనను ప్రజల చెంతకు చేర్చిన ఘనత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వానిదని అన్నారు. వెయ్యి రోజుల ప్రజా పాలనపై రాష్ట్రంలోని ఏ ఇంటికి వెళ్లినా, ఏ ఆడ బిడ్డను, ఏ రైతును అడిగినా చెబుతారని అన్నారు. వెయ్యి రోజుల ప్రభుత్వం ఏం చేసిందంటూ బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మ వద్దని అన్నారు. వాళ్లకు కళ్లుండి కనబడడంలేదా? చెవు లుండి వినబడడంలేదా?" అని బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. వెయ్యి రోజుల పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాభిమానం పొందారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన పదేళ్ల పాలనలో సామాన్య ప్రజల గొంతుక కు విలువ లేకుండా పోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభు త్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకా లను తీసుకువచ్చి ప్రజాదరణ పొందిందని అన్నారు. బీఆర్ఎస్ తన 10 ఏళ్ల వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడా నికే, ప్రభుత్వంపై బురద జల్లేందుకు ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా ఇలాంటి అసత్య ప్రచారాలు మాని రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వానికి సహకరించాలని హితువు పలికారు.

# ముక్తాపూర్‌లో ఉచిత వైద్య భరోసా!

### 200 మందికి ఉచిత పరీక్షలు.. మందుల పంపిణీ





**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి) :** మున్సిపాలిటీలోని ముక్తాపూర్‌లోని మొదటి, రెండో వార్డుల్లో హైదరాబాద్‌కు చెందిన నిమి హాస్పిటల్ ఆధ్వ ర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమాన్ని వార్డు కౌన్సిలర్లు శ్రీరాం మంజుల లింగస్వామి, కొండమడుగు ఎల్లస్వామి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ,

ప్రజల ఆరోగ్య పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రజలు ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటిక ప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా వార్డుల అభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన కార్యక్రమాలను నిర్వహిం చేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మందికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్ష లతో పాటు సాధారణ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వ హించారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజాపాలన







- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్
- దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో 10 పడకలకు డయాలసిస్ కేంద్రం విస్తరణ
- స్థానికంగానే 'సదరం' క్యాంపు, నూతన అంబులెన్స్ ప్రారంభం
- త్వరలోనే దేవరకొండలో వాహనాల రిజిస్ట్రేషన్ సేవలు, ఇంటిగ్రేటెడ్ మండల కార్యాలయాలు

**దేవరకొండ, సెప్టెంబర్ 01, (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ సేవను ప్రజల వద్దకు చేర్చడమే కాంగ్రెస్ ప్రజా పాలన ముఖ్య ధ్యేయమని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ కలిసి ఆయన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. గతంలో ఆసుపత్రిలో 5 పడకల సామర్థ్యంతో ఉన్న డయాలసిస్ కేంద్రాన్ని 10 పడకలకు విస్తరించి, ఆధునిక వైద్య పరికరాలు, మౌలిక వసతులతో ప్రజా సేవకు అంకితం చేశారు. అదేవిధంగా అత్యవసర సేవల కోసం నూతన అంబులెన్స్‌ను, దివ్యాంగుల సౌకర్యార్థం సదరం క్యాంపును ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ.. కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి ప్రజలు డయాలసిస్ కోసం నల్గొండ లేదా హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లి ఆర్థికంగా నష్టపోకూడదనే ఉద్దేశంతోనే ఈ పడకల సంఖ్యను పెంచినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయి వసతులు కల్పిస్తూ, ఉచితంగా నాణ్యమైన వైద్యం అందిస్తోందని స్పష్టం చేశారు. దివ్యాంగులు సర్టిఫికెట్ల కోసం ఇకపై ఇబ్బందులు పడకుండా దేవరకొండలోనే సదరం సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. త్వరలో మరిన్ని సేవలు నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం త్వరలోనే దేవరకొండలోనే వాహనాల రిజిస్ట్రేషన్ సేవలను అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. అలాగే కొత్తగా ఏర్పడిన మండలాల్లో పాలనను సులభతరం చేసేందుకు ఇంటిగ్రేటెడ్ మండల కార్యాలయాల సముదాయాలను నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్‌తో పాటు డి ఎం హెచ్ ఓ, ఆర్డీవో, ఆసుపత్రి వైద్యాధికారులు, వైద్య సిబ్బంది మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## ఇందల్వాయి తాండలో 10 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు





**ఇందల్వాయి: ( ప్రజా జ్యోతి) సెప్టెంబర్. 1** .ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి తాండ గ్రామపంచాయతీ పరిధిలోని పేద, నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసింది. ఇందులో భాగంగా 10 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల సాంక్షన్ మంజూరైనట్లు గ్రామ సర్పంచ్ సుదర్శన్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుదర్శన్ నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా తాండలోని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయడం జరిగిందన్నారు. మంజూరైన ఇళ్లకు ఈరోజు ముగ్గు పోయడం జరిగింది గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని చెప్పారు. వృద్ధులకు పింఛన్లు, అనాథలు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం సహకారంతో ఇందల్వాయి తాండ గ్రామపంచాయతీని అభివృద్ధిలో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల యొక్క పేరు దివ్య. సంతోష్ గంగారాం బాధావత్ కుమార్ సురేందర్.ఉప సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ, కారోబార్, వీడీసీ సభ్యులు, తాండ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఏఐయుకెఎస్ ఆర్మూర్ డివిజన్ ప్రధానకార్యదర్శిగా రిక్క దామోదర్





**సిరికొండ, ప్రజా జ్యోతి 1** సిరికొండ మండలానికి చెందినరిక్కా దామోదర్ ను అఖిల భారత ఐక్య రైతుసంఘం (ఏఐయుకెఎస్) ఆర్మూర్ డివిజన్ ప్రధానకార్యదర్శిగా రిక్క దామోదర్ ను డివిజన్ ఉపాధ్యక్షులు ఎం నారగౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టుగా అఖిల భారత ఐక్య రైతుసంఘం (ఏఐయుకెఎస్) జిల్లా కోశాధికారి ఎం లింబాద్రి మంగళవారం నాడు ఒక పత్రిక ప్రకటన ధ్వారా తెలిపారు. సిరికొండ మండలం లోని రావుట్ల గ్రామానికి చెందిన రిక్క దామోదర్ నుకమ్మర్ పల్లిలో జరిగిన జనరల్ కౌన్సిల్ లో ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టుగా ఆయన పేర్కొన్నారు. కామ్రేడ్ రిక్క దామోదర్, పిడిఎస్ విద్యార్థి సంఘం లో సుధీర్ఘంగా పని చేశారని, ఆతరువాత పి వై ఎల్ యువజన సంఘంలో పని చేశారు అన్నారు. సిపిఐ (యంఎల్ ) మాస్ లైన్ పార్టీ సీనియర్ నాయకులు గా పని చేసిన అనుభవం ఉన్నందున అఖిలభారత ఐక్యరైతు సంఘం (ఏఐయుకెఎస్)లో డివిజన్ ప్రధాన కార్యదర్శి గా ఎన్నుకున్నారు అన్నారు. సిరికొండ మండలం లోని గడ్కోల్ గ్రామానికి చెందిన ఎం నారగౌడ్ ను, ఆర్మూర్ డివిజన్ ఉపాధ్యక్షులుగా ఏన్నుకున్నారన్నారు. ఎం నారగౌడ్ సిపిఐ ( యల్ ) మాస్ లైన్ సీనియర్ గా సేవలు అందించారని, గత 20ఏళ్లుగా రైతంగా పోరాటల్లో కీలకంగా పని చేసినందు ఆయన ఉపాధ్యక్షులు గా ఎన్నుకున్నారు. డివిజన్ కమిటీ సభ్యుడిగా బట్టు సర్పంచ్ సాయులు ఎన్నుకున్నట్టు గా ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

## వైకల్యాన్ని మరిచి ఉన్నంతంగా చదువుకోవాలి

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా ఆర్ భూపతి రెడ్డి
- లూయిస్ బ్రైలీ సేవలు.. అంధులకు గొప్ప వరం
- స్నేహ సొసైటీ ప్రత్యేక పాఠశాల తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే





**నిజామాబాద్ రూరల్, ప్రజా జ్యోతి 1** నిజామాబాద్ రూరల్ లోని తారక రామ్ నగర్ లో స్నేహ సొసైటీ ప్రత్యేక పాఠశాలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం కోల్పోవడమే అసలైన అంధత్వమని, ఆత్మవిశ్వాసంతో వైకల్యాన్ని సైతం జయించవచ్చని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి అన్నారు. తారక రామ్ నగర్‌లోని స్నేహ సొసైటీ ప్రత్యేక పాఠశాల నూతనంగా నిర్మించిన తరగతి గదుల భవన సముదాయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంధుల విద్యాభ్యాసానికి బ్రెయిలీ లిపిని అందించిన లూయిస్ బ్రెయిలీ సేవలను ఎమ్మెల్యే స్మరించుకున్నారు. అనంతరం ప్రత్యేక పాఠశాలలో విద్యార్థులు అభ్యసిస్తున్న తీరును పరిశీలించడంతో పాటు, వారికి అందిస్తున్న బోధనోపకరణాలను పరిశీలించారు. పాఠశాలలోని విద్యా కార్యక్రమాలు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి మాట్లాడుతూ.. లూయిస్ బ్రెయిలీ మహానుభావుడి కృషి ఫలితంగా నేడు దృష్టిలోపం ఉన్నవారు బ్రెయిలీ లిపి ద్వారా విద్యను సులువుగా అభ్యసించగలుగుతున్నారని అన్నారు. అంధుల విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ప్రత్యేక పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయుల పాత్రను ఎమ్మెల్యే అభినందించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ వారికి మెరుగైన విద్య అందించేందుకు సిబ్బంది చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. పిల్లలందరూ తమ వైకల్యాన్ని మరిచి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ గొప్పగా చదువుకోవాలని ఆకాంక్షించారు. స్నేహ సొసైటీ ప్రతినిధులు సిద్దయ్యతో పాటు ఉపాధ్యాయులు గంగారం, విజయానంద్, దయానంద్, ఇతర సిబ్బందిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. సంస్థ ప్రతినిధులు కోరిన విన్నపాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రత్యేక పాఠశాలకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అవసరమైన వసతులు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ చర్యలతో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరుగుతున్నాయని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం, యూనిఫారాలు తదితర సౌకర్యాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణాన్ని చేపడుతున్నామని వెల్లడించారు. ప్రతి మండలానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. విద్యపై ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని కేవలం ఖర్చుగా కాకుండా భవిష్యత్ తరాల అభివృద్ధికి చేసే పెట్టుబడిగా భావిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థులకు మెరుగైన వాతావరణం, నాణ్యమైన విద్య, అవసరమైన మౌలిక వసతులు అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమం అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డిని ఘనంగా సన్మానించారు. అదే విధంగా ప్రత్యేక పాఠశాలలో సేవలందిస్తున్న సిబ్బంది, ఉపాధ్యాయులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమృతాపూర్ గంగాధర్, ఉమ్మాజి నరేష్, జనార్దన్, మోహన్, జలందర్, నరేందర్, హన్మండ్లు,నారాయణ, స్నేహ సొసైటీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉద్యోగుల నిరసన

**డోంగ్లి సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి)** సీపీఎస్ రద్దు చేసి, ఓపీఎస్ను పునరుద్దరించాలనీ, పెండింగ్లో ఉన్న పీఆర్సీ, డీఏలను వెంటనే ఉద్యోగుల ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేస్తూ.. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో మంగళవారం ఉద్యోగులు తహశీల్దార్ కార్యాయం ఎదుట ధర్నా చేపట్టారు. ప్రభుత్వం ఉద్యోగులకు ఎన్నకల మానిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు రవికుమార్ మాట్లాడుతూ.. సీపీఎస్ ను రద్దుచేసి, ఉద్యోగుల భవిష్యత్తుకు భద్రత కల్పించే ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 1వ పిఆర్సి ప్రకటనను వెంటనే అమలు చేయాలనీ, పెండిండ్ డీఏలను వడ్డీతో సహా చెల్లించాలని కోరారు. ఉద్యోగుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరిని వీడాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మద్నూర్ మండల నాయబ్ తహశీల్దార్ లు ఖలీద్, శివ రామకృష్ణ, గిర్దావర్,మురళిధర్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది బాలరాజు, కావేరి, ప్రవీణ్, దశరథ్, జిపిఓ ల మండల అధ్యక్షులు సత్యం, నాయకులు సంతోష్, బాబు, సురేష్, నర్సింలు, రంజిత్, సంగమ్మ, మండల రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.





## అల్లీపూర్ ఎస్ఆర్ హాస్పిటల్‌లో ప్రత్యేక వైద్య పరీక్షల ఆఫర్

- రూ.1,100 విలువైన హెచ్‌బీఏ1సీ, టీఎస్‌హెచ్, క్రియేటినిన్ పరీక్షలు రూ.300కే. తొలి 30 మందికి మాత్రమే




**జహీరాబాద్, సెప్టెంబర్ 01 ( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని అల్లీపూర్‌లో ఎంఆర్ హెచ్ఎస్ పాఠశాల ఎదురుగా ఉన్న ఎస్ఆర్ హాస్పిటల్‌లో ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రత్యేక వైద్య పరీక్షల ఆఫర్‌ను నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 3వ తేదీ గురువారం సాధారణంగా రూ.1,100 ఖర్చయ్యే హెచ్‌బీఏ1సీ, టీఎస్‌హెచ్, క్రియేటినిన్ పరీక్షలను కేవలం రూ.300కే అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక ఆఫర్ మొదటి 30 మంది సభ్యులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. అదేవిధంగా ప్రతి నెల మొదటి గురువారం ఉచిత వైద్య సంప్రదింపులతో పాటు ఎఫ్‌బీఎస్, పీపీబీఎస్, ఆర్‌బీఎస్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పరీక్షలు చేయించుకునేందుకు వచ్చే వారు ఉదయం 7.30 నుంచి 8 గంటల మధ్య ఎలాంటి ఆహారం తీసుకోకుండా ఆస్పత్రికి రావాలని సూచించారు. ముందస్తు బుకింగ్ కోసం 9177146472, 9148843108 నంబర్లలో సంప్రదించాలని కోరారు. అల్లీపూర్ లోని ఎంఆర్‌హెచ్ఎస్ పాఠశాల ఎదురుగా ఉన్న ఎస్ఆర్ హాస్పిటల్‌ను నేరుగా సంప్రదించి కూడా వివరాలు తెలుసుకోవచ్చని ఆస్పత్రి నిర్వాహకులు తెలిపారు.



## పిఆర్టియు మహా ధర్నాలో పాల్గొన్న రాయికోడ్ శ్రేణులు



**రాయికోడ్ సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి):** పిఆర్టియు టిఎస్ ఆధ్వర్యంలో ఇందిర పార్క్ వద్ద నిర్వహించిన మహాధర్నా కార్యక్రమానికి రాయికొడ్ మండల నుండి పిఆర్టియు సభ్యులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు.గౌరవ ఎమ్మెల్సీ శ్రీ పింగళి శ్రీపాల్ రెడ్డి అధ్యక్షతన ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సి అమలు, సిపిఎస్ రద్దు,పెండింగ్ డిఎ లు మరియు పెండింగ్ బిల్లులు మంజూరు మొదలగు సమస్యల సాధన కొరకు నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి మండల పిఆర్ టియు అధ్యక్షులు యాదవులు ,అసోసియేట్ అధ్యక్షులు విజయకుమార్, కార్యదర్శి పండురంగారెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రకాష్ రావు ఆధ్వర్యంలో మండలంలోని ఉపాధ్యాయులు,శివకుమార్ ప్రతాప్, మల్లేశం, ధనరాజ్, బాలరాజు, వినోద్, శ్రీహరి, అవినాష్, సురేష్, డేవిడ్ మచెందర్, సుందర్, అంజయ్య, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలి

- ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఫౌండేషన్ శిక్షణను సద్వినియోగం చేసుకుని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్






**సంగారెడ్డి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 01:-**పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు కష్టపడి చదువుతూ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాలను తప్పకుండా సాధించగలరని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత శిక్షణ, స్టడీ మెటీరియల్, ఇతర సదుపాయాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దుకోవాలని ఆయన సూచించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి బీసీ స్టడీ సర్కిల్‌లో గ్రూప్–1, గ్రూప్–2, గ్రూప్–3, గ్రూప్–4, ఆర్ఆర్‌బీ, బ్యాంకింగ్, పోలీస్ తదితర పోటీ పరీక్షలకు సంబంధించి ఐదు నెలల ఉచిత ఫౌండేషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పొందుతున్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి పోటీ పరీక్షకు పెద్ద సంఖ్యలో అభ్యర్థులు పోటీ పడుతున్నారని, అందువల్ల పోటీని చూసి నిరుత్సాహపడకుండా వంద శాతం శ్రమ, ఏకాగ్రత, పట్టుదలతో లక్ష్యం దిశగా ముందుకు సాగాలని సూచించారు. పోటీ పరీక్షలకు అవసరమైన నాలెడ్జ్‌ను పెంపొందించుకోవడంతో పాటు ప్రతిరోజూ నిర్ణీత సమయాన్ని కేటాయించి ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని అన్నారు. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. పట్టుదలతో, ఆత్మవిశ్వాసంతో చదివితే విజయం సాధించడం సాధ్యమే అని కలెక్టర్ విద్యార్థులకు ఉద్బోధించారు. జీవితంలో ప్రతి రంగంలోనూ సమస్యలు, సవాళ్లు ఉంటాయని, వాటిని అధిగమించే మన దృక్పథంపైనే వాటి ప్రభావం ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. సమస్యలను చూసి వెనుకడుగు వేయకుండా వాటిని అవకాశాలుగా మలుచుకుని ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా కష్టపడి చదవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలను సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానిని సాధించే వరకు నిరంతరంగా కృషి చేయాలని, విజయం సాధించాలనే నమ్మకంతో ముందుకు సాగాలని అన్నారు.
అనంతరం కలెక్టర్ బీసీ స్టడీ సర్కిల్‌లోని క్లాస్‌రూమ్‌లు, స్టడీ మెటీరియల్, విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, అధ్యయన వాతావరణాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందేలా చూడాలని, అవసరమైన స్టడీ మెటీరియల్‌ను అందుబాటులో ఉంచాలని, స్టడీ సర్కిల్‌లోని సదుపాయాలను మరింత మెరుగుపరచాలని నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ ఐదు నెలల ఉచిత ఫౌండేషన్ శిక్షణ ద్వారా వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు పరీక్షల విధానం, సిలబస్, ప్రాథమిక అంశాలు, సాధారణ అవగాహన తదితర అంశాల్లో అవసరమైన మార్గదర్శకత్వం లభించనుందని బిసి సంక్షేమ అధికారి జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్, శిక్షకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా ఉద్యోగుల నిరసన



**నారాయణఖేడ్, సెప్టెంబర్ 1, ప్రజాజ్యోతి:** తెలంగాణ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి పిలుపు మేరకు పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మంగళవారం ఉద్యోగ సంఘాల నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల భవిష్యత్ భద్రతకు పాత పెన్షన్ విధానం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ తెలంగాణ ఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షుడు ఎం. మిస్కిన్, తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య నాయకులు కాశినాథ్, అశోక్, జ్ఞానమంజరి, ఎస్టీయూటీఎస్ నాయకుడు జీవన్ రాథోడ్, తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నాయకుడు సాయిలు, తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ నాయకుడు ఈశ్వర్‌తో పాటు ఉద్యోగ సంఘాల నాయకులు దత్తు, రాజు పవార్, రవీందర్, రుక్మారెడ్డి, బాలమణి, పద్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో రైతులకు అవగాహ





**మెదక్ (ప్రజా జ్యోతి)** ప్రజా జ్యోతి/ పెద్ద శంకరంపేట: మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల ప్రత్యేక అధికారి డిఎం సివిల్ సప్లై అధికారి జగదీష్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు ఎరువుల యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు ఇదివరకు కేవలం యూరియా మాత్రమే బుకింగ్ చేసుకునే అవకాశం ఉండేది. ప్రస్తుతం నూతన యాప్ ఖీఖీ ద్వారా యూరియానే కాకుండా కాంప్లెక్స్ ,డి ఏ పి , పొటాష్ తదితర ఎరువులు యాప్ ద్వారానే బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమంలో రైతులకు వీడియోస్ ద్వారా డెమో ద్వారా స్టెప్ బై స్టెప్ చూపించడం జరిగింది రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాల్సి ఉంటుంది అని మండల వ్యవసాయ అధికారి నాగమ్ కృష్ణ వివరించారు అలాగే రైతులకు ప్రతి గ్రామ గ్రామాన ఈ ఎరువుల ఆప్ పై సర్పంచి ఆధ్వర్యంలో తప్పనిసరిగా రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని మండల ప్రత్యేక అధికారి గారు వివరించడం జరిగింది రైతులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా తెలంగాణ ప్రభుత్వము అన్ని చర్యలు తీసుకుంటుంది అలాగే రైతులకు సకాలంలో కూడా ఎరువులు అంది వారికి దిగుబడులు కూడా అధికంగా రావాలి అని మండల ప్రత్యేక అధికారి వివరించడం జరిగింది అలాగే వ్యవసాయం విస్తరణ అధికారులు రైతులకు డెమో ద్వారా వీడియో వి సి ద్వారా రైతులకు క్షుణ్ణంగా వివరించడం జరిగింది ఏమైనా సందేహాలు ఉన్నచో వ్యవసాయ అధికారులను సంప్రదించాలని చెప్పడం జరిగింది కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎస్ జగదీష్ మండల వ్యవసాయ అధికారి నాగమ కృష్ణ విస్తీర్ణ అధికారులు వినీత్ సమరీన్ ,మడిశెట్టిపల్లి పల్లి సర్పంచ్ కుమార్ మక్త లక్ష్మాపూర్ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ భుజరంపల్లి సర్పంచ్ జైపాల్ గౌడ్ మండల రైతులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు కరపత్రం విడుదల



**చేర్యాల,సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి):** వీహెచ్‌పీ ఆవిర్భావ దినోత్సవం, శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు సంబంధించిన కరపత్రాన్ని వీహెచ్‌పీ చేర్యాల శాఖ నాయకులు మంగళవారం శ్రీ లక్ష్మీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సెప్టెంబర్ 4న ఉదయం 9.30 గంటలకు ఆలయంలో ధ్వజావిష్కరణతో వేడుకలు ప్రారంభమవుతాయని తెలిపారు. అనంతరం భగవన్నామ సంకీర్తనతో వైశ్య భవనం వరకు ఊరేగింపు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో పాల్గొనే చిన్నారులకు బహుమతుల ప్రదానం ఉంటుందని తెలిపారు. వేడుకల్లో హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ నాయకులు అయిత సంపత్,అయిత రాజు ఉదయ్ ప్రకాష్,తోడ్పునూరి జగదీష్, చిట్టా నాగరాజు, తడ్క లక్ష్మణ్, పెద్ది రమేష్, కల్కి రమేష్, తాళ్లపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సురభి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి

♦ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి





**చేర్యాల సెప్టెంబర్ 1(ప్రజాజ్యోతి):** సురభి ఆస్పత్రి ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆకునూరు గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 500 మంది శిబిరానికి హాజరై వైద్య పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు పొందారు. ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ...ప్రజల ఆరోగ్యం కోసం సురభి ఆస్పత్రి అందిస్తున్న ఉచిత వైద్య సేవలు అభినందనీయమన్నారు. పంటల సాగులో రసాయనిక ఎరువులు, పురుగుమందుల వినియోగం అధికం కావడం వల్ల అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు. ప్రకృతి సిద్ధమైన ఎరువులతో పండించిన పంటలను తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. సురభి వైద్య బృందం జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్స్, ఈఎన్‌టీ, గైనకాలజీ, ఆప్తమాలజీ తదితర విభాగాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్ము రవి, సురభి పీఆర్వో సూరం పరశు రాములు, వెంకటేశ్వరరావు, వేణుగోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మంజె మల్లేశం, మారేళ్ల భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ బైక్ ర్యాలీ



**కొండపాక సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి ):**–కొండపాక మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి పిలుపు మేరకు వెలికట్ట ఎక్స్‌రోడ్ వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల కనకరాములు, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు వాసరి లింగారావు ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గజ్వేల్ ఎమ్మెల్యే, మాజీ సీఎం కేసీఆర్ ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, యూత్ నాయకులు, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంపై దాడి పిరికిపంద చర్య

♦ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్





**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్1(ప్రజా జ్యోతి):–** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేయడం పిరికిపంద చర్య అని బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ అన్నారు. బిజెపి ఆఫీస్ పై దాడికి నిరసనగా మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి సిద్దిపేట గాంధీ చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బైరి శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న అరాచకానికి,గుండా రాజ్యానికి ఈ దాడి ప్రత్యక్ష నిదర్శనం అన్నారు. పట్టపగలు జాతీయ పార్టీ కార్యాలయంపై దాడి జరుగుతుంటే రాష్ట్ర ఇంటెలిజెన్స్ పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. నల్గొండలో కాంగ్రెస్ శ్రేణుల దాడికి గురైన బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లకుండా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావును అక్రమంగా నిర్బంధించడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ఆ ప్రజాగ్రహం నుండి నిరుద్యోగుల సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికే బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు దాడులకు తెగబడుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ తాటాకు చప్పుళ్లకు బిజెపి భయపడదన్నారు. ప్రజా సమస్యలపై, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై క్షేత్రస్థాయిలో తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట పట్టణ అధ్యక్షులుబాసంగారి వెంకట్,కసనగొట్టు సంతోష్, తుంగ కనకయ్య, గుండ్ల జనార్ధన్, తొడుపునూరి వెంకటేశం, బంధారం కనకరాజు, వెంకట్ రామి రెడ్డి, చెంది సత్యనారాయణ, పుల్లూరు రాజు, యాదగిరి, గందె సంతోష్, పవన్, కమ్మ శ్రీను, సాయిబాబా, శ్రీకాంత్, కరుణాకర్, తాటికొండ శ్రీనివాస్, స్వామి, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ మున్సిపల్ కార్మికుల మహాధర్నా

♦ వేతనాల కోతలను వెంటనే ఆపాలి ♦ బకాయి జీతాలు చెల్లించాలి





**మెదక్ (ప్రజాజ్యోతి)** మెదక్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య, ఇతర విభాగాల మున్సిపల్ కార్మికుల వేతనాల్లో అధికారులు అనవసరంగా కోతలు విధిస్తున్నారని ఆరోపిస్తూ సీఐటీయూ (జ×ఖ), మున్సిపల్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం మెదక్ జిల్లా కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించారు. కార్మికులు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీగా తరలివచ్చి, అధికారుల తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు.

**ప్రధాన డిమాండ్లు**

ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా విధిస్తున్న వేతన కోతలను నిలిపివేయాలి. గత కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలను వెంటనే చెల్లించాలి. ప్రతి నెలా 1వ తేదీనే పూర్తి వేతనాలు చెల్లించాలి. పారిశుధ్య కార్మికులకు రక్షణ పరికరాలు, హెల్త్ కార్డులు, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, పట్టణ ప్రజల పరిశుభ్రత కోసం తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా పనిచేస్తున్న కార్మికుల వేతనాల్లో కోతలు విధించడం అన్యాయమన్నారు. బయోమెట్రిక్ లేదా ఇతర కారణాలతో విధించిన కోతలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వేతన కోతలను తిరిగి చెల్లించకపోతే భవిష్యత్తులో పారిశుధ్య పనులను నిలిపివేసి నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ అధికారులకు అందజేశారు. సమస్యను పరిశీలించి పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో కార్మికులు తాత్కాలికంగా ధర్నాను విరమించారు.

**మున్సిపల్ కార్మికుల డిమాండ్లు**

అకారణంగా విధిస్తున్న వేతన కోతలు నిలిపివేయాలి
పెండింగ్‌లో ఉన్న జీతాల బకాయిలు వెంటనే చెల్లించాలి
ప్రతి నెల 1వ తేదీన పూర్తి జీతాలు ఇవ్వాలి
రక్షణ పరికరాలు, హెల్త్ కార్డులు అందించాలి
ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి
"న్యాయం జరిగే వరకు పోరాటం ఆపేది లేదు!"
వేతన కోతలను వెంటనే వెనక్కి తీసుకోకపోతే పారిశుధ్య పనులు నిలిపివేసి నిరవధిక సమ్మెకు దిగుతామని కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు.

# సీపీఎస్ రద్దు.. పాత పెన్షన్ పునరుద్ధరణే పంతం..

♦ సెప్టెంబరు 1ను పెన్షన్ విద్రోహ దినంగా పాటించిన ఉద్యోగులు

♦ కలెక్టరేట్ ఎదుట జేఏసీ ధర్నా.. హామీ అమలు చేయాలి ♦ ఐకాసా చైర్మన్ దొంత నరేందర్ డిమాండ్




**మెదక్ (ప్రజాజ్యోతి)** నూతన పెన్షన్ విధానాన్ని (సీపీఎస్) రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడమే ఉద్యోగుల జేఏసీ పంతమని మెదక్ జిల్లా ఉద్యోగుల ఐకాసా చైర్మన్ దొంత నరేందర్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో ఉద్యోగుల ఐకాసా ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దొంత నరేందర్ మాట్లాడుతూ.. సెప్టెంబరు 1వ తేదీని ఇప్పటికే లి'పెన్షన్ విద్రోహ దినం'లిగా ప్రకటించామని తెలిపారు. 2004 సెప్టెంబరు 1 తర్వాత ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమితులైన ఉద్యోగులంతా నూతన పెన్షన్ విధానంతో అభద్రతా భావానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎస్ కింద పనిచేసిన ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం, అనారోగ్యంతో మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలు పెన్షన్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నరాని అన్నారు. పెన్షన్ ఉద్యోగుల జన్మహక్కు అని, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు సీపీఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో కలెక్టరేట్ ప్రాంతం మార్మోగింది. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఏవో యూనిస్‌కు అందజేశారు. ధర్నాలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనురాధ, విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగదీష్‌చంద్ర, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్యాంసుందర్, సత్యనారాయణ, నాయకులు కొండల్‌రెడ్డి, రమేష్‌బాబు, నాగరాజుగౌడ్, గోలి కుమార్‌తో పాటు టీజీవో, ఎస్టీయూ, టీపీటీఎఫ్, యూటీఎఫ్, టీఆర్‌టీఎఫ్, టీటీయూ సంఘాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు. టీఎన్జీవో జిల్లా సహాధ్యక్షుడు ఇక్బాల్ పాషా, ఉపాధ్యక్షుడు ఫజులుద్దీన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, క్రీడల కార్యదర్శి గోపాల్, కార్యవర్గ సభ్యులు సతీష్, సలావుద్దీన్, నర్సాపూర్, తూప్రాన్ యూనిట్ల జేఏసీ చైర్మన్లు శేషాచారి, సంతోష్, ఏడుపాయల వనదుర్గ యూనిట్ కార్యదర్శి ప్రశాంత్, క్లాస్ ఫోర్త్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి రిజ్వాన్ అలీ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి సేవలో కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

♦ పొడ్చాన్‌పల్లిలో ఘనంగా పంచమ వార్షికోత్సవం













**మెదక్ (ప్రజాజ్యోతి)** పాపన్నపేట మండలంలోని పొడ్చాన్‌పల్లి గ్రామంలో శ్రీ రేణుక మాత (ఎల్లమ్మ తల్లి) దేవాలయ పంచమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి.తిరుపతిరెడ్డి హాజరయ్యారు. అమ్మవారి కల్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. ఎల్లమ్మ తల్లి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. పంచమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన గౌడ సంఘం నాయకులను అభినందించారు. అనంతరం గౌడ సంఘం నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు గురుమూర్తి గౌడ్, శ్రీనాథ్‌రావు,మెదక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కసిరెడ్డి. మాణిక్యరెడ్డి, కొండల్ రెడ్డి, శ్రీనివాస్, పవిత్రదుర్గయ్య, రఘు.ప్రభుగౌడ్, పాపయ్య, వినయ్ దేవయ్య, దేవరెడ్డి, గోపాల్, లింగం, దుర్గయ్య, యేసులు, కృష్ణ, నరేష్, ప్రశాంత్, నవీన్, శివ, వెంకట్, ముజ్జు, ఇమ్రాన్ గౌడ సంఘ నాయకులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అక్రమ అరెస్టు పిరికిపంద చర్య: రాగి రాములు

♦ బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు



**మెదక్ (ప్రజాజ్యోతి)** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఓవరాక్షన్ చేయడం, అక్రమ అరెస్టులకు పాల్పడటం తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అడుగడుగునా అడ్డుకోవడం, ఎక్కడికి వెళ్లినా అరెస్టులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ పిరికితనానికి నిదర్శనమన్నారు. రెండు రోజుల క్రితం అరెస్టు చేసినా మళ్లీ ఈరోజు హౌస్ అరెస్టు చేయడం ఏ రకమైన ప్రజాపాలన అని ప్రశ్నించారు. అంతేకాకుండా నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుల ఇంటిపై దాడి చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. రాజకీయాలను రాజకీయంగానే ఎదుర్కోవాలని, దమ్ము ధైర్యం ఉంటే ప్రజాక్షేత్రంలో బీజేపీని ఎదుర్కోవాలని సూచించారు. నాయకుల ఇళ్లపై దాడులు చేయడం చేతగాని, పిరికిపంద చర్య అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీజేపీ కార్యకర్తలు చేతులు ముడుచుకుని కూర్చునే పార్టీ కాదని రాగి రాములు హెచ్చరించారు. అయితే బీజేపీకి ఒక క్రమశిక్షణ, ఒక పద్ధతి, ఒక సిద్ధాంతం, ఒక నీతి ఉన్నాయని స్పష్టం చేశారు. కార్యకర్తలకు పార్టీ క్రమశిక్షణ నేర్పిందని, అందుకే ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను, ప్రజల సమస్యలను పట్టించుకోకుండా అరెస్టులు, దాడులు, రాజకీయ కక్ష సాధింపులకే ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. గ్రామాల్లోకి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో తెలుస్తుందన్నారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి, కమిషన్ల ఆరోపణలు వినిపిస్తున్నాయని, ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వం అవినీతి ఆరోపణలకు కేంద్రంగా మారిందని రాగి రాములు ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థుల సమస్యలు, పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలు వంటి కీలక అంశాలపై ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. విద్యార్థులు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్ష నాయకులను అడ్డుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. పోలీసులు కూడా ప్రభుత్వం చెప్పిన ప్రతి పనిని చేయకుండా చట్టం, రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలను దృష్టిలో పెట్టుకుని వ్యవహరించాలని బీజేపీ తరఫున కోరుతున్నామని తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు వెంటనే విడుదల చేయాలని, ఆయనను అక్రమంగా నిర్బంధించినందుకు ప్రభుత్వం బహిరంగంగా క్షమాపణ చెప్పాలని రాగి రాములు డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు, అక్రమ అరెస్టులు ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్య పద్ధతిలో రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతంగా ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా కక్ష సాధింపు రాజకీయాలను విడనాడి ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని రాగి రాములు హితవు పలికారు.

## గౌతాపూర్ నూతన కాలనీలో విద్యుత్ వెలుగులు

- ఇందిరమ్మ ఇళ్లతో సొంతింటి కళ సాకారం
- గ్రామ సర్పంచ్ సుజన
- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జెన్నె నాగప్ప





**తాండూరు సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం గౌతాపూర్ నూతన కాలనీలో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో 12 విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం తో నూతనంగా ఏర్పాటైనా ఇందిరమ్మ కాలనీలో ప్రజలకు ఏవిధమైన ఇబ్బంది కలుగ కుండా ఉండేందుకు నూతనంగా 12 విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ జెన్నె సుజనా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగప్ప చెప్పారు. ఈ సందర్భంగా వారు అలాగే మంచినీటి సమస్య పరిష్కారం కోసం అవసరమైన మేరకు మినీ ట్యాంక్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ కాలనీలో అధిక సంఖ్యలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు మల్ రెడ్డి,మహేష్,వార్డు సభ్యులు స్థానిక ప్రజలు ఉన్నారు.

## వెంకట్ రెడ్డి నగర్ డివిజన్లో విద్యుత్ అధికారులతో బస్తి బాట

- యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్





**ఉప్పల్, సెప్టెంబర్ 1, ప్రజాజ్యోతి :** వినాయక చవితి వేడుకలకు విద్యుత్ వలన ఇబంది కలగకుడ దని అధికారులతో కలి సిబస్తి బాట నిర్వహించిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ శ్రీనివాసపురం, మధుర నగర్ రామ్ శంకర్ నగర్, కామాక్షి పురం, రామ్ రెడ్డి నగర్, వెంకట్ రెడ్డి నగర్ కాలనీలలో పర్యటన,వినాయక చవితి ఉత్సవాలను దృష్టిలో పెట్టుకొని వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల పెద్దలు యువకుల అభ్యర్థన మేరకు యువనాయకుడు ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల విద్యుత్తు అధికారులతో 'బస్తీ బాట' కార్యక్రమం నిర్వహించారు.

మండపాల వద్ద భక్తులకు, నిమజ్జన సమయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కోరారు. ముఖ్యంగా ప్రమాదకరంగా ఉన్న పాత మెయిన్ విద్యుత్ వైర్లు ఏర్పర్చిన స్థానంలో తక్షణమే నూతన కేబుల్ వైర్లను వేయాలని విద్యుత్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో కాలనీవాసులు, అధికారులు ఏఈ మేఘనాథ్ లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ లైన్మెన్ వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు నామ్ రాజి రెడ్డి, మధుర నగర్ కాలనీ అధ్యక్షుడు మానకొండ రెడ్డి ప్రధాన కార్యదర్శి జగదీష్ బాలయ్య,రామ్ రెడ్డి అధ్యక్షులు సత్యనారాయణ వెంకన్న మల్లయ్య అరుణ్ సాయి,రాగి వెంకట్ రెడ్డి రంజిత్ రెడ్డి కృష్ణ గౌడ్ జలంధర్ కిషోర్ భాను శేఖర్ శ్రీను నవీన్ ముదిరాజ్ సునీత నాగ చారి అశోక్ హరీష్ పాషా శివ సాయి శీను భాస్కర్ శ్రీనివాస్ పురం మధుర నగర్ రామ్ శంకర్ నగర్ కామాక్షిపురం రాంరెడ్డి నగర్ కాలనీవాసులు,వెంకట్ రెడ్డి నగర్ కాలనీ వాసులు డివిజన్ నాయకులు, కార్యకర్తలు వర్కింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ నూతన కమిటీ ఏర్పాటు



**ఉప్పల్, సెప్టెంబర్ 1, ప్రజాజ్యోతి :** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి -ఉప్పల్ శాఖ కన్వీనర్ ఆకుల రాకేష్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో ఉప్పల్ శాఖ పూర్తి నూతన కమిటీని ప్రకటించారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి మల్కాజ్‌గిరి పార్లమెంట్ అధికార ప్రతినిధి మార్నేని ఫణీందర్, ఉప్పల్ నియోజకవర్గ కో-కన్వీనర్ ఎలగోని ప్రకాశ్ గౌడ్,ఉప్పల్ శాఖ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సీనియర్ నాయకులు రావుల బాలకృష్ణ గౌడ్,బొంగు రమేష్ గౌడ్,ఉప్పొజు బల్వంత చారి,రెడ్డిగారి దేవేందర్ రెడ్డి ల సూచనలు, మార్గదర్శకత్వంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ కో-కన్వీనర్లుగా బచ్చు శివ కురుమ,ఎర్ర నర్సింగ్,వెంకట్ ముదిరాజ్,కోకా రవి వరుణ్ నియమితులయ్యారు.

ఉప్పల్ శాఖ డివిజన్ ఇన్‌చార్జ్ గా నామ శ్రవణ్ ప్రత్యేకంగా నియమితు లయ్యారు. అదేవిధంగా విభాగాల వారీగా బాధ్యతలను అప్పగిస్తూ ఆర్‌టీఏ శాఖ ఇన్‌చార్జ్‌గా జెన్నీ వెంకటేష్,పోలీస్ శాఖ ఇన్‌చార్జ్ గా నవీన్ గౌడ్,జీహెచ్‌ఎంసీ శాఖ ఇన్‌చార్జ్ గా రావుల అఖిలేష్,న్యాయ సలహాదారు గాజస్వంత్ రెడ్డి,డివిజన్ కో-కోఆర్డినేటర్ గా విజయ్ గౌడ్ హెచ్‌ఎండబ్ల్యూఎస్ ఇన్‌చార్జ్‌గా సతీష్ చారి, విద్యుత్ శాఖ ఇన్‌చార్జ్ గా అంబటి సందీప్, మీడియా ఇన్‌చార్జ్‌గా కొత్తపల్లి శివ, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా వినయ్ కార్యాలయ ఇన్‌చార్జ్ గా మామిండ్ల యశ్వంత్ నియమితు లయ్యారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన యువత పెద్ద ఎత్తున హాజరై నూతన కమిటీకి తమ మద్దతు తెలిపారు. గుండె పునీందర్, అడెపు రమేష్,మట్టె అభిరామ్ రెడ్డి,ఆల్వాల్ బాలు ముదిరాజ్,ఎర్రవంశీ,కప్పనవీన్,వినోద్, బోడిగె విజయ్ గౌడ్, సప్పిడి వివేక్, ఈగ వినయ్, అరుణ్, అభిషేక్, నీలం దీపక్ తదితరులు పాల్గొని తమ సూచనలు, అభిప్రాయాలను తెలియజేశారు.

# విద్యార్థుల్లో చైతన్యం నింపుతున్న షీ టీం







- సబ్‌డివిజన్ ఇన్‌చార్జ్ నర్సిములు
- మహిళల భద్రత, సైబర్ నేరాలు, డ్రగ్స్ నిర్మూలనపై సమగ్ర అవగాహన కార్యక్రమం

**పరిగి/కుల్కచర్ల సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి) :** మహిళలు, బాలికల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ సమాజంలో అవగాహన పెంపొందించేందుకు తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో షీ టీం విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తోందని షీ టీం ఇన్‌చార్జ్ నర్సిములు అన్నారు. మహిళలపై నేరాల నివారణ, సైబర్ మోసాల పట్ల జాగ్రత్తలు, బాల్య వివాహాల నిర్మూలన వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పించడంలో షీ టీం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు మంగళవారం కుల్కచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని జెడ్పీహెచ్‌ఎస్ సాల్వీడ్ పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పరిగి సబ్‌డివిజన్ షీ టీం ఇన్‌చార్జ్ నర్సిములు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కుల్కచర్ల ఎస్సై రమేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, డయల్-112 సేవలు, షీ టీం హెల్ప్‌లైన్-181, సీసీ కెమెరాల ప్రాధాన్యత, బాల్య వివాహాల నిరోధం (1098), బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ అలాగే ఆన్‌లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం, సైబర్ నేరాల ఫిర్యాదు హెల్ప్‌లైన్-1930 తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో వికారాబాద్ కళాబృందం ఇన్‌చార్జ్ అశోక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రాంచందర్, అధ్యాపక బృందం, విద్యార్థులు, షీ టీం సభ్యురాలు శోభ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధిహామీ పథకంతో గ్రామీణ ప్రజలకు ఉపాధి



- జలసిరి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం
- ఇంటికో ఇంకుడు గుంత పొలానికో పంట కుంటా నినాదంతో ముందుకు
- గ్రామ సర్పంచ్ సుజనా
- జాతీయ ఉపాధి హామీ పథకం ఈసీ మధుసూదన్ రెడ్డి

**తాండూరు సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి :** తాండూర్ మండలం గౌతాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ ఉపాధి హామీ పథకం అధికారులు ఈసీ మధుసూదన్ రెడ్డి, టిపి మల్లికార్జున ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జలసిరి కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సుజనా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు ప్రతి ఏడాది 125 రోజుల పాటు ఉపాధి కల్పించేలా నూతన జాతీయ ఉపాధి హామీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అమలులోకి తీసుకు వచ్చిందని ఉపాధి హామీ ఈ సి మధుసూదరెడ్డి ప్రజలకు సూచించారు. నూతనంగా అమలు చేయబోతున్న జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఇంటికో ఇంకుడు గుంత, ఊరికో ఊట కుంట, పొలానికో పంట కుంటా నినాదంతో ముందుకెళ్తూ రైతులు ప్రజల సహకారంతో భావితరాలకు ఉపయోగపడే విధంగా భూగర్భ జలాలు రాక్షంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఏడాదిలో వర్షాలు తక్కువ స్థాయిలో ఉన్నందున మన మనుగడను దృష్టిలో పెట్టుకుని రెండేళ్ల జలసిరి కార్యక్రమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా శ్రీకారం చుట్టారారని చెప్పారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంత ఏర్పాటు చేయడంతో పాటు పంట పొలాల వద్ద కూడా నీటి కుంటలను ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాల్సిన అవసరం ఉన్నందున జలసిరి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జెన్నె నాగప్ప, పంచాయతీ కార్యదర్శి పార్వతమ్మ,టీపి మల్లికార్జున, గ్రామ ప్రజలు, తదితరులు ఉన్నారు.

## ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు

# గ్రామాల్లో ప్రత్యేక చర్యలు

- జలసిరి కింద సోక్‌పిట్లు, ఫార్మ్‌పాండ్లు - పరిగి అభివృద్ధికి వేల కోట్ల పనులు : ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్ రెడ్డి








**పరిగి, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి) :** ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో గ్రామాల్లో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పరిగి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి చేరవేస్తున్నామని అన్నారు.

...ఎల్‌నినో ప్రభావాన్ని ప్రత్యేక చర్యలు

ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించేందుకు జలసిరి కార్యక్రమాన్ని గ్రామాల్లో విస్తృతంగా అమలు చేయాలని సూచించారు. ఈ పథకం కింద ప్రతి ఇంటికి రూ.6,500 వ్యయంతో సోక్‌పిట్, ప్రతి పొలానికి రూ.15,000తో ఫార్మ్‌పాండ్ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో ఊటకుంటలను నిర్మించనున్నట్లు తెలిపారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడం ద్వారా భవిష్యత్‌లో తాగునీటి, సాగునీటి సమస్యలను నివారించవచ్చని అన్నారు.

...కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళు ్ల, ఇందిరమ్మ కుటుంబ బీమా, కళ్యాణమస్తు, షాదీ ముబారక్, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని అన్నారు. రైతుల కోసం రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు బీమా, పంటల బోనస్, ధాన్యం కొనుగోలు కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. వరి పంటకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు గుర్తు చేశారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పరిగి నియోజకవర్గంలో ఇప్పటికే 3,500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టగా, మరో 2,500 ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అలాగే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు అలాగే ఇతర అర్హులైన వర్గాలకు కొత్త పెన్షన్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు.

**...స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ :** పరిగి మండలంలోని 45 రేషన్ షాపుల పరిధిలో మొత్తం 18,482 స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

గడిసింగాపూర్, చిగురాలపల్లి, రాపోలు, సయ్యద్‌పల్లి, రంగాపూర్ రైతు వేదికల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి అర్హులైన కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేసినట్లు తెలిపారు.

పరిగి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ పలు కీలక ప్రాజెక్టుల వివరాలను వెల్లడించారు.

**...కొందుర్గ్--పరిగి--లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు :** కొందుర్గ్--పరిగి--లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు భూసేకరణ కోసం రూ.587 కోట్లు మంజూరు కాగా, సుమారు 1,512 ఎకరాల భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. పరిగి మున్సిపాలిటీలో రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి రూ.20 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

పరిగి ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి రూ.27 కోట్లు మంజూరు చేసి ఆధునిక వైద్య సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టామని చెప్పారు. అలాగే పరిగిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి రూ.200 కోట్లు కేటాయించి విద్యార్థులకు నాణ్యమైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

పరిగి--షాద్‌నగర్, పరిగి--వికారాబాద్ ప్రధాన రహదారుల అభివృద్ధితో పాటు బీటీ, సీసీ రోడ్ల నిర్మాణం అలాగే మరమ్మతులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో సుమారు రూ.185 కోట్ల విలువైన ఆర్ అండ్ బీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులను వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు.

తాగునీరు, సాగునీరు తోపాటు నీటి వనరుల అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే అన్నారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలోని నీటి అవసరాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులకు రుణమాఫీ ద్వారా పరిగి నియోజకవర్గంలో సుమారు రూ.300 కోట్ల ప్రయోజనం చేకూరిందని తెలిపారు. అర్హులైన ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నామని, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద రూ.5 లక్షల బీమా రక్షణ కల్పిస్తున్నామని అన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, రైతు వేదికల నిర్మాణం వంటి గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిగిలో తన నాయకత్వంలో అభివృద్ధి--సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని, మాటల్లో కాదు పనుల్లో చూపిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి ప్రభుత్వ పథకం అర్హులైన ప్రజలకు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, జెడ్పీ సీఈఓ సుధీర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పార్థసారథి పంతులు, మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాజపుల్ల రెడ్డి, ఎంపీడీవో హరిప్రియ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## భూ రికార్డులు పారదర్శకంగా ఉండాలి

సమగ్ర భూసర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం



**యాలాల్ సెప్టెంబర్ 1 ప్రజాజ్యోతి :** యాలాల్ మండలం లక్ష్మీనారాయణపూర్ గ్రామంలో సమగ్ర భూసర్వే కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామ సభలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సమగ్ర భూసర్వే ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించేలా, భూ రికార్డులు పారదర్శకంగా ఉండేలా ప్రభుత్వం చేపడుతున్న చర్యలను గ్రామస్తులకు వివరించారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని, వారి అభిప్రాయాలు మరియు సూచనలను స్వీకరించారు లక్ష్మీనారాయణ గ్రామంలో మొత్తం 720ఎకరాల భూమి ఉందని, ఆ భూములన్నిటిని సర్వే చేసి రైతులకు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు, ఈ భూ సర్వే వల్ల ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలు పరిష్కారం కానున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ భూ సర్వే కు రైతులందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అనిత, తాసిల్దార్ గాయత్రి, సొసైటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, ఏడి మధుసూదన్, మాజీ ఎంపీపీ కరణం పురుషోత్తం రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహిపాల్, సంగం కుర్దు హనుమంతు, తిమ్మాయిపల్లి భీమప్ప, గ్రామ సర్పంచ్ నాగమణి, ఉప సర్పంచ్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు తాండూరులో బిఆర్ఎస్ నిరసన ధర్నా

- కాంగ్రెస్ పాలనకు వెయ్యి రోజులు పూర్తి
- ఆరు గ్యారెంటీల అమలులో విఫలం
- మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉమాశంకర్



**తాండూరు సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి :** రాష్ట్రంలో అధికారం చేపట్టి నేటికీ 1000 రోజులు పూర్తి అయినప్పటికీ కూడ ప్రజ లకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయకపోవ డానికి నిరసనగా నేడు తాండూర్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వ ర్యంలో నిరసనగా భారీ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పటేల్ ఉమా శంకర్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ 1000 రోజులు పూర్తయినప్పటికీ కూడ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ (420) హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయడం కోసం బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి నాయకత్వంలో బుధవారం తాండూర్ చౌరస్తాలో 420 ఫీట్ల భారీ ఫ్లెక్సీతో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమం ఉదయం 10:30 గంటలకు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి నివాసం నుండి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు తాండూర్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మై ఫ్లవర్ కేఫ్ రూఫ్ టాప్ గార్డెన్ ప్రారంభోత్సవం

- ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, సెప్టెంబర్ 1, ప్రజా జ్యోతి :** మై ఫ్లవర్ కేఫ్ రూఫ్ టాప్ గార్డెన్ నూతనంగా ప్రారంభమైన సందర్భంగా మల్లాపూర్‌లో ఘనంగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై "మై ఫ్లవర్ కేఫ్ రూఫ్ టాప్ గార్డెన్" ను ప్రారంభించారు. అనంతరం కేఫ్‌ను సందర్శించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కార్యక్రమంలో మల్లాపూర్ మాజీ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి పాల్గొని నిర్వాహకులను అభినందించారు మల్లాపూర్‌లో నూతనంగా ఏర్పాటైన ఈ రూఫ్‌టాప్ కేఫ్ ప్రజలకు ఆహ్లాద కరమైన వాతావరణంలో ఆహారం, కుటుంబ సభ్యులు స్నేహితులతో సమయం గడిపేందుకు మంచి వేదికగా నిలవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మై ఫ్లవర్ కేఫ్ నిర్వాహకులు ఎం.వేణునాథ్, ఎం.శ్వప్రాణి తదితరులు పాల్గొన్నారు.



## భారతీయుల అవసరాలకు అనుగుణంగా 'లగ్జూరియం' విడుదల

**హైదరాబాద్, సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి) :** భారతీయ కుటుంబాల ఆహార నిల్వ అవసరాలకు అనుగుణంగా 'లగ్జూరియం' పేరుతో ప్రీమియం 4-డోర్ రిఫ్రిజిరేటర్ శ్రేణిని మార్కెట్లోకి విడుదల చేసినట్లు వర్ల్‌పూల్ ఆఫ్ ఇండియా మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ నకుల్ తివారీ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 654 లీటర్ల సామర్థ్యంతో కూడిన ఈ రిఫ్రిజిరేటర్‌లో 360 డిగ్రీ ట్రిపుల్ కూలింగ్ టెక్నాలజీ, మూడు స్వతంత్ర కూలింగ్ సిస్టమ్స్, 30 నిమిషాల్లో కన్వర్ట్ అయ్యే కన్వర్టిబుల్ విభాగం, 100కుపైగా స్టోరేజ్ మోడ్‌లు, జీరో-బెండింగ్ క్రిస్పర్ డ్రాయర్లు వంటి ఫీచర్లు ఉన్నాయని తెలిపారు. 3-స్టార్ బీఈఈ రేటింగ్‌తో లభిస్తుందని తెలిపారు. డ్యుయో నాయిర్, నీరో క్వార్ట్జ్, డార్క్ క్వాంటమ్, రోడియమ్ స్టీల్, కాస్మోస్ బ్లాక్ ఫినిష్‌లలో లభించే ఈ శ్రేణిలో అబ్సిడియన్ ఇంటీరియర్స్, క్వాడ్ థియేటర్ లైటింగ్, మెటల్ కూలింగ్, బెవరేజ్ ర్యాక్, ఐకేర్ ఎక్స్‌పర్ట్ వంటి సదుపాయాలు ఉన్నాయని తెలిపారు.



## వినాయక చవితి, నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 1( ప్రజాజ్యోతి )
వినాయక చవితి ఉత్సవాలు, గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. ఉత్సవాల ఏర్పాట్లపై మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.



గణేష్ ఊరేగింపు మార్గాల్లో దెబ్బతిన్న రోడ్లకు వెంటనే ప్యాచ్‌వర్క్‌లు చేపట్టాలని, అవసరమైన చోట్ల గ్రావెల్ వేయాలని సూచించారు. టవర్ సర్కిల్‌తో పాటు ప్రధాన కూడళ్లు, మండపాలు, ఊరేగింపు మార్గాలు, నిమజ్జన ప్రాంతాల్లో ప్రత్యేక లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.
భక్తులకు తాగునీరు, పారిశుధ్యం, బ్యారికేడింగ్, సూచిక బోర్డులు, అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేస్తూ, క్షేత్రస్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని మేయర్ పేర్కొన్నారు. ప్రజలు, మండపాల నిర్వాహకులు అధికారులకు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, డీఈలు, ఇంజనీరింగ్, పారిశుధ్య, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలి

కరీంనగర్ కలెక్టరేట్,సెప్టెంబర్ 1( ప్రజాజ్యోతి )
సీపీఎస్‌ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని కరీంనగర్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, సెక్రటరీ జనరల్ మడిపల్లి కాళీచరణ్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సెప్టెంబర్ 1ను పెన్షన్ విద్రోహ దినంగా




పాటిస్తూ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై, భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. పెన్షన్ ఉద్యోగి హక్కు అని, పదవీ విరమణ అనంతరం సామాజిక, ఆర్థిక భద్రతకు అది ఎంతో కీలకమని వారు పేర్కొన్నారు.2004 తర్వాత ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన వారిని మార్కెట్ పరిస్థితులకు అనుసంధానించే సీపీఎస్ విధానం ఉద్యోగుల భవిష్యత్తుకు భద్రత కల్పించదని విమర్శించారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయడంతో పాటు, ఉద్యోగుల నుంచి గతంలో సేకరించిన కాంట్రిబ్యూషన్లపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ, టీఎన్జీవో, పెన్షనర్ల సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల వ్యవసాయ అవసరాలకు సహకార సంఘం ద్వారా రుణాలు

### - రూ.31.80లక్షల విలువ గల చెక్కులు అందించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):
రైతుల వ్యవసాయ అవసరాల కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు కర్షక మిత్ర రుణాలు మంజూరు చేసినట్లు మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మంథని సంఘ కార్యాలయంలో రుణాలు



మంజూరైన రైతులకు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సంఘ కార్యదర్శి బొద్దుల సమ్మయ్య తో కలిసి రుణ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ పనులకు అవసరమైన ఆర్థిక సహకారం అందించడమే సహకార సంఘం ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులు ఈ రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధించాలని ఆయన సూచించారు. రైతుల సంక్షేమం కోసం సహకార సంఘం ద్వారా మరిన్ని రుణ సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పర్షవేన సంతోష్ కు రూ.7.80లక్షలు, మీసాల రవి, పర్షవేన బాలరాజు, నాగుల జగన్, అనవేన రాజేశ్వరి లకు రూ.6లక్షల చొప్పున మంజూరైన చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, రైతులు రుణ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వేములవాడ భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

వేములవాడ,సెప్టెంబర్,01:ప్రజాజ్యోతి.
వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధాలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యుడు రాంబాబు నాయక్ మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు భీమేశ్వర వసతి గృహం వద్దకు చేరుకున్న చైర్మన్‌కు పోలీసు సిబ్బంది గార్డ్ ఆఫ్ ఆనర్ సమర్పించారు. ఆలయానికి చేరుకున్న కమిషన్ చైర్మన్, సభ్యులకు ఆలయ అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు



ఆశీర్వచనం అందజేశారు. ఆలయ డీఈవో ప్రతాప నవీన్ కుమార్ వారికి స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ వీర ప్రసాద్, పీఆర్వో పెరుక శ్రీనివాస్, ఆలయ పర్యవేక్షకులు రాజేందర్, నరేందర్, ఆలయ ఉద్యోగులు, అర్చకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

కరీంనగర్‌టౌన్, సెప్టెంబర్ 1(ప్రజాజ్యోతి ) శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రీకృష్ణాష్టమి హిందువులకు ఎంతో ప్రత్యేకమైన పండుగ అని, దీనినే జన్మాష్టమి అని కూడా పిలుస్తారని తెలిపారు. శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకుని దేశ, విదేశాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, భజనలు, సంకీర్తనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. వేడుకల్లో భాగంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణలో పాల్గొని ఆకట్టుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. శ్రీకృష్ణుని జన్మవృత్తాంతాన్ని ప్రతిబింబించే ప్రదర్శనలు అందరినీ ఆలోచింపజేశాయి.



ప్రత్యేక అలంకరణలు, పూజలు, భజనలు, సంకీర్తనలు, గీతా పారాయణం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.శ్రీకృష్ణాష్టమి సందర్భంగా విద్యార్థులకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ నరేందర్ రెడ్డి.. శ్రీకృష్ణుడి ఆశీస్సులతో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించి జీవితంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులు, దివ్యాంగులకు మరింత మెరుగైన వసతులు.

- వసతిగృహాన్ని సుందరంగా తీర్చిదిద్దాలి..
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 1(ప్రజాజ్యోతి ) వృద్ధులకు ఆప్యాయత.. దివ్యాంగులకు భరోసా.. వారి బాగోగులే లక్ష్యంగా



కార్ఖానాగడ్డలోని ప్రభుత్వ వృద్ధులు, దివ్యాంగుల వసతిగృహాన్ని మరింత సుందరంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు.
మంగళవారం సాయంత్రం వసతిగృహాన్ని సందర్శించిన కలెక్టర్.. అక్కడి వృద్ధులు, దివ్యాంగులతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు.వసతిగృహంలో అందుతున్న సౌకర్యాలు ఎలా ఉన్నాయి.. ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇప్పటికే చేపట్టిన ఆధునీకరణ పనులను పరిశీలించారు. గతంలో మంజూరైన నిధులతో చేపట్టిన పనులు ఎంతవరకు పూర్తయ్యాయి.. ఇంకా చేపట్టాల్సిన పనులు ఏమిటి.. ఇప్పటివరకు ఎలాంటి పనులు నిర్వహించారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెయింటింగ్ పనులను కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వృద్ధులు, దివ్యాంగులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వసతిగృహంలో అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. వసతిగృహాన్ని అత్యద్భుతంగా ఆధునీకరించి, సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని, వారి అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు మెరుగుపర్చాలని ఆదేశించారు.మౌలిక వసతుల కల్పనతో పాటు అవసరమైన మరమ్మతు పనులకు ఫేజ్-2 కింద మరిన్ని నిధులు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఇందుకు అవసరమైన ప్రతిపాదనలు, అంచనాలను సిద్ధం చేయాలని జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతిని ఆదేశించారు. వృద్ధులు, దివ్యాంగులకు మెరుగైన సౌకర్యాలు అందేలా సంక్షేమ శాఖ ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు.వసతిగృహం కేవలం నివాస ప్రదేశంగా కాకుండా వృద్ధులు, దివ్యాంగులకు ఆత్మీయత, భద్రత, సౌకర్యం కలిగించే మంచి వాతావరణంగా ఉండేలా తీర్చిదిద్దాలని కలెక్టర్ స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, వార్డెన్ రాధిక, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ బిక్ష కాదు, ఉద్యోగుల హక్కు

### యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముల్కల విజయ్ కుమార్

చొప్పదండి, సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి): పెన్షన్ భిక్ష కాదు ఉద్యోగుల హక్కు అని,పదవి విరమణ అనంతరం ఉద్యోగుల ఆర్థిక భద్రతకు శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం వెంటనే రద్దు చేయాలని జిల్లా యుటిఎఫ్ అధ్యక్షుడు ముల్కల విజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీజీఈ జెఎసి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ నిరసన వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. 2004లో అప్పటి వైఎస్ సర్కార్ సెప్టెంబర్ 1న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ సీపీఎస్‌ను వర్తింపజేస్తూ జీవో-653 జారీ చేసి రాష్ట్రంలోనిఉద్యోగులందరినీ రోడ్డున పడేసిందన్నారు.అసెంబ్లీ ఎన్నికల ముందు సీపీఎస్‌ను రద్దుచేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ మౌనం పాటిస్తుందన్నారు.2003లో నోటిఫికేషన్లు విడుదలై,ఆతర్వాత నియమితులైన ఉద్యోగులకు పాత పింఛన్ అమలు



చేయాలని ఇటీవలే హైకోర్టు తీర్పునిచ్చినా సర్కార్ ఖాతరు చేయడం లేదన్నారు.సీపీఎస్‌ను రద్దు చేస్తామన్న హామీతో రాజస్థాన్,ఛత్తీస్‌గఢ్, హిమాచల్‌ప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు సీపీఎస్‌ను రద్దు చేశాయని తెలిపారు. తెలంగాణలో రద్దు చేయకపోవడంతో ఉద్యోగుల్లో అసహనం,ఆగ్రహజ్వాలలు మిన్నంటుతున్నాయని అన్నారు. వెంటనే సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని,ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## పెన్షన్ విద్రోహం- ఉద్యోగ జాక్ జేఏసి నిరసన...

### సిపిఎస్ రద్దు చేసి-పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని ఉద్యోగుల డిమాండ్..

### సిరిసిల్ల కలెక్టర్ ప్రాంగణం వద్దకు నల్ల బ్యాడ్జిలతో కదిలిన ఉద్యోగులు...

సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 01 ప్రజాజ్యోతి:
రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులందరు మంగళవారం సిపిఎస్ విధానం రద్దు చేసి ఒపిఎస్ విధానం అమలు చేసి పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది.
తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల టీజీఈజేఏసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న ఆందోళనలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ చైర్మన్ శ్రీ ఎలుసాని ప్రవీణ్ కుమార్, కన్వీనర్ సయ్యద్ జబీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో అన్ని శాఖల నుండి ఉద్యోగ సంఘాల నాయకులు హాజరై నల్ల బ్యాడ్జిలు ధరించి సిపిఎస్ కు వ్యతిరేకంగా





ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్, కన్వీనర్ నాయకులు మాట్లాడుతూ తామేమి కొత్త కోరికలు కోరడం లేదని ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను, మేనిఫెస్టో లో ఉన్న అంశాన్నే అమలు చేయాలని కోరుతున్నామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాడి మూడు సంవత్సరాలు కావస్తున్నప్పటికి ఇంకా ఎన్నో హామీలు మిగిలి ఉన్నాయని, 6 డిఏలు పెండింగ్లో ఉన్నాయని, 10 వేల కోట్ల బకాయిలు, నూతన పిఆర్సీ, హెల్త్ కార్డులు ఇలా ఎన్నో సమస్యలు, సమస్యలుగానే ఉంటున్నాయని, ప్రభుత్వం వెంటనే పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు ఇంకా ఉధృతం అవుతాయని తెలిపారు. ఈ నెల 10న ఛలో హైదరాబాద్ ప్రోగ్రాం ద్వారా కనివినీ ఎరుగని రీతిలో, ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా ఉద్యమాలకు శ్రీకారం చూడతానని తెలిపారు. కలెక్టరేట్ ప్రాంగణంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి జిల్లాలోని వివిధ సంఘాలైన టీజీఓ టిఎన్జిఓ ఉపాధ్యాయ సంఘాలు, హెడ్ మాస్టర్ల సంఘం, కలెక్టర్ కార్యాలయ ఉద్యోగుల సంఘం, పెన్షనర్స్ సంఘ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున నినాదాలు చేసిన అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీ.జి. నగేష్ ని మెమోరాండం సమర్పించి, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాల్సిందిగా కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు గాజుల సుదర్శన్, ఎం.డి రియాజ్, బొల్లం సాగర్, అహ్మద్ అబ్దుల్ రసూల్, వి.చంద్రకళ, ఎ.కవిత, ఎల్.మోతిలాల్, జి.అనిల్ కుమార్, ఆర్.శేఖర్, గోపి, పుష్పలత, రాజు, జయంత్ కుమార్, లక్ష్మణ్, సాయికిరణ్, ప్రవీణ్, శివ, కార్తీక్, రాజేష్, నరేందర్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న ఓదాల ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ షూలు పంపిణీ

మంథని, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):
మంథని మండలం చిన్న ఓదాల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలందరికీ యూనిఫామ్ లో భాగంగా మంగళవారం స్కూల్ షూలు అందించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర



ప్రభుత్వం గవర్నమెంట్ స్కూల్స్ లో చదువుతున్న పిల్లలపైన ఎంతో శ్రద్ధ వహించి స్కూల్ డెవలప్ చేస్తూ పిల్లలకు పొద్దున టిఫిన్ పెట్టిస్తూ ఇంత మంచి కార్యక్రమాలు చేయడం హర్షనీయమని సర్పంచ్ నాగుల శారదరాజయ్య గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగుల శారదరాజయ్య, ఉప సర్పంచ్ వేముల శ్రవణ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుశారద, ఉపాధ్యాయురాలు జ్యోతి, స్కూలు పిల్లలు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే పక్కన చెట్ల పెంపకం కోసం కన్నాల నర్సరీ నుంచి మొక్కలు పంపిణీ

మంథని, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):
మంథని మండలం కన్నాల శివారులో నిర్మిస్తున్న నేషనల్ హైవే పక్కన చెట్లు పెంచేందుకు కన్నాల నర్సరీ నుంచి మొక్కలను సర్పంచ్



గుడిసె గట్టయ్యయాదవ్ మంగళవారం పంపిణీ చేశారు. నాగపూర్ నుండి వరంగల్ 4వే జాతీయ రహదారి కన్నాల, పందులపల్లి శివారు నుంచి నిర్మిస్తున్నారు. కన్నాల పరిధిలో ఈ జాతీయ రహదారికి ఇరువైపులా చెట్ల పెంపకం కోసం గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీ (మొక్కల పెంపక కేంద్రం) నుండి సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ మొక్కలు అందిచారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, వనసేవక్ స్వప్న, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ లో జరిగే రెడ్ల నిరసన దీక్షను విజయవంతం చేయాలి....

### వాల్ పోస్టర్ల ను ఆవిష్కరించిన రెడ్డి సంఘం నాయకులు

గంభీరావుపేట సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి):
గంభీరావుపేట మండల కేంద్రంలోని రెడ్డి సేవా సంక్షేమ సంఘం లో మంగళవారం ,రెడ్డి జాగృతి,రెడ్డి సంఘం తెలంగాణ,రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 8న హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో చేపట్టనున్న "రెడ్ల నిరసన దీక్ష" వాల్ పోస్టర్లను రెడ్డి సంఘం నేతలు



ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు గుండారం కృష్ణారెడ్డి మాట్లాడుతూ, కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని,రైతు భీమాను ప్రభుత్వమే కొనసాగించాలని,గత ప్రభుత్వం రెడ్డి హాస్టళ్లకు బుద్దేల్ లో కేటాయించిన 15 ఎకరాల భూమిని ఈ ప్రభుత్వం క్యాన్సిల్ చేసింది. ఆ భూమిని అక్కడే రెడ్డి కులస్తులకు ఇవ్వాలని, ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లను ప్రభుత్వ అన్ని విభాగాలలో అమలు చేయాలని, ప్రధాన డిమాండ్లను జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.
ఈ నిరసన దీక్ష కు రెడ్డి కులస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని రెడ్డి సంఘం సభ్యులకుపిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు గడ్డమీద ప్రసాద్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, రాజిరెడ్డి, ఎల్లారెడ్డి, పోచిరెడ్డి, ముత్యాల రాజిరెడ్డి, సంజీవరెడ్డి, సుభాష్ రెడ్డి, లింగ రెడ్డి గారి సురేందర్ రెడ్డి, చల్ల కృష్ణారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, సత్యం రెడ్డి తో పాటు పలువురు రెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సిపిఎస్ పెన్షన్ వ్యతిరేక దినం

### నిరసన తెలియజేసిన ఉద్యోగులు

తిమ్మాపూర్, సెప్టెంబర్ 1 ( ప్రజాజ్యోతి ) :-
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనిలో మంగళవారం టీఎన్జిఓ యూనియన్ తిమ్మాపూర్ అలాగే గన్నేరువరం యూనిట్ గెజిటెడ్ అధికారుల సంఘం, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రిటైర్డ్ ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర టీజీఇ జేఏసీ పిలుపు మేరకు మంగళవారం లంచ్ టైమ్ లో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద సిపిఎస్ పెన్షన్ వ్యతిరేక దినం సెప్టెంబర్ ఒకటవ తేది సందర్భంగా నిరసన కార్యక్రమం



నిర్వహించడం జరిగింది.సీపీస్ విధానం వల్ల ఉద్యోగులకు ఎదురవుతున్న సమస్యలు, భవిష్యత్ భద్రతపై ప్రభావం,ఆర్థిక భద్రత వంటి అంశాలపై నిరసనన తెలియజేసారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ యూనిట్ అధ్యక్షులు పోలు కిషన్,జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణ్ రావు,రాష్ట్ర నాయకులు రాగి శ్రీనివాస్, తిమ్మాపూర్ యూనిట్ కోశాధికారి అశోక్ రెడ్డి, టింగో జిల్లా నాయకులు గంగారపు రమేష్,టీజీవో రాష్ట్ర నాయకులు మామిడి రమేష్,రామచంద్ర రెడ్డి ఎన్టీపిఏ ల సంఘం కార్యదర్శి,సరిత,కరుణ,రవీంద్ర స్వామి,యుగేందర్ రెడ్డి,పి శ్రీను,కె శ్రీను, అజ్గర్,నాల్గవ తరగతి అధ్యక్షులు బుర్ర రాజయ్య, కార్యదర్శి చిర్ర రాజయ్య,రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షుడు నారాయణ, కార్యదర్శి వెంకటేశ్వర్లు, తదితర నాయకులు అధికారులు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# పది రోజుల్లో పందుల సంచారాన్ని కట్టడి చేయాలి

• మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత, కమిషనర్ సామ్యూల్ బెనిటిక్ ఇజ్రాయిల్ పాల్ హెచ్చరిక



**మధిర ప్రజా జ్యోతి** మధిర మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఇళ్ల మధ్య, ప్రధాన రహదారులపై పందులు విచ్చలవిడిగా సంచరిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై స్పందించిన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత మున్సిపల్ కమిషనర్ సామ్యూల్ బెనిటిక్ ఇజ్రాయిల్ పాల్ మంగళవారం చర్యలకు శ్రీకారం చుట్టారు. మున్సిపల్ కార్యాలయంలో పందుల పెంపకందారులు, యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పందులను ఇళ్ల మధ్య, రోడ్లపై విచ్చలవిడిగా వదిలేయడం వల్ల ప్రజలకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని అధికారులు, చైర్ పర్సన్ వారికి వివరించారు. పది రోజుల్లోగా పందుల సంచారాన్ని పూర్తిగా కట్టడి చేయాలని, లేనిపక్షంలో మున్సిపల్ నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని చైర్ పర్సన్ సామినేని సుజాత, కమిషనర్ సామ్యూల్ బెనిటిక్ ఇజ్రాయిల్ పాల్ హెచ్చరించారు. దీంతో పందుల యజమానులు స్పందిస్తూ, పది రోజుల్లో పందులను కట్టడి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని రాతపూర్వకంగా హామీ పత్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత కి, కమిషనర్ సామ్యూల్ బెనిటిక్ ఇజ్రాయిల్ పాల్ కి అందజేశారు. ప్రజల ఆరోగ్యం, పారిశుద్ధ్యం, రహదారులపై రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా మున్సిపాలిటీ పరిధిలో పందుల సంచారాన్ని నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.

# పెన్షన్ బిక్ష కాదు హక్కు

• టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ



**బోనకల్, సెప్టెంబర్ 01(ప్రజా జ్యోతి):** పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా టీజీఈజెఎసి పిలుపుమేరకు మంగళవారం బోనకల్ మండలం లోని వివిధ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ వైఖరికి నిరసనగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ మాట్లాడుతూ... ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు



సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పెన్షన్ బిక్ష కాదు హక్కు అని అన్నారు. పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని, పెండింగ్ డిఎ లను విడుదల చేయాలని, గురుకుల ఉపాధ్యాయులకు 010 హెడ్ ద్వారా జీతాలు ఇవ్వాలని, కేర్ టేకర్స్ లో నియమించాలని, బీసీ వెల్ఫేర్ టైం టేబుల్ మార్చాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పై అమలు చేయాలని ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుంచి మినహాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సద్దా బాబు, మండల అధ్యక్షులు చిన్న రంగారావు, మండల కోశాధికారి పి నరసింహారావు, మండల ఉపాధ్యక్షులు పి గోపాలరావు, బి సౌభాగ్యలక్ష్మి వీ. రామారావు, ఎం నారాయణ, జల్లా కోటయ్య, నరేంద్ర సింహ, టిపిటిఎఫ్ నాయకులు యాకూబ్ పాషా బి .నిర్మల, యు గంగాభవాని, కే సురేష్, ఎన్ నాగ మహేష్ సిహెచ్ కోటేశ్వరరావు, బి. రమేష్, బి నరసింహారావు, జి శ్రీనివాసరావు, వీరన్న, శ్రీరామారావు, ఎం రామకృష్ణ, పద్మావతి, ప్రమీల, వీరభద్ర స్వామి, బ్రహ్మం సాహెబ్, శ్రీదేవి, రాణి, బిందు, పరమేశ్వర్, నసీమా, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఐఅండ్ పీఆర్ జేడీ జగన్‌కు అడిషనల్ డైరెక్టర్‌గా పదోన్నతి


• అభినందనలు తెలియజేసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ అడిషనల్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన జాయింట్ డైరెక్టర్ డి ఎస్. జగన్ కు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అభినందనలు తెలియజేశారు. మంగళవారం ఆయన పలువురు ఫెడరేషన్ నాయకులతో కలిసి మాసబ్ ట్యాంక్ లోని సమాచార భవన్ (ఐఅండ్ పీఆర్ కార్యాలయం) లో జగన్ ను కలిసి పూలబోకే అందజేసి అభినందనలు తెలియజేశారు. సోమయ్య తో పాటు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్,జాతీయ కౌన్సిల్ సభ్యులు కుంచం శ్రీనివాస్, యర్రమిల్లి రామారావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె.పాండురంగారావు,హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవికుమార్, రంగారెడ్డి జిల్లా నాయకులు నంబి పర్వతాలు,గోవింద్ నాయక్,ఎం.రవికుమార్ తదితరులు నూతన అడిషనల్ డైరెక్టర్ జగన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, సమాచార శాఖలో వివిధ హోదాల్లో పనిచేసిన డిఎస్ జగన్ కు డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతి లభించడం అభినందనీయమని అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన ఈ సందర్భంగా జగన్ దృష్టికి తీసుకువెళ్ళి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

# అబ్బుగూడెం పల్లె దవాఖాన పనులకు బ్రేక్ ఎందుకు?

• నెల రోజులు దాటినా ముందుకు సాగని నిర్మాణ పనులు
• అధికారుల హామీ ఇచ్చినా కనిపించని పనుల పురోగతి






**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి):** అన్నపురెడ్డిపల్లి మండలంలోని అబ్బుగూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పల్లె దవాఖాన భవన నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సుమారు రూ.20 లక్షల వ్యయంతో చేపట్టిన ఈ భవన నిర్మాణానికి జనవరి నెలలో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఇప్పటికే భవన నిర్మాణంలో కొంతమేర పనులు పూర్తయి గదుల నిర్మాణం కూడా చేపట్టారు. అయితే సుమారుగా నెల రోజులకు పైగా నిర్మాణ పనులు నిలిచిపోవడంతో భవనం అసంపూర్తిగా దర్శనమిస్తోంది. పనులు ఎందుకు నిలిచిపోయాయో గ్రామ ప్రజలకు స్పష్టత లేకపోవడంతో సంబంధిత అధికారుల తీరుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పనుల పరిస్థితిపై గ్రామ ప్రజలు సంబంధిత అధికారులను వివరణ కోరగా, మరో పని ఉందని, వారం రోజుల్లో తిరిగి పనులు ప్రారంభిస్తామని చెప్పినట్లు తెలిపారు. అయితే నెల రోజులు దాటినా పనులు మాత్రం తిరిగి ప్రారంభం కాలేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. దీంతో పల్లె దవాఖాన భవనం ఎప్పుడు పూర్తవుతుందనే ప్రశ్నలు గ్రామ ప్రజల్లో నెలకొన్నాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె దవాఖాన భవనం పూర్తయితే గ్రామ ప్రజలకు స్థానికంగానే మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని వారు ఆశిస్తున్నారు. కాంట్రాక్టర్‌కు సంబంధించిన సమస్యా? లేక అధికారుల పర్యవేక్షణ లోపమా? అసలు పనులు ఎందుకు నిలిచిపోయాయి? అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి పల్లె దవాఖాన సేవలను అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రాహుల్ పై ఎఫ్ఐఆర్ కెసిఆర్ పై చర్యలేవి కాంగ్రెస్ గర్జన

• కల్లూరులో భారీ నిరసన ర్యాలీ

**కల్లూరు, సెప్టెంబర్ 01: ప్రజా జ్యోతి** లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ను తీవ్రంగా వ్యతిరేకిస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అవినీతి అక్రమాలపై విచారణ జరిపి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోట్రూ అర్జున్ రావు ఆధ్వర్యంలో కల్లూరు జాతీయ రహదారి కూడలి నుంచి డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ శ్రేణులు నినాదాలతో ర్యాలీ చేపట్టారు. డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రశ్నించే గొంతుకలను అణిచివేసే ప్రయత్నాలు సహించేది లేదన్నారు. రాహుల్ గాంధీ పై దురుద్దేశపూర్వకంగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారని ఆరోపిస్తూ అణిచివేతకు భయపడేది లేదు అక్రమ కేసులు తలొగ్గేది లేదు ప్రజాస్వామ్యాన్ని కాపాడే వరకు పోరాటం చేస్తామని నినదించారు. రాహుల్ గాంధీకి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. అదే సమయంలో కెసిఆర్ పాలన పైన కూడా కాంగ్రెస్ శ్రేణులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కెసిఆర్ దొరపై ఎఫ్ఐఆర్ పెట్టాల్సిందే అంటూ ప్ల కార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు అధికారం అడ్డుపెట్టుకొని ప్రజాధనాన్ని దుర్వినియోగం




చేశారన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని గత పాలనలో చోటుచేసుకున్న అవినీతి అక్రమాలకు బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల సొమ్ముకు లెక్క చెప్పాలి తప్పు చేసిన వారు ఎంతటి వారైనా చట్టం ముందు నిలబడాల్సిందే అని కాంగ్రెస్ నేతలు ఘాటుగా వ్యాఖ్యానించారు. కెసిఆర్ పాలనలో తీసుకున్న నిర్ణయాలు అమలు చేసిన పథకాలు ఆర్థిక వ్యవహారాలు ప్రజలకు ఇచ్చిన హామీలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలు ముందించాలని వారు డిమాండ్ చేశారు ప్రజల తీర్పు తర్వాత కూడా పాలకులు జవాబు దారి తనం నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. ఒకరిపై రాజకీయ కక్షతో కేసులు పెట్టడం సరికాదని అదే ప్రమాణం అందరికీ వర్తించాలంటే కెసిఆర్ పాలన పై వచ్చిన ఆరోపణల పైన ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి విచారణ జరపాలని కాంగ్రెస్ శ్రేణులు స్పష్టం చేశారు.




ఈ నిరసన ర్యాలీలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ చౌదరి, మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, కల్లూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఉస్మాన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆళ్ళకుంట నరసింహారావు, కౌన్సిలర్లు ఉబ్బన రాంబాబు, గుండ్ల పుల్లారావు, ఖమ్మంపాటి రాధా వీరయ్య, జిల్లెల్ల స్వాతి భాస్కర్ రెడ్డి, కృష్ణ శెట్టి లక్ష్మీ ఏడుకొండలు, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, లక్కినేని కృష్ణయ్య, ఏనుగు సత్యంబాబు, మంగపతి, భాగం ప్రభాకర్ చౌదరి, కాటేపల్లి కిరణ్, ధారా రంగ, దామల రాజు, బండి వీరయ్య, కుక్క రాణా, రామకృష్ణారెడ్డి, భూక్య నాగరాజు, రేపాకుల రామకృష్ణ, నల్లగట్ల పుల్లయ్య, బైర్ల కాంతారావు, పాప బత్తిన నగేష్, మేకల రవి, వేము దినకర్, ఉబ్బన యేసు, జంగం నరసింహారావు, వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భయాన్ని అధిగమించాలి

• ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి • ప్రతిరోజూ కొద్దిసేపు ఇంగ్లీష్ మాట్లాడే సాధన చేయాలి
• జీళ్ళచేర్వు జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీష్‌పై మోటివేషనల్ సెషన్
• ఇంపాక్ట్ మోటివేంటివ్ స్పీకర్ రుద్ర

**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 01 ప్రజా జ్యోతి** పాలేరు నియోజకవర్గ పరిధిలోని కూసుమంచి మండలంలో జీలచెరువు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ భాష ప్రాధాన్యతపై ప్రత్యేక మోటివేషనల్ సెషన్ నిర్వహించారు ఇంపాక్ట్ మోటివేంటివ్ స్పీకర్ రుద్ర విద్యార్థులతో ఇంటరాక్టివ్‌గా మాట్లాడుతూ ఇంగ్లీష్ మాట్లాడేందుకు ఉన్న భయాన్ని అధిగమించి ఆత్మవిశ్వాసంతో సంభాషించే విధానాలను వివరించారు. రోజువారీ జీవితంలో ఉపయోగించే సులభమైన ఇంగ్లీష్ పదాలు, వాక్యాలు సంభాషణలను విద్యార్థులతో ప్రాక్టీస్ చేయించారు. తప్పులు చేయడానికి భయపడకుండా ప్రతిరోజూ కొద్దిసేపు ఇంగ్లీష్ మాట్లాడే సాధన చేయాలని రుద్ర సూచించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పలు ప్రశ్నలు అడిగి, సెషన్‌ను ఆసక్తిగా వీక్షించారు. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజియన్ -3 ఆధ్వర్యంలో, శిక్షణ పొందిన ఇంపాక్ట్ ట్రైనర్ల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మోటివేషన్, వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రీజనల్



ప్రెసిడెంట్ మహమ్మద్ నవాబ్ పాషా, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రాము గూడ, నేషనల్ సెక్రటరీ మారోజు రమేష్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ కార్యక్రమాల్లో భాగంగా జీలచెరువు పాఠశాలలో ఈ ప్రత్యేక సెషన్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో జీళ్ళచేర్వు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మ శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఇంగ్లీష్‌పై అవగాహన కల్పిస్తూ, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రేరణనిచ్చిన రుద్ర ను నిర్వాహకులు






అభినందించారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమంతో విజయవంతం

• 202లో కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం
• ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1000 రోజుల పరిపాలనపై మాజీ డిసిఎంహెచ్ చైర్మన్ కొత్వాల

**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 1 ,(ప్రజా జ్యోతి)** అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సాగిస్తున్నదని డి.సి.ఎం.ఎస్ మాజీ ఛైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంగళవారంతో 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రైతు రాజ్యం ఏర్పాటుకు రైతుల కోసం అనేక పథకాలను చేపట్టిందన్నారు. 2 లక్షల రూ॥ల పంట రుణాలు మాఫీ, ఎకరానికి 12 వేల రూ॥లు రైతు భరోసా, ఉచిత విద్యుత్, సన్న ధాన్యానికి 500 రూ॥లు బోనస్, ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, వంటి రైతు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. భూపరిపాలనలో మార్పులు చేస్తూ భూభారతి చట్టం, భూమిత్ర సేవలు, పట్టాదార్ పాస్ బుక్స్ పంపిణీ చేపట్టిందన్నారు. మహిళల సాధికారత కోసం మహాలక్ష్మి, గృహజ్యోతి, మహిళా సంఘాలకు 60,500 కోట్ల రూపాయిలు పంపిణీ చేపట్టిందన్నారు. ఆహార భద్రతలో భాగంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ, నాణ్యమైన సన్న బియ్యం, స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిందన్నారు. పేదవాడి సొంతింటి కల నెరవేర్చేందుకు 5 లక్షల రూ॥లు పక్కా గృహాలు పథకం, సామాజిక న్యాయం పేరుతో ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, కనీస వేతనాల సవరణ . విద్య లో సంస్కరణలు, యువతకు ఉద్యోగాలు, వైద్యరంగ విస్తరణలో భాగంగా ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షలకు పెంపు, కొత్త ఆస్పత్రులు మంజూరు, సి.ఎం. ఆర్.ఎఫ్ ద్వారా పేదవారికి సాయం, ఐటీ, ఏఐ రంగాల్లో పెట్టుబడులు, పర్యాటక రంగ అభివృద్ధికై కొత్త టూరిజం పాలసీ, టూరిజం క్లబ్‌ల ఏర్పాటు, వంటి అనేక సంక్షేమ,అభివృద్ధి పథకాలను చేపడుతున్నదని కొత్వాల అన్నారు. 1000 రోజుల ఇందిరమ్మ రాజ్యం లో ప్రతి ఇంటింటా సౌభాగ్యం వెల్లి విరుస్తున్నదని కొత్వాల అన్నారు. రాబోయే రెండు సంవత్సరాల కాలంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, 2029 లో జరిగే ఎన్నికల్లో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం లో విజయదుందుభి మ్రోగించడం ఖాయం అని కొత్వాల అన్నారు.



## కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంపై కేంద్ర పౌర విమానయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో మంత్రి తుమ్మల భేటీ

• ఈనెల 7 న కొత్తగూడెం రానున్న ప్రతినిధుల బృందం
• భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఎయిర్ పోర్ట్

**కొత్తగూడెం కలెక్టరేట్ ,సెప్టెంబర్01, ( ప్రజా జ్యోతి)** జిల్లాలో ఎయిర్ పోర్ట్ కోసం ఎన్నో సంవత్సరాల నుండి కొత్తగూడెం జిల్లా ప్రజలు ఎదురుచూస్తున్న ఆశలు త్వరలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో నెరవేరనుంది, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం వద్ద గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేపట్టాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. మంగళవారం నాడు డిల్లీలో రామ్మోహన్ నాయుడు ను ప్రభుత్వం తరపున మంత్రి తుమ్మల మర్యాద పూర్వకంగా కలిసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం పై చర్చించారు. కొత్తగూడెం వద్ద గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదన చేయగానే స్పందించి ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం సివిల్ ఏవియేషన్ తరపున ఫీజు బులిటీ సర్వే చేసినందుకు రామ్మోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. ఫీజుబులిటీ సర్వే లో ప్రతిపాదిత స్థలం ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం అనువుగా లేనందున మరో స్థలం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదన చేశామని అక్కడ ఫీజుబులిటీ సర్వే నివేదిక సిద్ధమైందని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రి రాశీమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు ఈ నెల 7 తేదీన ప్రతినిధుల బృందాన్ని కొత్తగూడెం పంపిస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చినట్లు మంత్రి తుమ్మల తెలిపారు, ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూభద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్య గా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని తెలిపారు. జాతికి వెలుగులు అందించే సింగరేణి గనులు.. హెవీ వాటర్ ప్లాంట్..ఐటీసీ బీ. పీ.ఎల్ సంస్థలతో పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అరుదైన ఖనిజ నిక్షేపాలతో అటవీ ప్రాంతంతో ఎకో టూరిజం కు కేరాఫ్ గా నిలుస్తుందన్నారు,.దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కొత్తగూడెం లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ,గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం వల్ల పారిశ్రామికంగా, విద్యా పరంగా, టూరిజం పరంగా జిల్లా ఎంతో పురోగతి చెందే అవకాశం ఉందని, దేశ విదేశాల నుంచి భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోవాలని రామ్మోహన్ నాయుడు ను కోరినట్లు తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చేపట్టాల్సిన పనులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. తెలుగు బిడ్డైన రామ్మోహన్ నాయుడు చొరవతో కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కల సాకారం కానుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.





## మైనారిటీ విద్యార్థులకు ఉచిత గ్రూప్స్ కోచింగ్

**- టి జి ఎస్ పి ఎస్ సి గ్రూప్-1, 2, 3, 4 పరీక్షలకు ఫౌండేషన్ శిక్షణ**
**- జిల్లా మైనారిటీ శాఖ అధికారి ఎం.సుధీర్**

వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి): తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ అండ్ కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో మైనారిటీ అభ్యర్థులకు టి జి పి ఎస్ సి గ్రూప్-1, 2, 3, 4 పరీక్షల కోసం ఉచిత బేసిక్



జనరల్ స్టడీస్ ఫౌండేషన్ కోచింగ్ అందించనున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి ఎం. సుధీర్ తెలిపారు. తెలంగాణలోని మైనారిటీ కమ్యూనిటీలకు చెందిన ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, పార్సీలు, బౌద్ధులు, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (బిపిఎల్ ) అర్హులైన అభ్యర్థులు ఈ శిక్షణకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పరిమితంగా 100 సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. సెప్టెంబర్ 1 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమై, సెప్టెంబర్ 14 వరకు దరఖాస్తులు సమర్పించేందుకు అవకాశం ఉంటుంది. సెప్టెంబర్ 15 నుంచి తరగతులు ప్రారంభమవుతాయి. దరఖాస్తుదారులు డిజిటల్ స్కానింగ్ కోసం తమ అసలు విద్యా సర్టిఫికెట్లు, ఆధార్ కార్డును సమర్పించడంతో పాటు ఒక పాస్‌పోర్ట్ సైజు ఫొటో తీసుకురావాలని సూచించారు.
directrmscccctelangana@gmail. com ఈమెయిల్ ద్వారా కూడా వివరాలు పొందవచ్చని తెలిపారు. అన్ని పని దినాల్లో ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించవచ్చని జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి ఎం. సుధీర్ పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్, కోచింగ్ వేదిక: తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్, ఇందిరా ప్రియదర్శిని డిగ్రీ కాలేజీ ప్రాంగణం, ఎంఏఎం క్యాంపస్, ఇంటర్మీడియట్ బోర్డు వెనుక, శ్రీ బాలాజీ ఎంక్లేవ్, నాంపల్లి, హైదరాబాద్–500001.
మరిన్ని వివరాల కోసం 040–23236112, 9059050062 నంబర్లలో సంప్రదించవచ్చు.

## భారత్‌కు మరిన్ని ఎస్-400 ట్రయంఫ్ క్షిపణి వ్యవస్థ


### రష్యాతో డీల్ కుదుర్చుకోనున్న భారత్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1(ప్రజాజ్యోతి): 'ఆపరేషన్ సిందూర్'లో సమర్థవంతంగా పనిచేసిన రష్యన్ ఎస్–400 ట్రయంఫ్ క్షిపణి వ్యవస్థలకు భారత్ మరోసారి కొనుగోలు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వీటి అవసరాలు పెంచుకోవాలని భారత రక్షణశాఖ నిర్ణయించినట్లు సమాచారం. భారత వైమానిక దళం కోసం మరో ఐదు ఎస్–400 వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు జారీచేసిన టెండర్‌కు రష్యా స్పందించినట్లు సమాచారం. ఈ మేరకు 5 కొత్త వ్యవస్థలను భారత్‌కు విక్రయించేందుకు రష్యా అంగీకరించి నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. భారత సైనిక వ్యవస్థలో 'సుదర్శన్'గా పిలుస్తున్న ఎస్–400.. గతేడాది ఆపరేషన్ సిందూర్‌లో అదరగొట్టింది. శత్రువుల వైపు నుంచి వచ్చిన ప్రమాదాలను విజయవంతంగా అడ్డుకోవడంలో ఈ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసిందని భారత రక్షణ వర్గాలు తెలిపాయి. ఎస్–400 పనితీరుకు సంబంధించి పశ్చిమ వైమానిక కమాండ్ అధిపతి ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా గతంలో ఓ పోడ్‌కాస్ట్‌లో కీలక విషయాలు వెల్లడించారు. పాకిస్థాన్ వైమానిక దళానికి చెందిన నిఘా విమానాన్ని 314 కి.మీ. దూరంలో ఎస్–400 కూల్చివేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంత దూరంలో భూమి నుంచి ప్రయోగించిన గగనతల రక్షణ క్షిపణి లక్ష్యాన్ని ఛేదించడం అత్యంత అరుదని నాడు రక్షణ రంగంలో చర్చ కూడా జరిగింది. ఎస్–400 అనేది ఒకే మిసైల్ కాదు. ఇందులో అత్యాధునిక రాడార్లు, కమాండ్ వ్యవస్థలు, వివిధ రకాల క్షిపణులు వంటి అనేక భాగాలుంటాయి. వీటిలోని కొన్ని క్షిపణులకు 400 కి.మీ. వరకు లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం ఉంటుంది. దీంతో శత్రు విమానాలు భారత గగనతలానికి చేరకముందే వాటిని గుర్తించి ఎదుర్కోగలవు. ఈ కారణంగానే భారత్ తన బహుళస్థాయి వైమానిక రక్షణ వ్యవస్థలో ఎస్-400కు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. 2018లో కుదిరిన తొలి ఒప్పందం ప్రకారం.. భారత్ మొత్తం 5 ఎస్–400 యూనిట్లను కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఇందులో ఇప్పటివరకు 4 యూనిట్లు భారత్‌కు అందాయి. ఇంకో యూనిట్ నవంబర్ నాటికి అందే అవకాశముంది. తాజాగా మరో 5 యూనిట్ల కోసం భారత్ ఆసక్తి చూపుతోందని సమాచారం.

## ఆరోగ్యశాఖలో మరో భారీ నియామక పక్రియ

### 1,931 మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ పోస్టుల భర్తీ
### మెరిట్ లిస్ట్ విడుదల చేసిన అధికారులు

హైదరాబాద్, సెప్టెంబర్ 1(ప్రజాజ్యోతి): తెలంగాణ ఆరోగ్యశాఖలో మరో భారీ నియామక పక్రియ తుది దశకు చేరుకుంది. 1,931 మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ పోస్టులకు సంబంధించిన ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్‌ను అధికారులు విడుదల చేశారు. అభ్యర్థులను 1:1.25 నిష్పత్తిలో షార్ట్‌లిస్ట్ చేసి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు ఎంపిక చేశారు. షార్ట్‌లిస్ట్ అయిన అభ్యర్థులకు సెప్టెంబర్ 16వ తేదీ నుంచి 26వ తేదీ వరకు సర్టిఫికెట్



వెరిఫికేషన్ నిర్వహించనున్నారు. హైదరాబాద్ వెంగల్‌రావునగర్‌లోని ఎఎఈఊచిలో ఈ ధ్రువపత్రాల పరిశీలన జరగనుంది. నిర్ణీత తేదీల్లో వెరిఫికేషన్‌కు హాజరు కాలేని అభ్యర్థులకు సెప్టెంబర్ 28వ తేదీన మరో అవకాశం కల్పించినట్లు అధికారులు తెలిపారు. ర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యే అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు సెట్ల జిరాక్స్ ప్రతులను తీసుకురావాల్సి ఉంటుంది. విద్యార్హతలు, ఇతర అవసరమైన ధ్రువపత్రాలను అధికారులు పరిశీలించనున్నారు. వెరిఫికేషన్ పక్రియ పూర్తయిన అనంతరం ్గ ÷నైల్ మెరిట్ లిస్ట్‌తో పాటు సెలక్షన్ లిస్ట్‌ను విడుదల చేయనున్నారు. గత రెండున్నరేళ్లలో తెలంగాణ ఆరోగ్యశాఖలో 15 వేలకు పైగా పోస్టులను భర్తీ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఆరోగ్యశాఖలో ఉద్యోగాల భర్తీ పక్రియను రాష్ట్ర ప్రభుత్వం వేగంగా కొనసాగిస్తోంది. ప్రస్తుతం మరో 2 వేల పోస్టుల భర్తీ పక్రియ కూడా కొనసాగుతోంది. 1,931 మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ పోస్టులకు ఎంపిక పక్రియ తుది దశకు చేరుకోవడంతో అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది. ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్‌లో చోటు దక్కిన అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ తేదీలు, అవసరమైన ధ్రువపత్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులు సూచిస్తున్నారు.

# రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం ఉందా?

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం ఉందా? అని ప్రశ్నిస్తూ... ప్రజా సమస్యలపై పోరాడుతున్న బీజేపీ నాయకులపై కాంగ్రెస్ శ్రేణులు దాడులకు పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. బాధితులను పరామర్శించడానికి వెళుతుంటే



అక్రమ అరెస్టులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 1000 రోజుల పాలనలో ప్రజలను తీవ్రంగా దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పతనానికి అతి సమీపంలో ఉందని జోస్యం చెప్పారు. ఈ ఘటనతో అటు నల్గొండలోనూ, ఇటు రాజధాని హైదరాబాద్‌లోనూ ఇరు పార్టీల మధ్య ప్రతిఘటనలు తీవ్రరూపం దాల్చాయి. నల్గొండలోని వర్షిత్ రెడ్డి ఇల్లు, కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడికి నిరసనగా బీజేపీ కౌంటర్ ఎటాక్‌కు దిగడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మరోవైపు హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడించేందుకు వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు తీవ్రంగా శ్రమించి అడ్డుకున్నారు. నిరసనలు, అరెస్టులతో రెండు పార్టీల మధ్య ఘర్షణ పూరిత వాతావరణం కొనసాగుతోంది. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అరెస్ట్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బాధితులను పరామర్శించేందుకు, నిరసన తెలిపేందుకు వెళ్తున్న నాయకులను అడ్డుకుని అరెస్టులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ దివాళాకోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడి ఇంటిపై దాడి చేసి ధ్వంసం చేసిన నిందితులపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అదేవిధంగా హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడికి పాల్పడిన యూత్ కాంగ్రెస్ నేతలను పోలీసులు ఎందుకు అరెస్ట్ చేయడంలేదని నిలదీశారు. దాడులు చేసేవారిని కాపాడుతూ, ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలిపే వారిపై అణచివేతకు దిగడమేనా కాంగ్రెస్ చెబుతున్న 'ఇందిరమ్మ రాజ్యం' అని ధ్వజమెత్తారు.
పోలీసులను అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ నేతలు రాష్ట్రంలో విధ్వంసకర రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. అక్రమంగా అరెస్ట్ చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతో పాటు ఇతర నాయకులను వెంటనే భేషరతుగా విడుదల చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మున్ముందు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, జరిగే ప్రతీ సంఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు పోలీసులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే త్వరలోనే కాంగ్రెస్ పార్టీకి కూడా పడుతుందని జోస్యం చెప్పారు.

## కొత్తగూడెం విమానాశ్రయ ప్రతిపాదనపై సానుకూలత

మొదటిపేజీ తరువాయి..

ఈ విషయాన్ని వెల్లడించారు. గతంలో పరిశీలించిన రెండు స్థలాలు సాంకేతిక కారణాలతో విమానాశ్రయ నిర్మాణానికి అనుకూలంగా లేవని తేలడంతో, తాజాగా నాలుగు నుంచి ఐదు



ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించినట్లు మంత్రి తెలిపారు. ఈ స్థలాల్లోని భౌగోళిక, వాతావరణ పరిస్థితులతోపాటు విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన సాంకేతిక సాధ్యాసాధ్యాలను కేంద్ర బృందం క్షేత్రస్థాయిలో పరిశీలిస్తుందని చెప్పారు. ్గ ÷ళింద్ర సాంకేతిక బృందం నివేదిక అనుకూలంగా వచ్చిన అనంతరం కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుకు అవసరమైన తదుపరి చర్యలను కేంద్ర ప్రభుత్వం చేపడుతుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. తెలంగాణలోని మామునూరు (వరంగల్), ఆదిలాబాద్ విమానాశ్రయాల ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 2న కేంద్ర ప్రభుత్వంతో చర్చించే అవకాశం ఉందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తండ్రి, దివంగత ఎర్రన్నాయుడు తన చిరకాల మిత్రుడని మంత్రి తుమ్మల గుర్తుచేసుకున్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఉన్న ఈ ప్రాంత ప్రాధాన్యాన్ని, జిల్లా ప్రజలకు విమానాశ్రయం అవసరాన్ని కేంద్ర మంత్రికి వివరించినట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల దీర్ఘకాల ఆకాంక్షను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లాను. నా విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి, వెంటనే కేంద్ర సాంకేతిక బృందాన్ని పంపేందుకు చర్యలు చేపట్టిన కేంద్ర మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడికి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## ఘణంగా కామ్రేడ్ రాదక్క కు అంతిమ వీడ్కోలు

**మాజీ మావోయిస్టు నేత రా ధక్క అంతిమ యాత్రకు హా జరైన మాజీ అగ్రనేతలు**
**అశ్రు నయనాల మధ్య స్వ గ్రామంలో రాధక్క అంత్యక్రి యలు**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెం బర్ 1, (ప్రజా జ్యోతి )
మాజి తొలితరం మవోయి స్టు మహిళా నేత, కామ్రేడ్ కుర్సంగె మోతి బాయి, అలి యాస్ రాధక్కకు ఘనంగా నివాళిలు అర్పించారు. వి ప్లవ,జోహార్లు, తెలిపిన వా రిలో ఉద్యమ





సహచరులు, బంధుమిత్రులు, విప్లవ సా నుభూతిపరులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, రాజకీయ పా ర్టీల నాయకులు, ప్రజా సం ఘాల నాయకులు, ప్రజలు ప్రయత్నం రాధక్కకు అంతి మ వీడ్కోలు పలికారు. మంగళ వారం అదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ రూరల్ మండలంలోని లింగు గూ డ లో కామ్రేడ్ రాదక్క అంతి మయాత్ర నిర్వహించారు. లింగూగూడ,గ్రామం,మండలం, జిల్లా,ఆదిలాబాద్ లో మధ్యాహ్నం 12–30గంటల నుండి మధ్యాహ్నం 3–00 గంటల వరకు అంత్యక్రి య లు జరిగాయి. సోమవారం ఆనారోగ్యంతో ఆదిలాబాద్ ప్రభుత్వ రిమ్స్ కళాశాల ఆ సుపత్రిలో మరణించిన రా దాక్క@కుర్సంగె మోతి బా యి మృతదేహానికి తన స్వ గ్రామం లింగూగూడ లో మంగళవారం కుటుంబ స భ్యులు, సహచరుడు పు ల్లూరి ప్రసాద్ రావు@ చంద్ర న్న, మావోయిస్టు కేంద్ర కమి టీ సభ్యుడు, దేవుజీ(తిప్పిరి తిరుపతి),బడేచొక్కారావు(దామోదర్),కంకణాల రాజి రెడ్డి, బండి ప్రకాష్, జె ఎన్ ఎం సంజీవ్, ఆజాద్, అప్పా సి నారాయణ,మహమ్మద్ హుస్సేన్, పలు పూర్వ మా వోయిస్టు ఉద్యమ కారులు, ప్రవీణ్, ఎస్సీ/ఎస్టీ కమిషన్, తెలంగాణ రాష్ట్ర సభ్యుడు, వివిధ రాజకీయ పక్షాల నా యకులు,అమరుల బంధు మిత్రుల సంఘం, ప్రజా సం ఘాల,పౌర హక్కుల, ఉపా ధ్యాయ సంఘాల నాయకు లు,జర్నలిస్ట్ సంఘాల నా యకులు, రచయితలు, క వులు, కళాకారులు, తెలం గాణ సింగరేణి ఉద్యోగుల సంఘం,తెలంగాణ మున్సి పాలిటీ కాంట్రాక్టు కార్మిక సంఘం, నాయకులు, తెలం గాణ ఉద్యమ కారులు,న్యా యవాదులు నివాళులు ఘ ణంగా అర్పించి అంత్యక్రియ లు నిర్వహించారు. విప్లవో ద్యమంలో దాదాపు మూడు దశబ్దాలు పని చేసిన భారత పిడిత ప్రజానీకానికి విశేష మైన సేవాలాంధించిన కామ్రే డ్ రాధాక్క (కుర్సంగె మోతి బాయి) ఆశయాలు కొన సా గించాలని వక్తలు పిలుపుని చ్చారు.

## తుమ్మడిహట్టి ఎత్తు పెంపుపై తెలంగాణ ప్రతిపాదనలు

మొదటిపేజీ తరువాయి..

ఆ రాష్ట్రాలను ఒప్పించేందుకు తెలంగాణ అధికారులు తమ ప్రతిపాదనలను సమావేశంలో వివరించినట్లు తెలిసింది. బ్యారేజీ ఎత్తు పెంపుతో తెలంగాణకు కలిగే ప్రయోజనాలను అధికారులు మహారాష్ట్ర దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. అయితే, 152 మీటర్ల ఎత్తుపై మహారాష్ట్ర నుంచి స్పష్టమైన నిర్ణయం వెలువడలేదని తెలుస్తోంది. 152 మీటర్ల ప్రతిపాదనకు అంగీకారం కుదరని పరిస్థితుల్లో కనీసం 150 మీటర్ల ఎత్తుకైనా అంగీకరించాలని తెలంగాణ అధికారులు కోరినట్లు తెలిసింది. తెలంగాణ ప్రతిపాదనలను ఆ రాష్ట్ర అధికారులు స్వీకరించి, వాటిని పరిశీలించిన అనంతరం నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. బ్యారేజీ ఎత్తుపై ఇరు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం సాధించేందుకు తదుపరి దశలో మరోసారి సమావేశం కావాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. తదుపరి భేటీలో బ్యారేజీ ఎత్తుపై మరింత స్పష్టత వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.



## ఆయిల్ పామ్ రైతుల భారీ నజరానా

హైదరాబాద్, సెప్టెంబర్ 1(ప్రజాజ్యోతి): ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతుల పంట పండింది. ఆయిల్ పామ్ గెలల ధరలు మరోసారి రికార్డు స్థాయికి చేరాయి. టన్ను గెలల ధర రూ.24,025కు పెరిగింది. దేశంలో ఆయిల్ పామ్ సాగు చరిత్రలో ఇప్పటివరకు నమోదైన అత్యధిక ధర ఇదేనని అధికారులు తెలిపారు. దీంతో ఆయిల్ పామ్ రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. జూలై నెలలో టన్ను గెలలకు రూ.23,783 ధర అమలులో ఉండగా.. ఆగస్టు చివరి నాటికి మరో రూ.242 పెరిగి రూ.24,025కు చేరింది. పెరిగిన ధరను ఆగస్టు నెలకు వర్తింపజేయనున్నట్లు టీజీ ఆయిల్‌ఫెడ్ జీఎం సుధాకర్ రెడ్డి వెల్లడించారు. అంతర్జాతీయ మార్కెట్లలో పామాయిల్ ధరల కదలికలు, ఉత్పత్తి పరిస్థితులు తదితర అంశాల ప్రభావంతో గెలల ధరల్లో మార్పులు చోటుచేసుకుంటుంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇక గెలల ధర పెరగడమే కాకుండా రైతులకు చెల్లింపుల విషయంలోనూ ఆయిల్‌ఫెడ్ కీలక మైలురాయిని చేరింది. ఆగస్టు నెలలో గతంలో ఎన్నడూ లేనంతగా సుమారు రూ.175 కోట్లను ఆయిల్ పామ్ రైతులకు చెల్లించినట్లు అధికారులు తెలిపారు. ఒకే నెలలో ఇంత భారీ మొత్తాన్ని రైతులకు చెల్లించడం సంస్థ చరిత్రలో ప్రత్యేకంగా నిలిచిందన్నారు. ఆయిల్ పామ్ పంటకు సాధారణ పంటలతో పోలిస్తే దీర్ఘకాలిక పెట్టుబడి, నిర్వహణ అవసరమైనప్పటికీ.. గెలల ధరలు మెరుగ్గా ఉంటే రైతులకు స్థిరమైన ఆదాయం లభించే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం రికార్డు ధర నమోదవడం వల్ల సాగు విస్తీర్ణం పెంచుకోవాలనుకునే రైతుల్లోనూ ఆసక్తి పెరిగే అవకాశం ఉందని వ్యవసాయ రంగ నిపుణులు భావిస్తున్నారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967